07-10Pg1fVS.qxd:07-10Pg1fVS.qxd 1/1/02 8:32 AM Page 1

మెయిల్ గత వారం రోజుల పై టెలిగ్రాఫ్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విశాఖపట్నం fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupati, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-10-2024 సోమవారం సంపుటి: 30 సంచిక: 250 పేజీలు: 14 వెల: 6.50


## గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు

## భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత

5లో

# పకడ్బందీగా 'ఉచిత' ఇసుక అమలు

### ● ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటాం ● చెత్తనుంచి విద్యుదుత్పత్తి చేసే యూనిట్లు ఏర్పాటు ● ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యం: సిఎం చంద్రబాబు



**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్త ప్రతినిధి:** సంక్షేమం విషయంలో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలకు కట్టుబడి ఉంటామని సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేసారు. ఉచిత ఇసుకపై పాలసీని కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామ న్నారు. ఈ విషయంలో చాలా కఠినంగా వ్యవహరిస్తామన్నారు. ఇదే సందర్భంలో ప్రజారోగ్యానికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తామన్నారు.ప్రధాని స్వచ్ఛతే శుభ్రత కార్యక్రమాన్ని అత్యంత సమర్ధవంతంగా అమలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలో ఏ మున్సిపాల్టీలోకూడా చెత్త కనపడటానికి వీల్లేదని అధికారులను ఆదేశించారు. ప్రజారోగ్యం విషయంలో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పరిపాలనా వ్యవస్థలో అన్నిలోటుపాటులను సరిచేసుకుంటూ ప్రజాప్రయోజన దిశలో ముందుకు సాగాలన్నారు. ఆ దిశలో ఆయన ఆయా శాఖల అధికారులు కీలకాదేశాలు జారీ చేసారు.ఈ విషయాన్ని ప్రభుత్వం 'ఎక్స్' వేదికగా వెల్లడించింది. పురపాలనంశంపై సిఎం చంద్రబాబు అధికారులను ఆదేశిస్తూ పట్టణాలతో పాటు గ్రామాలు పరిశుభ్రంగా ఉండే చర్యలు తీసుకోవాలన్నారు. అంటువ్యాధుల ప్రబలకుండా శ్రద్ధ కనబరచాలన్నారు. క్రమం తప్పకుండా నీటి పరీక్షలు నిర్వహించడంతో పాటు దోమల బెడద నివారించడానికి డ్రోన్ సహకారం తీసుకోవాలని సూచించారు. స్వచ్ఛభారత్ నిర్వహణలో ఒకప్పుడు మనం ముందున్నామని గత ఐదేళ్లలో ఈ పథకం కింద రాష్ట్రానికి కేంద్రం ఇచ్చిన నిధులు ఏమయ్యాయో కూడా తెలీని పరిస్థితి నెలకొందన్నారు.

ఢిల్లీకివెళితే కేంద్రంచేసే ప్రధాన ఫిర్యాదు ఏంటంటే స్వచ్ఛ భారత్‌కు తాము ఇచ్చిన డబ్బులకు ఇప్పటి వరకు యుటిలైజేషన్ సర్టిఫికేట్ ఇవ్వలేదు అంటున్నారని, జిల్లా కలెక్టర్లు వెంటనే ఈ యుటిలైజేషన్ సర్టిఫికెట్ ఇచ్చేలా తమ తమ జిల్లాలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెత్త నుంచి సంపద సృష్టించవచ్చని తాను ఏనాడో చెప్పానని, ఇప్పుడు ఎన్నో ప్రైవేటు సంస్థలు చెత్తను విద్యుత్తుగా మార్చి మనకు డబ్బులు చెల్లించడానికి ముందుకొస్తున్నాయని దాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవాలన్నారు. అన్ని మున్సిపాల్టీల్లో చెత్త సేకరించి, దాని నుంచి విద్యుత్తు తయారీ దిశగా అడుగులు వేయాలన్నారు. దీనికోసం గతంలో తాము ప్రవేశపెట్టిన పద్ధతులను పునరుద్ధరించాలని సూచించారు.

రహదారుల నిర్వహణ పిపిపి విధానంలో ప్రైవేటు సంస్థలకు అప్పగించే అంశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. దీనివల్ల ఆ రహదారిని వారు సమర్థవంతంగా నిర్వహించడమే కాకుండా రోడ్డుమీద గుంతలు పడినా ఎప్పటికప్పుడు ఆ గుంతలను పూడ్చి మరమ్మతులు చేస్తారన్నారు. పబ్లిక్,ప్రైవేట్ భాగస్వామ్యం ఆకాశమే హద్దుగా ఉండాలన్నారు. అమరావతిలో ప్రత్యేకించి ఒక పిపిపి విభాగం ఏర్పాటు చేస్తున్నామని, జిల్లాల్లో పిపిపి మోడల్‌లో ఏదైనా పని చేయాలంటే ఈ విభాగాన్ని సంప్రదించి వారి నుంచి సలహాలు సూచనలు కూడా పొందవచ్చని తెలిపారు. పేదలకు రూ.25 లక్షలు ఆరోగ్య బీమా కల్పిస్తామని ఎన్నికల్లో మాటిచ్చామనిఆదిశగా ఈ ఆరోగ్య >>2



డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్‌కు తమ సమస్యలు వివరిస్తున్న పిఆర్‌డబ్ల్యుఎస్ ల్యాబ్ ఉద్యోగులు

# ఉద్యోగాలు కల్పిస్తాం ఎవరినీ తొలగించం

### కాంట్రాక్టు ఉద్యోగుల యూనియన్ ప్రతినిధులతో భేటీలో డి.సిఎం పవన్

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగ, ఉపాధి అవకాశాలను కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పంచాయతీ రాజ్ గ్రామీణా భివృద్ధి ఆర్‌డబ్ల్యూఎస్‌శాఖల మంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేసారు. ఏ ఒక్కరి ఉద్యోగాన్ని తాము తీసేది >>2

# విద్యను వ్యాపారం చేయొద్దు

### ప్రైవేటీకరణ నుంచి విద్యారంగాన్ని కాపాడాలి

### ఉపాధ్యాయ సంఘాలే కీలక పాత్ర పోషించాలి

### ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభలలో ప్రొఫెసర్ జగ్‌మోహాన్ సింగ్



ఎపిటిఎఫ్ రాష్ట్ర మహాసభల్లో మాట్లాడుతున్న ప్రొఫెసర్ జగ్‌మోహాన్ సింగ్

**నెల్లిమర్ల,అక్టోబరు 6 ప్రభాతవార్త :** విద్యారంగ పటిష్టత కోసం ఉపాధ్యాయ సంఘాలు కీలక పాత్ర పోషించాలని అఖిల భారత విద్యా హక్కు వేదిక (ఎఐఎఫ్ఆర్‌టిఇ) జాతీయ చైర్మన్ ప్రొఫెసర్ జగమోహన్ సింగ్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రం విజయనగరం పూల్‌బాగ్‌లోని జె కన్వెన్షన్ హాలు ఆవరణలో ఎపిటిఎఫ్ 80 వసంతాల వేడుకలు, 20వ విద్యావైజ్ఞానిక రాష్ట్ర మహాసభలు ఆదివారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ఈ మహాసభలకు జగ్‌మోహన్‌సింగ్ ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అంతకు ముందు జాతీయ పతాకాన్ని విజయనగరం నగరమేయర్ వెంపడాపు విజయలక్ష్మి, ఎఐఎఫ్ఇఎ పతాకాన్ని ఆ సంఘం అధ్యక్షుడు సుధీర్‌కుమార్,ఎపిటిఎఫ్ పతాకాన్ని ఉపాధ్యాయ ప్రగతి ప్రధాన సంపాదకుడు జి.సత్యనారాయణ లాంఛనంగా ఆవిష్కరించారు.

ఈ సభలో ప్రొఫెసర్ జగ్‌మోహన్‌సింగ్ మాట్లాడుతూ దేశంలో విద్యా రంగం నానాటికి ప్రైవేటీకరణ, వ్యాపారీకరణ వైపు మళ్లుతున్నదని, ఈ విపత్కర పరిస్థితులను తిప్పికొట్టేందుకు ప్రతి ఒక్కరు సన్నద్ధం కావాలని అన్నారు. ప్రధానంగా పేద విద్యార్థులకు ఉచిత విద్య అందించేలా విద్యారంగాన్ని పటిష్ట పరించేందుకు ఉపాధ్యాయ సంఘాలు ప్రతిన బూనాలని ఆయన సూచించారు. స్వర్గీయ భగత్‌సింగ్ విద్యారంగం కోసం ఎంతో కృషిచేశారని అన్నారు. విద్యారంగంలో లింగ సమానత్వం ఉండాలని అన్నారు. 80 సంవత్సరాలుగా ఉపాధ్యాయుల సమస్యలపై పోరాడుతున్న ఎపిటిఎఫ్‌ను అభినందిస్తున్నానన్నారు.

కార్యక్రమంలో విజయనగరం ఎంఎల్‌ఎ పూసపాటి అదితివిజయలక్ష్మి గజపతిరాజు మాట్లాడుతూ విద్యారంగం అభివృద్ధికి, పేదలకు విద్యావకాశాలు కల్పించేందుకు తమ తాత పివిజి రాజు మాన్సాస్ సంస్థను నెలకొల్పి ఎన్నో విద్యాసంస్థలను ఏర్పాటు చేశారని అన్నారు. కుటుంబ వ్యవస్థ నానాటికి మారిపోతున్నదని, పిల్లల భవిష్య >>2



ఆదివారం సికింద్రాబాద్-గోవా రైలును ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రైల్వే జీఎం జైన్

## ప్రయాణికులకు మౌలిక సదుపాయాలే లక్ష్యం

### సికింద్రాబాద్-గోవా బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ ప్రారంభోత్సవ సభలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 6 ప్రభాతవార్త:** రైలు ప్రయాణికుల మౌలిక సదుపాయాల కల్పనే తమ ప్రభుత్వ లక్ష్యమని కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి ఉద్ఘాటించారు. ఆదివారం సికింద్రాబాద్-వాస్కోడిగామాల మధ్య కొత్తగా వేసిన బై వీక్లీ ఎక్స్‌ప్రెస్ రైలు సర్వీసులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు ఎం.అనిల్‌కుమార్ యాదవ్ హాజరయ్యారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్‌కుమార్ జైన్, సికింద్రాబాద్ డిఆర్ఎం భరత్‌కుమార్ జైన్ సంబంధితవిభాగం ప్రధానాధికారులు పాల్గొన్నారు. కార్యక్ర >>2

## ఇసుక కుంభకోణం

## ముగిసిన వెంకట్‌రెడ్డి కస్టడీ

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** ఇసుక కుంభకోణం కేసులో అరెస్టైన గనుల శాఖ పూర్వ డైరెక్టర్ విజి వెంకటరెడ్డిని మూడు రోజుల కస్టడీ ముగిసింది. ఆ వెంటనే ఆయనను ఎసిబి జ్యూడిషియల్ కస్టడీకి అప్పగించింది. మూడు రోజుల పాటు విచారించినప్పటికి ఆయన పూర్తిగా సహకరించలేదని ఎసిబి అధికారులు తెలిపారు. కస్టడీలో వెంకటరెడ్డిని దాదాపు 60ప్రశ్నలు సంధించారు. జయప్రకాశ్ పవర్ వెంచర్స్ లిమిటెడ్ జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా సంస్థలకు వేలకోట్ల రూపాయల మేర అనుచిత లబ్ది కలిగించడం వెనుకున్న అంతిమ లబ్దిదారు వివరాలు రాబట్టేందుకు అనేక అంశాలపై ఎసిబి అధికారులు ప్రశ్నలు అడిగారు. ఈ కుంభకోణంలో రూ.2600 >>2

## నక్సల్ సమస్యపై నేడు

# అమిత్‌షా భేటీ

### హాజరుకానున్న తెలుగు సిఎంలు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** మావోయిస్టు ప్రభావిత రాష్ట్రాలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా సోమవారం నాడు ఢిల్లీలో సమావేశం కానున్నారు. ఈ భేటీకి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడుతో పాటు ఎపి హోంమంత్రి అనిత, ఇరు రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు శాంతి కుమారి, నీరబ్ కుమార్, డిజిపిలు ద్వారకా తిరుమల రావు, జితేందర్‌లతో పాటు నిఘా విభాగాల ఉన్నతాధికారులు కూడా హాజరు కానున్నారు. దీంతో పాటు ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర, ఒడిషా, బెంగాల్,మధ్యప్రదేశ్, బిహార్, ఝార్కండ్ రాష్ట్రాలకుచెందిన మంత్రులు, ఉన్నతాధికారులు కూడా పాల్గొననున్నారని సమాచారం.



2026 నాటికి దేశంలో మావోయిస్టుల సమస్య వుండకుండా చూసేందుకు కేంద్రం చేబడుతున్న చర్యల గురించి ఈ సమావేశంలో కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మావోయిస్టు ప్రభా >>2



## తిరుమలలో భారీగా కొత్త సంస్కరణలు

## తగ్గనున్న విఐపిల సంస్కృతి

## టిటిడిలో రివర్స్ టెండరింగ్ రద్దు

## పుణ్యక్షేత్రానికి

# పూర్వ వైభవం

**పి.పద్మనాభమ్/తిరుమల:** ప్రపంచ ప్రసిద్ధిగాంచిన తిరుమల తిరుపతి దేవస్థానంలో గత ఐదేళ్ల ప్రభుత్వ పాలన నుండి ప్రస్తుత రాష్ట్రప్రభుత్వం పెద్దలు ప్రక్షాళన మొదలు పెట్టారు. ఇప్పటికే టిటిడిలో కీలకమైన సమర్థులైన ఉన్నతాధికారులను నియమించిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు శుక్రవారం రాత్రి స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి శనివారం ఉదయం తిరుమలలో టిటిడి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఇదివరకటిలాగా కాకుండా ఇప్పుడు తిరుమలలో పవిత్రతను కాపాడాలని, భక్తుల అభిప్రాయాలు సేకరించి తదనుగుణంగా సౌకర్యాలు కల్పన, పాలనఉండాలని నిర్ధేశించారు. లడ్డూప్రసాదంతో బాటు అన్నప్రసాదం నాణ్యత మెరుగు పరచడమేగాక ఈ ప్రసాదాల తయారీకి 75లక్షల రూపాయలు వ్యయంతో అధునాతన పరిశోధనశాల (ల్యాబరేటరీ)ఏర్పాటు దిశగా అడుగులుపడుతున్నాయి. ఈ ల్యాబ్ రావడం వల్ల లడ్డూల తయారీకి వినియోగించే నెయ్యి గాక ఇతరత్రా ఆహార పదార్థాలు, అన్నప్రసాదాలు నాణ్యత పరీక్షించే అవకాశం కలుగుతుంది.

తిరుమలక్షేత్రం పవిత్రతకు పూర్వవైభవం తీసుకు వచ్చే దిశగా సిఎం చంద్రబాబు ఆదేశాలివ్వడం ఇప్పుడు అధికారుల్లో సంచలనంగా మారింది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత బలోపేతం చేసి వీటిని దాతల >>2



7-10pg2exHMNWJQE.qxd:7-10pg2exHMNWJQE.qxd 1/1/02 8:42 AM Page 1





## భూమివైపు దూసుకొస్తున్న

# సౌర తుఫాను

### ఉపగ్రహాలు, కమ్యూనికేషన్ల వ్యవస్థకు తీవ్ర అంతరాయం, భారత్‌పై ప్రభావం తక్కువే

**న్యూయార్క్, అక్టోబరు 6:** భారీ సౌరతుఫాను త్వరలోనే భూమిని తాకుతున్నదని నాసా హెచ్చరించింది. ఈ తుఫాను కమ్యూనికేషన్ వ్యవస్థపై తీవ్రప్రభావంచూపుతుందని నాసా తెలిపింది. సూర్యుడి ఉపరితలంపై పేలుళ్ల సంభవిస్తుంటాయి. దాని కారణంగా ఏర్పడే కణాలు అయస్కాంత క్షేత్రాలు ఇతర పదార్థాలతోకలిసి అవిభూమి వాతావరణాన్ని తాకుతాయి. దీన్నే సౌరతుఫాను అని చెపుతారు. ఉపగ్రహాలతోపాటు టెలికమ్యూనికేషన్స్‌కు అంతరాయం కలిగించే ఛాన్స్ ఉంటుందని నాసా వెల్లడించింది. ఈ సౌర తుఫానును ఇస్రో శాస్త్రవేత్తలు పరిశీలిస్తున్నారు. ఈ తుపానుపట్ల జాగ్రత్తలు తీసుకోవాలని భారత ఉపగ్రహ ఆపరేటర్స్‌ని జాతీయ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో అప్రమత్తంచేసింది. సౌరతుపాను నేపథ్యంలో రాబోయే కొద్దిరోజులు కీలకమని శాస్త్రవేత్తలు తెలిపారు. ఈ సౌరతుపాను భారత్‌పై ఎక్కువ ప్రమాదం ఉండదని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ డైరెక్టర్ డాక్టర్ అన్నపూర్ణి సుబ్రమణియన్ అన్నారు. అంతకుముందు వచ్చిన సౌర తుపాన్‌తో సమానంగా ఉంటుందనిచెప్పారు. తాజాగా వచ్చే తుపాను భూమిని తాకేందుకు మరికొద్దిరోజుల సమయం ఉందన్నారు. భారత్‌పై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చన్న ఆయన కొంతసమయం వేచి చూడాల్సి ఉంటుందన్నారు. ఈ ఏడాది మే నెలలో కూడా బలమైన సౌరతుఫాను భూమిని తాకినసంగతి తెలిసిందే.

# మౌలిక సదుపాయాలే లక్ష్యం

>> మంలో జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ.. గత కొన్నేళ్లుగా రైల్వేలకు సంబంధించి అనేక మౌలిక సదుపాయాల కల్పనకు తెలుగు రాష్ట్రాల్లో జరుగుతున్న అభివృద్ధే నిదర్శనం అన్నారు. సికింద్రాబాద్ నుంచి గోవాకు ప్రత్యేక రైలు నడపాలన్న డిమాండ్ చాలాకాలంగా ఉందని చెబుతూ.. ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు సికింద్రాబాద్ నుంచి వాస్కోడిగామాకు వారానికి 2 రోజులపాటు ప్రత్యేక ఎక్స్‌ప్రెస్ రైలును ప్రవేశ పెడుతున్నట్లు తెలిపారు. ఈ రైలు తెలంగాణాలోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, షాద్‌నగర్, జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, ఆంధ్రప్రదేశ్‌లోని ముఖ్యమైన ప్రాంతాలైన కర్నూలు, డోన్, గుంతకల్లు ప్రజలకు గోవా మార్గంలో సౌకర్యం కల్పిస్తుందన్నారు. అలాగే గోవాతోపాటు, బళ్లారి హాస్పేట్, హుబ్లీ, ధార్వాడ్, లోండా మొదలైన కర్ణాటకలోని పట్టణాలకు వెళ్లాలనుకునే వారికి ఈ రైలు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. అందుకు ముందు, రైల్వే జీఎం.అరుణ్‌కుమార్ జైన్ స్వాగతోపన్యాసం చేస్తూ గోవాకు కొత్తగా బైవీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించడం చాలాఅవసరమని, ఈ రైలు ప్రజలకు సులభంగా అందుబాటులో ఉంటూ సౌలభ్యంతో అదనపు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తుందని ఆయన అన్నారు. ఈ రైలు రెండు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, గోవా నాలుగు రాష్ట్రాల ప్రజలకు ఉపయోగపకరంగా ఉంటుందన్నారు. సికింద్రాబాద్-వాస్కోడి గామా ప్రారంభోత్సవ రైలు ఆదివారం ప్రారంభించామని రెగ్యులర్ సర్వీసులు ఈ నెల 09 నుంచి ప్రారంభం నడుపుతున్నట్లు వెల్లడించారు. ఆదివారం ప్రారంభమైన ప్రారంబోత్సవ ప్రత్యేక రైలు సికింద్రాబాద్ నుంచి ఉ దయం 11:45 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరి కాచిగూడ, షాద్‌నగర్ జడ్చర్ల, మహబూబ్‌నగర్, గద్వాల, కర్నూలు, సిటీ డోన్, గుంతకల్లు, బళ్లారి, హాస్పేట్, కొప్పళ్, గదగ్, హుబ్లీ, ధార్వాడ్, లోండా, కాజిల్‌రాక్, కులేం, సాన్వోర్డెమ్ మడ్గావ్‌ల మీదుగా వాస్కోడి గామాకు సోమవారం ఉదయం 7:20 గంటలకు చేరుకుంటుందన్నారు.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 601496
2nd Prize Rs.7000/- 83663
3rd Prize Rs.3500/-
05081 39997 53262 55649 65775
67680 68895 74464 86939 90371
4th Prize Rs.200/-
2832 3836 4209 4688 5593
7090 7790 8174 9185 9577
5th Prize Rs.100/-
2494 2595 3061 4647 4859
5088 6177 6848 6902 7977
6th Prize Rs.50/-
0105 1881 3230 5295 6694 8596
0149 1962 3555 5491 7050 8623
0290 2042 3639 5627 7266 8691
0322 2044 3643 5898 7299 8791
0329 2074 4044 5913 7481 8804
0348 2234 4213 5953 7667 9025
0667 2350 4556 5984 7674 9026
0690 2420 4662 6002 7733 9075
0766 2468 4676 6029 7766 9114
1075 2591 4934 6095 7985 9300
1095 2617 4950 6189 8207 9348
1217 2815 5098 6199 8219 9452
1257 2828 5101 6255 8293 9458
1259 2892 5125 6269 8358 9552
1490 2898 5183 6363 8362 9773
1774 3102 5256 6571 8542
1788 3123 5280 6617 8569

SINGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 237129
2nd Prize Rs.7000/- 51981
3rd Prize Rs.3500/-
08889 21220 27384 39431 46987
57630 61230 74795 78735 99315
4th Prize Rs.200/-
0248 1242 3615 4237 4818
5022 5299 8404 9505 9545
5th Prize Rs.100/-
0073 1121 2934 3684 6479
8356 8972 9047 9301 9470
6th Prize Rs.50/-
0095 2302 3587 5448 7230 8327
0166 2410 3640 5813 7358 8503
0518 2689 3934 5934 7396 8511
0554 2729 3957 5995 7467 8612
0776 2815 4045 6020 7616 8622
0827 2826 4124 6180 7636 8645
0849 2897 4247 6224 7708 8864
0959 2945 4325 6253 7790 9026
1093 2994 4356 6261 7804 9225
1250 3162 4437 6301 7844 9348
1262 3169 4725 6407 7861 9408
1271 3249 4758 6593 7902 9532
1280 3299 4801 6696 7971 9547
1348 3327 4850 6790 8061 9756
1901 3425 4995 6946 8063 9963
2005 3488 5065 7093 8284
2270 3530 5066 7142 8302

KUIL SERIES Dr No:14
1st Prize Rs.100000/- 141492
2nd Prize Rs.7000/- 27927
3rd Prize Rs.3500/-
03147 03319 03364 11044 28128
32020 39600 80059 81145 92626
4th Prize Rs.200/-
0241 0952 1791 2279 2573
3009 4296 5146 5297 9635
5th Prize Rs.100/-
0989 1080 1824 3999 4075
4317 4806 5407 6245 7859
6th Prize Rs.50/-
0044 1268 2997 5586 6876 8615
0070 1711 3334 5841 6880 8652
0144 1716 3347 5860 6999 8677
0252 1757 3565 5864 7055 8845
0314 1760 3705 5922 7071 8859
0352 1815 3715 5930 7240 8866
0539 1843 3856 6073 7250 9028
0651 1858 4065 6115 7260 9049
0661 1997 4091 6221 7316 9356
0839 2089 4188 6250 7513 9534
0856 2173 4438 6268 7886 9636
0965 2505 4733 6321 7893 9819
1038 2518 5229 6410 7905 9841
1165 2810 5243 6433 8140 9874
1167 2858 5325 6741 8153 9955
1178 2892 5327 6782 8320
1202 2905 5448 6840 8329

ROSA SERIES Dr No:14
1st Prize Rs.100000/- 643152
2nd Prize Rs.7000/- 56308
3rd Prize Rs.3500/-
24100 29851 35087 45333 52516
60869 62899 73573 81676 91651
4th Prize Rs.200/-
0435 0700 1211 4253 6769
7149 7431 7800 8439 8574
5th Prize Rs.100/-
0498 2029 4602 5274 6193
8699 8850 9038 9129 9936
6th Prize Rs.50/-
0140 1739 3460 5331 6792 8635
0267 1740 3741 5429 7153 8704
0360 2010 3753 5517 7279 8831
0440 2078 3763 5565 7310 8853
0501 2082 3918 5614 7423 8921
0521 2337 4031 5652 7649 8928
0647 2526 4126 5979 7669 9036
0677 2639 4140 6001 7817 9044
0744 2644 4153 6126 7909 9069
0987 2714 4242 6134 8237 9137
1017 2731 4290 6150 8261 9149
1029 2903 4425 6174 8302 9525
1194 2909 4572 6180 8389 9574
1234 2977 4637 6301 8495 9894
1287 3020 4831 6309 8543 9991
1563 3165 4948 6408 8573
1585 3292 5238 6550 8603

DEAR SERIES Dr No:14
1st Prize Rs.100000/- 562848
2nd Prize Rs.7000/- 90862
3rd Prize Rs.3500/-
02567 16650 45846 58002 59891
65016 69728 82498 91692 98160
4th Prize Rs.200/-
0162 0898 1449 2695 2939
3152 3607 4279 4456 9218
5th Prize Rs.100/-
0733 0758 0962 1824 4377
4846 5763 6838 8127 8520
6th Prize Rs.50/-
0137 2194 3781 5312 6744 8372
0149 2288 3788 5364 6763 8606
0272 2305 3789 5578 6876 8675
0412 2345 3912 5696 6980 8814
0636 2412 4235 5824 7016 8877
0660 2459 4237 5902 7051 9015
0811 2515 4308 5949 7307 9046
0941 2553 4517 6219 7351 9096
1029 2583 4560 6301 7429 9241
1054 2736 4773 6467 7506 9388
1130 2796 4859 6533 7726 9416
1201 2906 4872 6551 7805 9426
1627 2926 4946 6595 7904 9596
1715 3104 5041 6613 7983 9957
1848 3223 5196 6646 8035 9990
1877 3641 5219 6692 8254
2119 3772 5243 6697 8292

THANGAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 238509
2nd Prize Rs.7000/- 87357
3rd Prize Rs.3500/-
01328 04018 19214 28917 34925
41935 52233 53507 62612 79370
4th Prize Rs.200/-
1828 1858 2121 3703 5927
7163 8153 9437 9536 9821
5th Prize Rs.100/-
0461 0909 1214 1251 1359
4385 6486 6947 7358 7681
6th Prize Rs.50/-
0093 1797 3653 5113 6543 8491
0480 1860 3853 5281 6727 8515
0617 1947 3915 5298 6738 8625
0705 1957 3942 5383 6827 8654
0721 2643 4113 5403 6832 8883
0758 2724 4188 5831 6865 9037
1008 2948 4224 5913 7177 9076
1044 2994 4278 5918 7235 9208
1342 3047 4475 5960 7452 9248
1451 3109 4503 5999 7809 9298
1467 3186 4572 6114 7892 9328
1575 3272 4670 6117 8003 9490
1632 3291 4684 6149 8034 9524
1695 3344 4859 6238 8042 9798
1742 3380 4969 6282 8117 9820
1747 3450 4998 6464 8315
1785 3476 5014 6514 8419

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/10/2024
M.R.P. ₹.2/-

ABBLE SERIES Dr No:14
1st Prize Rs.100000/- 426239
2nd Prize Rs.7000/- 48979
3rd Prize Rs.3500/-
06533 35137 45869 46587 50427
64409 78815 85413 88394 92005
4th Prize Rs.200/-
1272 2224 3536 3603 7485
7560 8992 9304 9595 9929
5th Prize Rs.100/-
1996 2878 3623 3678 3962
5656 6096 7505 8872 9035
6th Prize Rs.50/-
0015 1872 3110 4923 6581 8138
0147 1904 3327 4926 6601 8266
0321 1967 3422 5099 6673 8334
0344 2124 3445 5143 6856 8491
0538 2150 3462 5149 6874 8748
0564 2306 3467 5158 6957 8857
0873 2310 3720 5294 7181 8888
0876 2427 3861 5502 7194 9110
1192 2485 3894 5583 7416 9144
1217 2556 4044 5715 7576 9401
1309 2639 4315 5806 7635 9416
1333 2643 4440 5844 7708 9435
1467 2765 4453 5879 7810 9598
1667 2775 4504 5962 7912 9784
1699 3017 4796 5970 8001 9905
1779 3086 4831 6255 8120
1858 3108 4851 6276 8124

NALLANERAM SERIES Dr No:14
1st Prize Rs.100000/- 144499
2nd Prize Rs.7000/- 37697
3rd Prize Rs.3500/-
16042 31143 34228 41471 59108
76981 90113 93669 95503 99673
4th Prize Rs.200/-
1243 2431 3569 4289 5227
5408 8363 8466 8623 8850
5th Prize Rs.100/-
0929 1578 2245 5159 6069
7984 8176 9375 9473 9731
6th Prize Rs.50/-
0107 1432 3058 4820 6479 7860
0279 1836 3091 4966 6544 8004
0341 1848 3162 5162 6597 8197
0407 2048 3291 5385 6613 8217
0410 2179 3316 5576 6688 8306
0452 2292 3357 5604 6743 8547
0547 2364 3461 5641 6895 8642
0557 2480 3523 5927 7123 8661
0608 2490 3760 6032 7137 8942
0613 2543 3834 6053 7203 9001
0801 2795 4270 6161 7228 9006
0892 2801 4300 6175 7238 9238
0985 2816 4302 6202 7287 9463
1271 2827 4342 6226 7550 9603
1330 2846 4353 6380 7591 9624
1347 3002 4392 6444 7601
1412 3033 4582 6451 7754

KUMARAN SERIES Dr No:14
1st Prize Rs.100000/- 138806
2nd Prize Rs.7000/- 35310
3rd Prize Rs.3500/-
00579 06174 10664 13438 29182
44758 47859 61004 66963 87209
4th Prize Rs.200/-
2424 3168 4337 5406 5722
7773 7868 7904 9100 9782
5th Prize Rs.100/-
0088 0481 1737 2325 2868
4725 5568 7093 9362 9700
6th Prize Rs.50/-
0200 1726 3470 5296 7058 8787
0228 1873 3492 5420 7096 8869
0232 1913 3574 5465 7155 8930
0267 1958 3673 5627 7159 9117
0268 2075 3869 5777 7239 9234
0334 2093 3987 5855 7385 9236
0535 2100 4030 6082 7442 9307
0794 2250 4121 6206 7593 9438
0822 2273 4208 6414 7894 9446
0824 2342 4230 6510 8107 9602
0864 2419 4355 6578 8132 9621
0870 2600 4470 6656 8248 9798
0920 3102 4793 6765 8305 9965
1249 3277 4892 6770 8413 9969
1444 3344 4917 6862 8507 9976
1474 3404 5004 6887 8594
1661 3456 5069 6993 8643

VISHNU SERIES Dr No:14
1st Prize Rs.100000/- 543875
2nd Prize Rs.7000/- 34554
3rd Prize Rs.3500/-
01614 18336 19341 25749 49082
54120 73375 79243 83522 98599
4th Prize Rs.200/-
0238 0597 0665 0716 0738
1079 3710 6174 6533 6671
5th Prize Rs.100/-
2071 3309 4812 6039 6539
6622 7570 8451 8493 8504
6th Prize Rs.50/-
0009 1664 2958 5452 6607 8339
0219 1726 3016 5480 6768 8361
0279 1778 3379 5507 6790 8475
0396 1868 3469 5627 6796 8673
0454 1930 3482 5639 7136 8758
0735 1962 3569 5658 7175 8794
0759 1992 3571 5700 7195 8835
0919 2055 3636 5721 7408 8968
0987 2060 4261 5886 7450 8971
1277 2403 4375 5905 7468 9163
1318 2485 4511 5911 7628 9295
1319 2574 5038 5951 7677 9308
1450 2729 5216 6117 7686 9388
1469 2756 5247 6242 7710 9615
1530 2811 5283 6426 7908 9789
1619 2862 5326 6457 8026
1622 2934 5361 6565 8164

SWARNALAXMI SERIES Dr No:14
1st Prize Rs.100000/- 948516
2nd Prize Rs.7000/- 37734
3rd Prize Rs.3500/-
15825 26762 48195 48878 59629
61538 72204 83363 83616 94670
4th Prize Rs.200/-
1131 1863 3781 4225 7346
7496 8111 8333 8574 9667
5th Prize Rs.100/-
0094 0155 0269 0289 2764
4975 7344 8090 9357 9421
6th Prize Rs.50/-
0052 2298 5297 6412 7610 8860
0390 2634 5371 6464 7618 8968
0496 2923 5517 6665 7649 9196
0696 2996 5591 6828 7678 9628
1010 3035 5651 6969 7704 9636
1062 3079 5715 7015 7709 9637
1138 3156 5719 7071 8037 9639
1324 3210 5761 7081 8084 9714
1446 3881 5768 7221 8149 9767
1492 4277 5840 7244 8181 9774
1528 4414 5848 7296 8307 9844
1658 4531 5952 7377 8376 9896
1698 4648 5954 7437 8566 9905
1926 4759 5990 7460 8699 9953
2023 4820 6086 7536 8731 9982
2035 4840 6172 7592 8772
2111 5124 6217 7600 8777

LION SERIES Dr No:14
1st Prize Rs.100000/- 193319
2nd Prize Rs.7000/- 69228
3rd Prize Rs.3500/-
14664 25390 25824 36747 47280
47913 58424 69987 71831 82619
4th Prize Rs.200/-
0583 1080 1269 2159 3138
4164 4385 5899 7599 8073
5th Prize Rs.100/-
0502 0924 1252 2961 3254
3396 5920 5999 8260 8908
6th Prize Rs.50/-
0070 2134 3500 4719 6248 7835
0163 2168 3524 4810 6357 7983
0202 2211 3575 4820 6362 8016
0264 2249 3587 4895 6400 8063
0688 2377 3767 4927 6403 8229
0876 2404 3813 4966 6602 8295
0951 2543 3881 5109 6687 8419
1127 2594 4018 5220 6757 8523
1179 2613 4102 5273 6932 9002
1542 2862 4108 5299 6948 9213
1606 2885 4206 5515 6967 9255
1845 2910 4276 5967 7169 9312
1896 2998 4320 5992 7381 9506
1926 3085 4447 6075 7392 9567
1957 3183 4509 6127 7404 9714
1958 3208 4531 6137 7651
1960 3331 4544 6213 7818

# 'ఉచిత ఇసుక' అమలు

>> బీమా నిర్వహణ దేశంలోనే అత్యంత బెస్ట్ మోడల్‌గా ఉండాలన్నారు. నాడు తాము వైద్య రంగంలో పిపిపి మోడల్‌లో చేపట్టిన చర్యలో భాగంగా మెడ్ టెక్ ఏర్పాటు చేస్తే అది ఇప్పుడు దేశంలోనే నెంబర్ వన్‌గా ఉందన్నారు. అధికారు లందరూ వినూత్న ఆలోచనలతో పనిచేయాలని సంక్షోభం అనేది ఒక అవకాశమన్నరు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో నాణ్యమైన వైద్యం అందించేందుకు కృషి చేయాలి. వైద్య ఆరోగ్య శాఖ, ఆస్పత్రుల పనితీరును మెరుగుపర్చాల్సిన అవసరం ఉంది. ఓపెన్ మార్కెట్‌తో పోటీ పడేందుకు ప్రయ త్నించాలి. ప్రజారోగ్యానికి పెద్ద పీట వేయాలి. సామాన్యుడు ఖర్చు చేసిన ప్రతి రూపాయికి తగ్గ వైద్యం అందాలి. ఇన్సూరెన్స్ కూడా అందరికి యూనిఫాంగా పెట్టాలి. ప్రైవేట్ ఆస్పత్రులతో మనం ఎందుకు పోటీపడలేం? రాబోయే రోజుల్లో ప్రైవేట్ ఆస్పత్రులతో ప్రభుత్వ ఆస్పత్రులు పోటీపడాలి. ఇది సవాల్‌గా తీసుకొని అధికార యంత్రాంగం పనిచేయాలి. ప్రభుత్వ ఆస్పత్రుల్లో మౌలిక సదుపాయాలు, వసతులు, విశాలమైన స్థలం అన్నీ ఉన్నాయి కాబట్టి ప్రైవేట్ ఆస్పత్రులకు ధీటుగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అందించాలి. విశాఖను ఐటి హబ్‌ను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.ఏపీలో ఐటి,ఎలక్ట్రానిక్స్ కంపెనీ లకు పూర్తి స్థాయిలో ప్రోత్సాహకాలను అందించే దిశలో చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఐటి శాఖపై సోమవారంకూడా ఆయన సంబంధిత అధి కారులనుంచి కీలక సమాచారం తెలుసుకున్నారు. మనం తీసుకునివచ్చే నూతన ఐటీ పాలసీ కచ్చి తంగా పెట్టుబడులకు ముందుకు వచ్చే వారికి అనుకూలరీతిలో ఉండే విధానాలతో అమలు చేస్తామన్నారు.తిరుపతిని ఎలక్ట్రానిక్స్ హబ్‌గా చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేయాలని పేర్కొన్నారు.పేరున్న ఐటి.ఎలక్ట్రానిక్స్ కంపెనీలను ప్రత్యేకంగా ఆహ్వానించాలని లోకేష్ అధికారులకు సూచన చేసారు.ఉపాధి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని మన రాష్ట్రంలో ఐటి అభివృద్ధి చర్యలు తీసుకుంటామన్నారు.విద్యార్థులకు విద్య ముగియ గానే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. ఐటి రంగంలో పెట్టుబడులకు వచ్చేవారికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండదండగా ఉంటుందన్నారు. విజయవాడ(కీసరపల్లి) ఐటి పార్కుతో సహా మన రాష్ట్రంలో ఎక్కడ ఐటి రంగాన్ని అభివృద్ధి చేయ డానికి వీలుందో అక్కడ దృష్టిపెట్టి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.

పాఠశాల విద్యా స్థాయి నుంచే విద్యార్థులకు ఐటిపై అవగాహన కలిగించే దిశలో ప్రభుత్వ ఆలోచనా విధానం ఉంటుందన్నారు.కచ్చితంగా ఎపి ఐటి రంగంలో ఉన్నత ప్రమాణాలతో జాతీయ, అంతర్జాతీయ రంగాలను ఆకర్షించే దిశలో సాగు తుందన్నారు. ఇసుక రవాణాలో అవకతవకలకు, అక్రమాలకు చోటు ఇవ్వకూడదనే ఆన్‌లైన్ బుకింగ్ వ్యవస్థను అందుబాటులోకి తీసుకుని వచ్చామ న్నారు. ప్రభుత్వం ఒక విధాన నిర్ణయం తీసు కుంటే, ఆ పద్ధతిని చిత్తశుద్ధితో అమలు చేస్తాం దన్నారు. ఇసుక విధానంపై సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న అసత్య ప్రచారంపై ముఖ్య మంత్రి తీవ్ర అసహనం వ్యక్తం చేసారు.ఆయన ఎక్స్ వేదికగా తన వ్యక్తిగత ఖాతాలో ఈ విషయంపై ఆయన స్పందించారు.ఈ అంశంపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలను ఇచ్చినట్లు తెలిపారు.ఇసుకకు సంబంధించి ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకు జరుగుతున్న చర్యలను గమనించాలన్నారు.ఇటువంటి అంశాలపై ఎంత మాత్రం అలసత్వం వద్దన్నారు. ఉచిత ఇసుకపై తప్పుడు ప్రచారం చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ ప్రతిష్టను తెబ్బతీసేలా జరుగుతున్న ప్రచారంపై సిఎం చంద్రబాబు ఆందోళన వ్యక్తం చేసారు. ప్రజలను తప్పుదారి పట్టించేలా సాగుతున్న సామాజిక మాధ్యమ ప్రచారానికి అడ్డకట్ట వేయాలని గనులశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనాకు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.

# నేడు అమిత్‌షా భేటీ

>> విత రాష్ట్రాలకు వివరించనున్నారు. ఛత్తీస్‌ఘడ్‌లో మూడు రోజుల క్రితం జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌తో పాటు ఆ రాష్ట్రంలో నక్సలైట్ల ఏరివేత కోసం చేబడుతున్న పోలీసు ఆపరేషన్ గురించి కూడా అమిత్ షా వివరించనున్నారు. ఈ విషయంలో రాష్ట్రాల భాగస్వామ్యంపైనా చర్చించే అవకాశం వుంది. దీంతో పాటు మావోయిస్టు ప్రభావిత ప్రాంతాలలో రహదారుల అభివృద్ధి, అక్కడి ప్రజలకు ఉపాధి అవకాశాల కల్పన, అభివృద్ధి పనులు, కమ్యూనికేషన్స్ అభివృద్ధి కోసం చేబట్టాల్సిన విషయాల గురించి ఈ సమావేశంలో చర్చించే వీలుంది. కాగా ఇదే సమయంలో తెలుగు రాష్ట్రాలలో నక్సలైట్ల సమస్య గురించి ఇరు రాష్ట్రాల తరపున ముఖ్యమంత్రులు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని సమాచారం. తెలంగాణకు సరిహద్దుగా వున్న ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్ల సమస్య ఎక్కువగా వుం డడం, ఈ కారణంగా అక్కడి నక్సలైట్లు తరచూ రాష్ట్రంలో వచ్చేందుకు ప్రయత్నిస్తుండడం, వీటి నివారణకు చేబడుతున్న కూంబింగ్ గురించి తెలంగాణ తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చే వీలుంది. ఇక ఒడిషాలో వున్న నక్సలైట్ల సమస్య వల్ల ఎపి ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి, చేబడుతున్న ఆపరేషన్ల గురించి ఆ రా ష్ట్రం తరపున పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారని తెలిసింది. తెలుగు రాష్ట్రాలలో నక్సలైట్లను ఎదుర్కొనేందుకు మరిన్ని నిధులు కోరేందుకు రెండు రాష్ట్రాలు నిర్ణయించుకున్నాయని తెలిసింది. ఈ సమావేశం తరువాత తెలుగు రాష్ట్రాల సిఎంలతో పాటు చీఫ్ సెక్రటరీలు, డిజిపిలు కేంద్ర హోం శాఖ ఉన్నతాధికారులతో భేటీ అయ్యే వీలుంది.

# విద్యను వ్యాపారం చేయొద్దు

>> త్తును తీర్చిదిద్దేందుకు తల్లిదండ్రుల స్థానంలో ఉపాధ్యాయులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపడతానని అన్నారు. ఉత్తరా ంధ్ర గ్రాడ్యుయేట్ ఎంఎల్‌సి వేపాడ చిరంజీవిరావు మాట్లాడుతూ విద్యారంగంలో అసంబద్ధమైన విదానాలను మార్పుచేసి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అనుకూలమైన విద్యావిధానాలను అమలు చేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ప్రస్తుతం విద్యా సంవత్సరం కొనసాగుతున్నందున వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభం నాటికి మార్పులుచేసేందుకు చర్యలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి గాదె శ్రీనివాసులునాయుడు, కేంద్ర ప్రభుత్వ ఉదో ్యగ సంఘాల నాయకుడు వి.నాగేశ్వరరావు,ప్రొఫెసర్ హరగోపాల్,ఆడారి కిషోర్‌కుమార్, ఎపిటిఎఫ్ రాష్ట్ర అద్యక్షుడు జి.హృదయరాజు, ప్రధాన కార్యదర్శి ఎస్.చిరం జీవి, రాష్ట్ర గౌరవ అద్యక్షుడు ఎ.సదా శివరావు, ఎఐఎఫ్ఇఎ జాతీయ ఉపాద్యక్షుడు వై.సత్యం, ఎపిటిఎప్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి.ఈశ్వ రరావు, డైట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్‌టి నాయుడు, జిల్లా నాయకులు బలరామ్‌నాయుడు, ఎన్.వి. పైడిరాజు, శ్రీదేవి, ఆర్,కృష్ణ తదితరులు పాల్గొ న్నారు. ఈ మహాసభలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి సుమారు 3 వేల మంది ప్రతిని ధులు, ప్రముఖులు హాజరయ్యారు. వేడుకల ప్రారంభ కార్యక్రమంలో చీపురుపల్లి, రాజాం జవ హార్ బాలభవన్ చిన్నా రులు ప్రదర్శించిన పలు నృత్య ప్రదర్శనలు అందర్నీ ఆకట్టుకున్నాయి.

# పుణ్యక్షేత్రానికి పూర్వ వైభవం

>> సహకారంతో మరింతగా కొనసాగించేలా చూడాలని అధికారులకు ఆదేశాలిచ్చారు. క్యూలైన్‌ల వ్యవస్థను చక్కదిద్ది భక్తులకు వీలైనంత వరకు త్వరగా సంతృప్తికర స్వామివారి దర్శనం కల్పించాలని, విఐపిల రాకసమయంలో హడావుడి ఉండకూడదని, విఐపిల సంస్కృతి తగ్గాలని స్పష్టమైన ఆదేశాలిచ్చారు. సామాన్యభక్తులకు మెరుగైన సేవలందించాలని, వారి అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని పనులు చేయాలనేది సిఎం అన్నారు. అంతేగాక గత ఐదేళ్ల వైసిపి ప్రభుత్వంలో ధార్మికసంస్థ టిటిడిలోనూ రివర్స్‌టెండరింగ్ విధానంతో వెంకన్న ఖజానాను లూటీచేశారనే ఆరోపణల నేపథ్యంలో సిఎం పర్యటన అనంతరం టిటిడి ఇఒ శ్యామలరావు 1/10/24 ఆర్‌ఓసి నంబర్ టిటిడి-222021 (31)27/2020-సిఇ (డిబి)-టిటిడి ఉత్తర్వులు విడుదల చేస్తూ రివర్స్‌టెండరింగ్ విధానాన్ని టిటిడిలో రద్దుచేయడం ప్రక్షాళనలో ఒకభాగంగా మారిందని టిటిడి ఉద్యోగులు చర్చించుకుంటు న్నారు. ఇప్పుడు రివర్స్‌టెండరింగ్ రద్దుతో శ్రీవారి సొమ్మును సంరక్షించగలిగారని శ్రీవారి భక్తులు కూడా సానుకూలవ్యాఖ్యలు చేస్తున్నారు. రాష్ట్రంలోని అన్ని దేవాలయాల్లో కూడా భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం అమలుచేయా లని రాష్ట్రమంత్రి ఆనంకు సిఎం చంద్రబాబు సూచించడం మరింతగా ప్రక్షాళనలో ఒకభాగమేనని ఆసక్తికర చర్చగా మారింది. తిరుమల పర్యావరణ పరిరక్షణ,ప్రశాంతత నెలకొల్పేందుకు టిటిడి అధికారులు అడుగులేస్తున్నారు.ఇక దేశవిదేశాల నుండి ప్రముఖులు ఎవరైనా ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనం కోసం వస్తే దేవుని సేవకంటే విఐపిల సేవలో వారితో కలసి ఫోటోలు దిగడం, వారిని గెస్ట్‌హౌస్‌ల నుండి ఆలయానికి తీసుకురావడం, తిరిగి సాగనంపడం వంటి ఆర్భాటాలకు, హడావుడికి కాకుండా కేవలం స్వామి వారి ఆశీస్సులందుకునే వరకే పరిమితం కావాలని ఆదేశించారు. వారితో కలసి అధికారులు ఫోటోలు దిగడం, వారికి మరింతగా ఆలయ అర్చకులు, అధికారులు ప్రత్యేకంగా తమ ఉనికి చాటుకునేలా చూడటం వంటి ఆర్భాటాలకు దూరం కావాల్సిందే. భక్తులపట్ల గౌరవం చూపాలని, దురుసుగా ప్రవర్తించకూడదని సిఎం బాబు స్పష్టమైన సంకేతాలిచ్చారు.

ఇప్పుడు తిరుమలతిరుపతిదేవస్థానంలో ప్రక్షాళన మరింతగా చేపట్టడంలో భాగంగా మరీ రానున్న రోజుల్లో ప్రముఖుల పర్యటనలో టిటిడి అధికారులు ఎలా వ్యవహరిస్తారనేది చూడాల్సిందే. ఇదిలా ఉండగా తిరుమలలో భక్తులను పలకరించి గ్యాలరీల్లో, క్యూలైన్లలో అందుతున్న సౌకర్యాలపై స్వయంగా టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి పలకరించి అభి ప్రాయం తీసుకోవడం మరో విశేషం. బ్రహ్మోత్స వాల వేళ గ్యాలరీల్లో భక్తులకు ఇంకామెరుగైన సదుపాయాలు కల్పించాలా, తాగునీరు. అన్నప్రసా దాలు, కాఫీ,పాలు,మజ్జిగ అందుతున్న వివరాలను తెలుసుకున్నారు.



ఆదివారం ఢిల్లీలోని ఎర్రకోట వద్ద జరిగిన 'రామ్‌లీలా'లో రాముని పాత్రలో హిమాంశుసోని

## గుంతకల్లు రైల్వే పోలీసులకు

# డిజిపి పురస్కారం

**గుంతకల్లు రైల్వే, అక్టోబరు 6 ప్రభాతవార్త:** విధుల నిర్వహణలో సమయస్ఫూర్తి, చాకచక్యంతో సమర్థవంతంగా పని చేసిన గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా సిబ్బందికి ప్రతిష్టాత్మక డిజిపిసి విభాగం అవార్డులను రాష్ట్రడైరెక్టర్ ఆఫ్ జనరల్ పోలీస్ షిహెచ్ ద్వారక తిరుమలరావు ప్రధానం చేశారు. విధుల నిర్వహణలో సిబ్బందిని ప్రోత్స హించే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి అవార్డులను అందజేస్తుంది. యాభై రెండేళ్ల వయస్సుగల మహిళ ప్రయాణికురాలిని రైలు నుంచి బయటకు తోసేసి చైన్ స్నాచింగ్‌కు పాల్ప డిన చేసిన కేసు ఈ ఏడాదిలో కదిరి రైల్వే పోలీసు స్టేషన్‌లో నమోదైంది. (క్రైం నెంబర్ 09/2024) ఈ కేసును దర్యాప్తు చేసి చేధించి నందుకు స్పెషల్ ఆఫీసర్ నాగేష్ బాబుతో పాటు రైల్వే ఎస్‌పిలు చౌడేశ్వరి, రాహుల్ మీనా, ఎస్‌ఐలు గోపాల్, ప్రవీణ్‌కుమార్, కానిస్టేబుళ్లు షామీర్, హుస్సేన్‌లు ఉత్తర ప్రదేశ్‌కు చెందిన గ్యాంగ్‌కు పట్టుకొని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సంచలనం సృష్టించిన ఈ కేసును ఛేదించినందుకు డిజిపి సిహెచ్ ద్వారక తిరుమలరావు రూపాయలు 40 వేల నగదును, ప్రతిష్టాత్మక డిజిపి ప్రశంసా పత్రాలను పోలీసు హెడ్ క్వార్టర్‌లో ప్రధానం చేశారు.

# ఎవరినీ తొలగించం

>> లేదన్నారు. ఆయా శాఖల్లో సుదీర్ఘకాలం కాంట్రాక్టు విధానంపై పనిచేసేవారి సమస్యలపై చర్చించి,వారిని క్రమబద్ధీకరిస్తామన్నారు.గ్రామీణ నీటి సరఫరా విభాగంలో పనిచేస్తున్న ఇంటర్నల్ వాటర్ క్వాలిటీ మానిటరింగ్ లేబరేటరీ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రతినిధులు ఆదివారం మంగళగిరి కేంద్ర కార్యాలయంలో కలిశారు. రాజకీయ ఒత్తిళ్లతో తమను ఉద్యోగాల నుంచి తొలగిస్తున్నారని, మూడు నెలలుగా జీతాలు ఇవ్వలేదని వాపోయారు. తమకు ఉద్యోగ భద్రత కల్పించి తమ కుటుంబాలు రోడ్డున పడకుండా ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తామని పెండింగ్ జీతాలు క్లియర్ చేసేలా అధికారు లకు ఆదేశాలు జారీ చేస్తానని హామీ ఇచ్చారు. ఉద్యోగం తిరిగిఇప్పించి ఆదుకోవాలంటూ సుజన కుమారి అనే దివ్యాంగురాలు పవన్ కల్యాణ్‌కి విజ్ఞప్తిచేసింది. కడప జిల్లా కమలాపురం ల్యాబ్‌లో గతపదేళ్లుగా హెల్పర్ పనిచేస్తున్న తనను మూడు నెలల క్రితం విధులనుంచి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. పుట్టుకతో ఒక కిడ్నీ లేదని, బరువులను ఎత్తే పనులు చేయలేనని తెలిపారు. ఏ ఆధారం లేని తనకుతిరిగి ఉద్యోగం ఇప్పించి ఆదుకోవాలని సుజన కుమారి వేడుకున్నారు. వెంటనే స్పందించిన పవన్ కల్యాణ్ అధికారులతో ఈ విషయమై మాట్లాడతానని భరోసా ఇచ్చారు.

# ముగిసిన వెంకట్‌రెడ్డి కస్టడీ

>> కోట్ల మేర దోచుకున్నట్లు ప్రాథమికంగా తేల్చిన ఎసిబి దీనికి మూలం ఎక్కడుంది? సూత్ర ధారులెవరు? అనే దానిపైనే ప్రధానంగా ప్రశ్నిం చింది. ఎవరి ఆదేశాల మేరకు ఈ అక్రమాలకు పాల్పడ్డారో కూపీ లాగేందుకు యత్నించింది. వెంకటరెడ్డి మాత్రం పూర్తిస్థాయిలో విచారణకు సహకరించలేదు. ఉన్నత స్థాయి ఆదేశాల మేరకు వ్యవహరించాననే చెప్పుకొచ్చారు. కొన్ని ప్రశ్నలకే సమాధానమిచ్చి, మరికొన్నింటిని దాటవేశారు. ఇంకొన్నింటికి నర్మగర్భంగా జవాబిచ్చారు. నిన్న సాయంత్రం 5 గంటలకు ఆయన మూడు రోజుల కస్టడీ ముగియడంతో జ్యుడిషియల్ రిమాండ్ కోసం విజయవాడ జైల్లో అప్పగించేశారు. ఈ మూడు రోజుల విచారణలో వెల్లడించిన అంశాలు వాటి ఆధారంగా రూపొందించిన వాంగ్మూల పత్రాలపై ఆయన సంతకాలు తీసుకున్నారు. జేపీ వీఎల్, జీసీకేసీ, ప్రతిమ ఇన్‌ఫ్రా, వాటి ప్రతి నిధిలు, మరికొందరు వ్యక్తులతో కలిసి వెంకటరెడ్డి నేరపూరిత కుట్రకు పాల్పడ్డారని గుర్తించిన ఎసిబి, దీన్నితెరవెనక నడిపించిన ప్రధాన వ్యక్తులెవరో గుట్టు తేల్చే పనిలో ఉంది. వెంటకరెడ్డి నేరుగా ఎవరి పేర్లూ చెప్పనప్పటికీ ఎసిబి అధికారులు తమ వద్దనున్న అధారాలతో కొందరు ఉన్నత స్థాయి వ్యక్తుల పేర్లు ప్రస్తావిస్తూ వారి ప్రమేయంపై ప్రశ్నలడిగారు. కొన్నింటికి అవునని మరికొన్నింటికి కాదని ఆయన సమాధానమిచ్చారు. దీన్నిబట్టి గత ప్రభుత్వంలో కీలక స్థానాల్లోని వ్యక్తుల ప్రమేయం ఈ కుంభకోణంలో ఎక్కడ, ఎలా ఉందో ఎసిబి అధికారులు ఓ నిర్ధారణకు వచ్చారు.

## వారం - వర్జ్యం

తేది : 07-10-2024, సోమవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
ఆశ్వయుజమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి ఉ.9.48,
అనూరాధ, రా.2.24,
వర్జ్యం తె.4.33-6.18
దు.మ.12.28-1.16, 2) మ.2.51-3.39,
శుభసమయం : ఉ.9.00-9.40,
సా.5.15-5.50
రాహుకాలం - ఉ.7.30-9.00

## వార్తాఫలం

**మేషం :** వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఆరోగ్యంపట్ల మెలకువ చాలా అవరం. నూతనవస్తు, వస్త్రాలు కొనుగోలు.

**వృషభం :** సంతానం అప్రయత్న కార్యసిద్ధి పొందుతారు. సన్నిహితుల నుండి సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** బంధువుల నుండి ఆహ్వానాలు అందుతాయి. షేర్ల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు.

**కర్కాటకం :** ఆర్థికపరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**సింహం:** నూతన కార్యక్రమాలు చేపట్టి సకాలంలో పూర్తి చేస్తారు. ఎవరినైనా మాటల చాతుర్యంతో ఆకట్టుకుంటారు.

**కన్య :** భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు. చిన్ననాటి మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** పాత బాకీలు వసూలవుతాయి. ఉద్యోగులు ఉన్నతహోదాలు పొందుతారు.

**వృశ్చికం:** పారిశ్రామిక, రాజకీయ రంగాల వారికి యోగదాయకంగా వుండును. ఇతరుల విషయాలలో జోక్యం తగదు.

**ధనుస్సు:** జీవిత భాగస్వామి నుండి ధన, వస్తు లాభాలు పొందుతారు.సంఘంలో మీ మాటకు విలువ పెరుగుతుంది.

**మకరం:** ఆరోగ్య సమస్యలు ఎదురై చికాకు పరుస్తాయి. మిత్రుల సాయంతో పనులు చక్కదిద్దుతారు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. నూతన ఒప్పందాల విషయాలలో తొందరపాటు వద్దు.

**మీనం :** బంధువులను కలిసి కష్టసుఖాలను పంచుకొంటారు. కాంట్రాక్టులు దక్కించుకుంటారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అమరావతిలో డ్రోన్ సమ్మిట్..లోగో విడుదల

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** అమరావతి డ్రోన్ సమ్మిట్‌ను ఈ నెల 22,23 తేదీల్లో ఘనంగా నిర్వహించేందుకు ఏపీ ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తోంది. గుంటూరు జిల్లా మంగళగిరిలోని సీకే కన్వెన్షన్ సెంటర్ రెండు రోజులపాటు జరిగే సమ్మిట్‌కు సీఎం చంద్రబాబు సహా కేంద్ర పౌర విమానయాన శాఖ కార్యదర్శి ఉమ్ముల్నాంగ్ వుల్నామ్ హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించి లోగో, వెబ్‌సైట్‌ను రాష్ట్ర పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ కార్యదర్శి సురేశ్ కుమార్, ఏపీ డ్రోన్ కార్పొరేషన్ ఎండీ దినేష్ కుమార్ విజయవాడలో విడుదల చేశారు. ఈ సందర్భంగా సురేశ్ కుమార్ మాట్లాడుతూ డ్రోన్ సాంకేతికత వినియోగం దానివల్ల ఎదురయ్యే సవాళ్ల వంటి అంశాలపై సదస్సులో చర్చించనున్నట్లు తెలిపారు. ఏ విభాగాల్లో డ్రోన్ల వాడి మెరుగైన సేవలు పొందవచ్చనే విషయాలపై అన్ని ప్రభుత్వ



అమరావతి డ్రోన్ సమ్మిట్ ప్రచార పత్రం ఆవిష్కరణ దృశ్యం

విభాగాల నుంచి ప్రతిపాదనలు తీసుకున్నామని వీటి రూపకల్పనపై చర్చిస్తామన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని డ్రోన్ తయారీ సంస్థలు, డ్రోన్ తయారీ నిపుణులు సమ్మిట్‌లో పాల్గొంటారని అధికారులు తెలిపారు. సమ్మిట్‌కు వచ్చేవారు. అమరావతి డ్రోన్ సమ్మిట్ వెబ్‌సైట్‌లో ఈ నెల 15 వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్లు చేసుకోవచ్చన్నారు. విజయవాడలో హ్యాకథాన్‌ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ నెల 22 న దేశంలో ఎక్కడా జరగని విధంగా 5వేల డ్రోన్లతో విజయవాడ బరం పార్కులో డ్రోన్ షో నిర్వహిస్తామని తెలిపారు. భారీ డ్రోన్ షోను ప్రజలు ఉచితంగా వీక్షించవచ్చన్నారు.

అత్యాధునిక సేవలందించే డ్రోన్లు తయారు చేసిన వారికి ప్రత్యేక నగదు ప్రోత్సాహకాలు ఇస్తామని చెప్పారు. ఎంపికైన డ్రోన్‌కు ప్రథమ బహుమతి రూ.3 లక్షలు ,ద్వితీయ బహుమతి రూ.2 లక్షలు, తృతీయ బహుమతి రూ.లక్ష అందిస్తామన్నారు. డ్రోన్ క్యాపిటల్‌గా ఏపీ మారాలన్నది సీఎం చంద్ర బాబు సంకల్పమని దీన్ని నెరవేర్చడమే లక్ష్యంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డ్రోన్ సమ్మిట్‌లో ప్రజలు, విద్యార్థులు, నిపుణులు, తయారీ దారులు ఎవరైనా ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసుకుని పాల్గొన వచ్చన్నారు.



కొనకళ్ళ నారాయణను అభిసందిస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర,నటుడు సుమన్

## ఆర్టీసి చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన కొనకళ్ళ

**విజయవాడ,అక్టోబరు6,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీఎస్ ఆర్టీసి చైర్మన్‌గా కొకళ్ళ నారాయణరావు భాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రులు కొల్లు రవీంద్ర,అనగాని సత్యప్రసాద్ పలువురు టిడిపి నేతలు కొనకళ్ళను సత్కరించి అభినందనలు తెలిపారు. కొనకళ్ళ నారాయణ గతంలో రెండు సార్లు మచిలీపట్నం ఎంపీగా పనిచేశారు. టిడిపి,జనసేన,భాజాపా కూటమి పొత్తులో మచిలీపట్నం ఎంపీ సీటు జనసేనకు కేటాయించడంతో నారాయణకు టికెట్ దక్క లేదు. ఎన్నికల ప్రచార సమయంలోనే టీడీపీ అధినేత,సీఎం చంద్రబాబు ఆయనకు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సముచిత ప్రాధాన్యతను ఇస్తామని ప్రకటించారు.అన్నట్లుగా అధిష్టానం ఆయనకు ఆర్టీసీ చైర్మన్ బాధ్యతలను అప్పగించింది.బాధ్యతల స్వీకరణ సందర్భంగా కొనకళ్ళ మీడియాతో మాట్లాడుతూ ఆర్టీసీకి పూర్వ వైభవం తెస్తామన్నారు.తనపై అత్యంత నమ్మకంతో ఆర్టీసీచైర్మన్ బాధ్యతలను అప్పగించిన ముఖ్యమంత్రికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. మహిళలకు ఉచిత ప్రయాణం అమలుపై సీఎం చంద్రబాబుతో చర్చిస్తామన్నారు. ఏపీలో తమ ప్రభుత్వం వచ్చిన తరువాతనే కొత్త బస్సులు కొనుగోలు చేసామన్నారు.ఇక కొనకొళ్ళ బాధ్యతల స్వీకరణ కార్యక్రమంలో రాష్ట్రమంత్రులు అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర.బిసి జనార్ధన్‌రెడ్డి, చలనచిత్రనటుడు సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం తీర్పు తర్వాత కూడా లడ్డూపై రాజకీయం
### సిఎం చంద్రబాబు వ్యవహార శైలిపై మండిపడ్డ జగన్



**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** సుప్రీం కోర్టుతీర్పు చెప్పిన తరువాత కుడా తిరుపతి లడ్డూపై రాజకీయం చేస్తున్నారని వైకాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు. ముఖ్యమంత్రి నారా వ్యవహార శైలిని గమనిస్తే ఆయన చేసిన నేరాన్ని ఇతరులపై నెట్టే వాతావరణం స్పష్టంగా కన్పిస్తోందన్నారు.సుప్రీం కోర్టు చెప్పిన తర్వాత కూడ చంద్రబాబులో ఏ మార్పు రాలేదంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తిరుపతి లడ్డూ ప్రసాదంపై రాజకీయాలు చేస్తున్నారంటూ ఎక్స్ (ట్వీట్టర్) వేదికగా ఆయన స్పందించారు. సుప్రీం కోర్టు మొట్టికాయలు వేస్తూ తీర్పు ఇచ్చినా కూడ ఆ తీర్పును వక్రీకరిస్తారా?అని ప్రశ్నించారు. తప్పులను సుప్రీంకోర్టు ఎత్తి చూపుతూ మిమ్మల్ని నిలదీస్తే మాకు అక్షింతలు వేసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. ఈ విషయంలో నెయ్యి కల్తీపై స్పష్టత లేకపోతే సీఎం చంౖదబాబు ఎవరి మీదో ఆరోపణలు చేస్తారని ప్రశ్నించిందన్నారు. రాజకీయాలు చేయవద్దని వ్యాఖ్యానించిందన్నారు.క్రమంగా ఎన్డీఏ కూటమి నిజస్వరూపం ప్రజలకు అర్ధమవుతుందన్నారు.

## 98 శాతం వరద బాధితుల ఖాతాల్లో పరిహారం జమ

**విజయవాడ అక్టోబరు 6 ప్రభాతవార్త ప్రతినిధి:** వరద బాధితుల్లో ఇప్పటి వరకు 98 శాతం మందికి పరిహారం జమ చేసినట్లు ఏపీ ప్రభుత్వం తెలిపింది. కేటాయించిన రూ.602 కోట్ల పరిహారంలో రూ.18 కోట్లు మాత్రమే మిగిలినట్లు వెల్లడించింది. సాంకేతిక కారణాలతో వరద సాయం అందని 2 శాతం మంది ప్రజల ఖాతాల్లో సోమవారం నగదు జమచేయనున్నట్లు తెలిపింది. ఆధార్ అనుసంధానం సహా పలు కారణాలతో ఇప్పటికీ పరిహారం పొందని ఒక్కో కుటుంబానికి నగదు బదిలీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. ఎన్టీఆర్ జిల్లాలో 15వేలు, అల్లూరి సీతారామరాజు జిల్లాలో 4620 కుటుంబాలతో సహా ఇతర జిల్లాల్లో బాధిత ప్రజలకు జిల్లా అధికార యంత్రాం గం ద్వారా అకౌంట్లతో డబ్బులు జమ చేయనుంది.

## గరుడసేవకు కొండపైకి ద్విచక్రవాహనాలు బంద్


**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలపై శ్రీ వేంకటేశ్వరునికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఐదవరోజు మంగళ వారం (రేపు)అత్యంత ప్రధానమైన గరుడసేవ నిర్వహిస్తారు.ఈ గరుడవాహనసేవకు భక్తులు పెద్దసంఖ్యలో విచ్చేసి దర్శించుకోవడం పరిపాటి. ఇందుకు తగ్గట్లు టిటిడి అధికారులు కూడా ముందస్తు ఏర్పాట్లు, చర్యలు చేపట్టారు. ఈ ఏడాది గరుడసేవ రేపు రాత్రి 6.30గంటలకే ప్రారంభమవుతుంది. గరుడసేవను దృష్టిలో వుంచుకుని సామాన్యభక్తులకు స్వామివారి దర ్శనం కల్పించడంతోబాటు గరుడసేవ వీక్షించేలా తిరుమలకొండపై ఎల్ఇడి స్క్రీన్లుఏర్పాటుచేశారు. గరుడసేవరోజు తిరుమల ఘాట్‌లో ట్రాఫిక్‌కు ఇబ్బందులు లేకుండా, ప్రమాదాలు జరగకుండా చూడటానికి



సోమవారం రాత్రి 9గంటల నుండి బుధవారం ఉదయం 6గంటల వరకు తిరుమల-తిరుపతి మధ్య ద్విచక్రవాహనాలను పూర్తిగా రద్దుచేశారు. ఎప్పటిలాగే భక్తులకు తిరుపతిలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో భక్తులకు గరుడసేవరోజు అన్నిరకాల ఏర్పాట్లు ,అదనపు మరుగుదొడ్లు అందుబాటులోకి తీసుకు వచ్చారు. భద్రత పరంగా పోలీసుయంత్రాంగం, టిటిడి విజిలెన్స్ అన్ని చర్యలు చేపట్టింది.

## ప్రముఖుల డిక్లరేషన్‌ను టిటిడి వెల్లడిచేయాలి
### టిడిపి అధికారప్రతినిధి సుధాకర్‌రెడ్డి

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** అన్యమతస్థులు తిరుమలేశుని దర్శనం కోసం వచ్చినపుడు ఆ ప్రముఖుల వివరాలను టిటిడి వెల్లడించాలని టిడిపి రాష్ట్రఅధికారప్రతినిధి డాక్టర్ ఎన్‌బి సుధాకర్‌రెడ్డి కోరారు. 1810వ సంవత్సరంలోనే బ్రిటీష్‌పాలకులు టిటిడిలో డిక్లరేషన్ నిబంధనలు తీసుకువచ్చారన్నారు. దేవాదాయశాఖ 30/1987అనుసరించి 1990లో అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసిందన్నారు. టిటిడి నిబంధనల్లో 136వదిగా చేర్చారని అన్నారు. ఈ నిబంధన ప్రకారం అన్యమతస్థులు తిరుమలేశుని దర్శనానికి వస్తే దేవునిపై నమ్మకం, గౌరవం ఉందని ప్రమాణపత్రం సమర్పించాలన్నారు. ఇప్పుడు మాజీ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఆ



ప్రమాణపత్రం ఇవ్వడానికి నిరాకరించి తిరుమలకు రావడం మానుకున్నారని సుధాకర్‌రెడ్డి ఎద్దేవాచేశారు. జగన్‌పాలనలో తిరుమలలో అవినీతి అపచారం రాజ్యమేలాయని ఆరోపించారు.

## పాస్‌ల జారీకి ప్రత్యేక సమన్వయ అధికారులు :కలెక్టర్ సృజన



**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి:** దసరా శరన్నవరాత్రులో ఇంద్రకీలాద్రికి వచ్చే సామాన్య భక్తులందరికీ సులువుగా అమ్మవారి దర్శనం కల్పించడం,అనధికార దర్శనాలతో భక్తులకు ఎదురవుతున్న ఇబ్బందులనుదృష్టిలో ఉంచుకొని విఐపి దర్శనాలకు ప్రత్యేక యాప్ అందుబాటులోకి తేవడం జరిగిందని, పాసుల జారీకి ప్రత్యేకంగా సమన్వయ అధికారులను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో కోటా ప్రకారం 21 కేటగిరిల్లో విఐపి పాస్‌లు జారీ చేయడం జరుగుతోందన్నారు. ఒక్కో కేటగిరీకి సంబంధించి పాస్‌ల కోసం సమన్వయ అధికారలను సంప్రదించాల్సి ఉంటుం దని సూచించారు. విఐపీలు అందరికీ దర్శనం పాసులు మాత్రమే మంజూరు చేయడం జరుగుతుందని, ఎలాంటి వాహనాల పాసులు జారీ చేయడం జరగదని తెలిపారు. విఐపీ దర్శనం పాస్‌లు ఉన్నవారు పున్నమి ఘాట్ వద్దకు చేరుకొని అక్కడి నుండి దేవాలయం వారు ఏర్పాటు చేసిన కార్లలో మాత్రమే కొం డపైకి చేరుకోవాల్సి ఉంటుందన్నారు. కొండపై ట్రాఫిక్ ఇబ్బంది తలెత్తకుండా ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.సామాన్య భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రభుత్వం చేసిన ఈ ఏర్పాట్లు సజావుగా కొనసాగించేందుకు సహ కరించాలని కలెక్టర్ కోరారు.

## దేవునిసేవకు వచ్చామనే భావంతో విధులు
### భక్తులను గౌరవంతో పలకరించాలి: ఐజి శ్రీకాంత్

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** పుణ్యక్షేత్రం తిరుమలలో తొమ్మిదిరోజులపాటు జరిగే బ్రహ్మోత్సవాల్లో భక్తులకు సేవచేసే భాగ్యం భగవంతుడు కల్పించాడనే విశ్వాసంతో విధులు




నిర్వహించాలని, భక్తులను గౌరవంతో పలకరించాలని శాంతిభద్రతల ఐజి సిహెచ్. శ్రీకాంత్ తెలిపారు. దేవుని సేవకు వచ్చామనే ఆలోచనతోనే ఇక్కడ అంకితభావంతో సేవలందించాలన్నారు. క్యూలైన్లపై ప్రత్యేక శ్రద్ధ అవసరమని, ఆలయ మాఢవీధుల్లోని గ్యాలరీల్లో భక్తులను సాఫీగా వాహనసేవలు వీక్షించేలా చూడాలన్నారు. ఈ ఉత్సవాల్లో ముఖ్యంగా మంగళవారం జరిగే గరుడసేవ, 12వతేదీ శనివారం జరిగే చక్రస్నాన మహోత్సవాలులో భక్తులు అశేషసంఖ్యలో పాల్గొంటారన్నారు. భక్తులకు ఇతోధిక సేవలందించాలన్నారు. ఆదివారం మధ్యాహ్నం పోలీసుశిబిరంలో బందోబస్తు విధులకు వచ్చిన పోలీసు అధికారులు, సిబ్బందితో ఐజి శ్రీకాంత్, అనంతపురం రేంజి డిఐజి షిమోషిబాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడుతో కలసి ఆయన సూచనలు, హెచ్చరికలు చేశారు. బందోబస్తు విధుల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సెక్టార్‌ల వారీగా పోలీసులు తమతమ విధులు టిటిడి నిబంధనలను అనుస రించాలన్నారు. గ్యాలరీల్లో భక్తులు తోపులాటకు తావులేకుండా చూడాలన్నారు. మాఢవీధుల్లో వాహనసేవల వద్దకు భక్తులు రాకుండా చూడాలన్నారు.

# తిరుమల సమాచారం



## 'సింహ'వాహనంపై శ్రీమన్నారాయణుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** ఆనందనిలయంలో కొలువైన అనంతకోటిబ్రహ్మాండ నాయకుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి ఆదివారం ఉదయం "సింహావాహనం"పై భక్తులను కటాక్షించారు. ఏడుకొండలపై జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో మూడవరోజు ఆదివారం ఉదయం దేవదేవుడు యోగనరసింహుడు అలంకారంలో సింహవాహనాన్ని అధిరోహించి మలయప్ప స్వామి భక్తులకు అభయమిచ్చారు. ఉదయం 8గంటలకు వాహనమండపం వద్ద కర్పూర హారతులందుకున్న మలయప్ప స్వామివారు ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరించి భక్తులకు దర్శనం కల్పించారు. వాహనంముందు గజరాజులు నడుస్తుండగా భక్తజనబృందాలు కోలాటలు, భజనలు, జీయ్యం గార్ల ఘోష్టితో స్వామివారిని కీర్తించారు. మంగళవాయిద్యాల నడుమ స్వామివారి వాహనసేవ కోలాహలంగా సాగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి గోవింద నామంతో పులకించారు. దుష్టశిక్షణ, శిష్టరక్షణ కోసం సింహవాహనంపై కూర్చుని ఊరేగారు. అజ్ఞానంతో ప్రవర్తించే దుష్టులను హరించడంలో నేను,నా వాహనమైన సింహం సమానప్రయత్నంలో వుంటామని ఈ సింహోత్సవం ద్వారా దేవదేవుడు నిరూపించారు. ఈ వాహనసేవలో పెద్ద జీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం,అర్చకులు, అధికారులు పాల్గొన్నారు.



## ముత్యపుపందిరిపై మూడునామాలదేవుడు

**తిరుమల,అక్టోబరు 6 ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో శ్రీనివాసుడికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆదివారం రాత్రి మలయప్ప స్వామి విశేషఅలంకారంలో ముత్యపుపందిరిపై ఊరేగారు. స్వామివారి వాహనం బయలుదేరి ఆలయ నాలుగుమాఢవీధుల్లో విహరిస్తూ భక్తులను కటాక్షించారు. ఈ వాహనసేవలో పెద్దజీయర్‌స్వామి,చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి దంపతులు, డిఐజి షిమోషిబాజ్‌పేయి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, అధికారులు పాల్గొన్నారు.



### రెండోరోజూ ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం

**తిరుమల,అక్టోబరు6 ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠంలో తొమ్మిదిరోజులపాటు జరిగే సాలకట్ల బ్రహోత్సవాలలోమూడవరోజు ఆదివారం శ్రీదేవిభూదేవి సమేత మలయప్పస్వామికి మధ్యాహ్నం శాస్త్రోక్తంగా స్నపనతిరుమంజనం నిర్వహించారు. మధ్యాహ్నం 2గంటల నుండి సాయంత్రం 4గంటలవరకు కల్యాణోత్సవ మండపం ప్రాకారంలో వేడుకగా పాలు,తేనె, చందనం,పుసుపు,కొబ్బరిజలం సుగంధద్రవ్యాలతో ఆలయ అర్చకులు, జీయ్యర్‌స్వాములు వేదోక్తంగా విశేష అభిషేకం చేశారు. కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్‌స్వామి, టిటిడి ఇఒ శ్యామలరావు దంపతులు, ఆలయడిప్యూటీ ఇఒ లోకనాథం పాల్గొన్నారు.

## స్వామివారి ఆశీస్సులతో అందరికీ మంచి జరగాలి
### తిరుమలలో ప్రముఖులు

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగుప్రజలందరికీ







మంచి జరగాలని స్వామివారిని వేడుకున్నట్లు పలువురు ప్రముఖులు తెలిపారు. బ్రహ్మోత్సవాల సమయంలో ఏడుకొండలస్వామిని దర్శించుకోవడం మనసు ఆనందంగా ఉందన్నారు. ఆదివారం ఉదయం హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చక్రవర్తి, కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ, తెలంగాణ డిజిపి జితేంద్రవర్మ కుటుంబంతో కలసి ఆదివారం ఉదయం ఆలయం లోనికి చేరుకున్నారు. విఐపి బ్రేక్ దర్శనంలో వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. టిటిడి ఆలయ అధికారులు దర్శనం చేయించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.





## వెంకన్న ఆశీస్సులతో తెలుగుప్రజలకు మంచి జరగాలి

**తిరుమల,అక్టోబరు 6ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకీ మంచిజరగాలని స్వామివారిని ప్రార్థించినట్లు మృదంగం విద్వాంసుడు పద్మశ్రీయల్లా వెంకటేశ్వరరావు, ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణరాజు తెలిపారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ ఆదివారం ఉదయం విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# నారావారిపల్లెకు ఎంపి కలిశెట్టి అప్పల నాయుడు

**రణస్థలం (శ్రీకాకుళం జిల్లా), అక్టోబరు 6 ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఆదివారం సందర్శించారు. చంద్రబాబు కులదైవమైన నాగాలమ్మతల్లికి ఎంపీ ప్రత్యేక పూజలు చేసి అనంతరం చంద్రబాబు మాతృమూర్తులైన ఖర్జూరనాయుడు, అమ్మన్నమ్మ ఘాట్‌ను సందర్శించి నివాళర్పించారు. అలాగే తెదేపా వ్యవస్థాపకులు నందమూరితారక రామారావు విగ్రహానికి ఎంపీ ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా నారావారి పల్లె సర్పంచ్ బొబ్బా లక్ష్మి గిరినాయుడు,ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి, ముఖ్యమంత్రి చంద్రబాబు పినతండ్రి కుమారుడు నారా సుబ్రహ్మణ్యనాయుడు, నారా నిరంజన్ నాయుడుతోపాటు పలువురుని కలిసి చంద్ర



నారావారి పల్లెలో చంద్రబాబు సతీమణి భువనేశ్వరి ఏర్పాటు చేసిన సుజల స్రవంతి వద్ద ఎంపి కలిశెట్టి

బాబు జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. 1979లో తొలిసారిగా ఎమ్మెల్యే అయిన చంద్రబాబుదానంగా ఇచ్చిన 3ఎకరాల స్థలంలో నిర్మించిన ఆసుపత్రికి, కళ్యాణ మండపాలను ఎంపీ సందర్శించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాజకీయాల్లో అడుగుపెట్టక ముందే ప్రజల క్షేమం కోసం పరితపించిన మహానాయకుడు చంద్రబాబునాయుడని ఎంపీ కొనియాడారు. మనిషి మహోన్నతగా ఎదగడానికి ఆయన పెరిగిన వాతావరణం, పరిస్థితులు కారణమౌతునని అందుకు చంద్రబాబునాయుడే నిదర్శంగా చెప్పవచ్చునన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత ఉన్న నారావారి పల్లెకు చెందిన ముఖ్యమంత్రిచంద్రబాబు శ్రీవారికి భక్తుడన్నారు. ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే విలాస భవంతులు నిర్మించుకున్న నాయకులు ఉన్న ఈరోజుల్లో నాలుగు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు తన సొంత ఊరిలో ఇప్పటికీ సాదారణ ఇల్లే ఉండటం ఆయన నిజాయితీకి,నిబద్ధతకు అద్దం పడుతోందన్నారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆమె మామ పేరుతో గ్రామంలో చేపట్టిన సుజల స్రవంతి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ సందర్శించారు. తనకు చంద్రబాబునాయుడే ఆదర్శమని ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎంపీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

7-10Pg6exHMNWJQE.qxd:7-10Pg6exHMNWJQE.qxd 1/1/02 8:47 AM Page 1





## వీరబాబు స్వామిని దర్శించుకున్న ఎంపి కేశినేని నాని

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి :** ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆదివారం తుమ్మలపల్లి కళాక్షేత్రం వెనుక శ్రీ వీరబాబు స్వామి వారి దేవస్థానానికి విచ్చేశారు. ఆయనకు దేవస్థానం కమిటీ సభ్యులు పండితుల వేద మంత్రోచ్ఛారణతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఎంపి కేశినేని శివనాథ్ శ్రీ వీరబాబు స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దసరా నవరాత్రుల సందర్భంగా ఆలయంలో నెలకొల్పిన అమ్మవారిని శ్రీ కన్యకాపరమేశ్వరీ దేవిగా దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. దేవస్థానకమిటీ వారు చిన్నారుతలతో ఏర్పాటు చేయించిన అమ్మవారి నృత్య ప్రదర్శన తిలకించి నృత్య కళాకారులను ఎంపీ కేశినేని శివనాథ్ అభినందించారు. అలాగే ఆ దేవస్థానంలో భక్తులకు ఏర్పాటు చేసినఅన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులు అన్నప్రసాద ం వడ్డించారు. రాష్ట్రం లోని ప్రజలందరిపై అమ్మవారి ఆశీస్సులు,శ్రీ వీరబాబు స్వామి అనుగ్రహం ఉండాలని ప్రార్థించినట్లు ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరబాబు స్వామి దేవస్థానం అధ్యక్షులు కొమ్మూరు బసవరాజు,ప్రధాన కార్యదర్శి గొంట్లా రామ్మోహనరావు,కోశాధికారి కొప్పవరపు వీరబాబు,ఉప కోశాధికారి బచ్చుల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



గోమాతను జాతీయ మాతగా గుర్తించాలని ఎంఎల్ఎ తంగిరాల సౌమ్యకు వినతి పత్రం అందిస్తున్న విశ్వహిందూపరిషత్ నాయకులు

## గోమాతను జాతీయ మాతగా గుర్తించాలి

**నందిగామ అక్టోబరు 6 ప్రభాతవార్త:** జాతీయ మాతగా గోమాతను ఆమోదించి చట్టం చేయమని కోరుతూ విశ్వహిందు పరిషత్ నాయకులు నందిగామ ఎంఎల్ఏకి వినతిపత్రం అందజేసారు. దాంతోపాటు ఉత్తరాఖండ్ జ్యోతిర్మఠ్ పీఠాధిపతులు పరమపూజ్య జగద్గురు శంకరాచార్య స్వామి శ్రీ అవిముక్తేశ్వర సరస్వతి స్వామి వారు భారతదేశ పర్యటన చేస్తూ పదవ తేదీన విజయవాడ బి ఆర్ బి ఎస్ రోడ్ లో కల శృంగేరి పీఠం వారి రామకోటి తీర్థం నందు మధ్యాహ్నం 12 గంటల నుండి రెండు గంటల వరకు వరి అనుగ్రహ భాషణం చేస్తారు.గోమాత విశిష్టతన వివరించే సైద్ధాంతిక,ఆధ్యాత్మిక సారాంశాన్ని సజాతికి అందజేస్తారు. ఈ కార్యక్రమానికి స్వామి వారిని స్వాగతం చేయుటకు ఈ కార్యక్రమంలో పాల్గొనటానికి నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్యని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించిన గో ధ్వజ్ మరియు గో ప్రతిష్టాపన రిసెప్షన్ కమిటీ చైర్మన్ వేమూరి ఆనంద్ సూర్య ఈ కార్యక్రమం లో కమిటీ సభ్యులు ప్రకాష్ నందిరాజు ,హనుమంతరావు నందిరాజు కొమ రగిరి వాచస్పతి, వందేమాతరం అశోక్ , తొర్లి కొండ సీతారామయ్య, వల్లి, కల్పన నందిరాజు అను రాధ వేమూరి సీతామహాలక్ష్మి పెండ్యాల సుబ్బారావు రాజా హనుమంతురావు తదితరులు పాల్గొన్నారు.

## గురువు దైవానికి ప్రతీక

**నందిగామ అక్టోబరు 6 ప్రభాతవార్త:** లయన్స్ క్లబ్ ఆఫ్ నందిగామ వారి ఆధ్వర్యంలో రాత్రి 10 గంటలకు జరిగిన వరల్డ్ టీచర్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరిగింది రైతు పేటలోని శ్రీ రామకృష్ణ ప్లాజానందు టీచర్స్ ను ఘనంగా సనానించడం జరిగింది. అధ్యక్షుడు ముందడుపు, సీతారామయ్య కార్యదర్శి డాక్టర్ కె.లక్ష్మీకాంత్ కోశాదికారి మాలింపాటి ప్రసాద్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఒక విద్యార్దిని తరగని జ్ఞాన సంపద నిలిపేది గురువేనన్నారు.విజయాల్లోను, అపజయాల్లో గురువు ప్రబోదాలు గుర్తుకు వస్తాయన్నారు. గురు బ్రహ్మ,గురుదేవో మహేషా, గురుదేవో విష్ణు సాక్షాత్తు పర బ్రహ్మం వేదం నుంచి వచ్చింది కాదని,గురు స్మృతి మనస్సులో పొరలను వచ్చిన జ్ఞానోదయ కిరణ మన్నారు. తల్లిదండ్రలు దగ్గర అనురాగం (గారాబం) తో వ్యవహరించే విద్యార్థులు గురు సమక్షంలో సుశిక్షత సైనికులవుతారన్నారు.

ముదిమి మీదకు వచ్చిన ఇప్పటి వారి వృత్తి జీవితాల్లో విశ్రాంతి తీసుకునే విద్యార్థులు సైతం గురువు కన్పడితే వినమ్రతతో నమస్కరించి పక్కకు వెళ్ళాతార న్నారు. గురు దైవానికి ప్రతీక అన్నారు.

## పలు ఆలయాల్లో దేవీ నవరాత్రి ఉత్సవాలు

**నందిగామ అక్టోబరు 6 ప్రభాతవార్త:** నందిగామ మండలంలోని పలు దేవీ ఆలయాల్లో శరన్న వరాత్రి ఉత్స వాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఉత్స వాల్లో భాగంగా నాల్గవరోజు ఆదివారం అంబారుపేట గ్రామంలోని సత్యం అమ్మవారు శ్రీ అన్నపూర్ణదేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో శుక శ్యామలాంబ దేవి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి శ్రీ చక్ర మందిరం శ్రీ మరిడి మహాలక్ష్మి అమ్మవారి ఆలయంలో జగన్మాత శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చింది. కూడలి సంగమేశ్వరస్వామి ఆలయాల్లో పార్వతీ అమ్మవారు పల్లగిరి గట్టుపై టి శక్తి పీఠంలో త్రిమాతలు ఆలయాల్లో శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా ప్రత్యేక అలంకారాలు అమ్మవార్లకు విశేష పుష్పార్చనలు కుంకుమార్చనలు ఖడ్గమాల శ్రీ చక్ర నవవర్ణార్చన , చండీసయిత రుద్రహోమాది క్రతువులు వేదొక్తంగా నిర్వహించారు. పట్టణం లోని రెవిన్యూ కాలనీలోని అంకమ్మ గుడిలో అంకమ్మ తల్లి, కనకదుర్గ దేవి ఆలయాల్లో అమ్మవార్లకు విశేష అర్చనలు కుంకుమ పూజలు జరిగాయి పలుచోట్ల ఏర్పాటుచేసిన కనకదుర్గ విగ్రహాల వద్ద భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## కూష్మాండ అలంకారంలో ఆకట్టుకున్న దుర్గమ్మ

**శ్రీకాళహస్తి,అక్టోబరు 6 ప్రభాతవార్త:** తిరుపతిజిల్లా శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో దసరా నవరాత్రి ఉత్స వాలు కన్నుల పండువగా నిర్వహిస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం ఆలయానికి అనుబంధంగా ఉన్న కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో మూలవిరాట్టుకు 'కూష్మాండదేవి అలంకారం' ఆకట్టుకుంది. దసరా ఉత్స వాలను అమ్మవారి ఆలయంతో పాటు ఆలయంలో వెలసిన బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం వద్ద పూజలు,అలంకారాలు నిర్వహించారు. కాగా దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ప్రతి రోజూ బంగారు చీరతో అలంకారం నిర్వహించారు. ఇక అనుబంధ ఆలయం అయిన కనకాచలంపై వెలసిన దుర్గమ్మ ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు.అమ్మవారి మూలవిరాట్టుకు మహాలక్ష్మీ అలంకారం నిర్వహించారు. ఈ అలంకారం మహిళా భక్తులను ఆకట్టుకుంది.ఇక ఉదయం 5 గంటల నుంచే కొండపై భక్తులు విశేష సంఖ్యలో హాజరై అమ్మవారికి దీపారాధన చేస్తున్నారు. ఇక కొందరు మహిళా భక్తులు మొక్కులు తీర్చుకొనుటకు పొంగళ్ళను నిర్వహించారు.ఇక ముత్యాలమ్మ ఆలయంలో వెలసిన మూల విరాట్టుకు, ఏడుగంగమ్మల ఆలయంలో అమ్మ వారికి 'కుష్మాండ అలంకారం' నిర్వహించారు. ఈ ఆలయాలకు మహిళా భక్తులు తండోపతండాలుగా హాజరై పూజలు నిర్వహిస్తున్నారు.ఈ ఆలయాల్లో శ్రీకాళహస్తీశ్వరాయం ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. ప్రతి రోజూ ఉదయం సాయంత్రం మూల విరాట్టుకు ప్రత్యేకాలంకారాలు నిర్వహిస్తున్నారు.



**భవాని మాతలతో ఆలయాలు కళ కళ:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో ఈ ఏడాది భవాని మాల ధరించిన మహిళలు, పురుషుల సంఖ్య గణనీయంగా పెరిగింది. మాలధరించిన వారు వేకువ జామున స్నానమాచరించి పట్టణ నడిబొడ్డులోని కనకాచలంపై వెలసిన కనక దుర్గమ్మ, ముత్యాలమ్మ గుడివీధిలోని ముత్యాలమ్మ, ఏడుగంగమ్మల ఆలయంలో దర్శనానికి వస్తున్నారు.అంతేకాక శ్రీకాలహస్తీశ్వరాలయంలో కూడా ఉదయం 7గంటల వరకు స్థానికులకు దర్శనాలకు అనుమతిస్తారు కాబట్టి ఆలయంలో కూడా మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా కనబడుతుంది.

# సంభావన డిమాండ్‌చేసిన వేదపండితుడు, పిఆర్‌ఓలు సస్పెన్షన్

### శ్రీకాళహస్తీశ్వరాలయంలో సంస్కరణలు: గడ గడ లాడుతున్న సిబ్బంది

**శ్రీకాళహస్తి,అక్టోబరు 6 ప్రభాతవార్త:** తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తీశ్వరాలయంలో వేదం పఠించాల్సిన వేదపండితుడు రాహుకేతుదోష నివారణ పూజలు చేసినందుకు సంభావన డిమాండ్ చేయటం నిబంధనలకు వ్యతిరేకంగా సుదర్శనం పేరుతో 21 మందిని తీసుకొచ్చిన పిఆర్‌ఓలను సస్పెండ్ చేస్తూ ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ చర్యలు తీసుకున్నారు. వేదపండితుడు యం.ఏ.యస్.యన్ పేర్రాజు, పిఆర్‌ఓ శ్రీనాథ్‌లను సస్పెండ్ చేస్తూ ఆలయ ఇఓ ఆర్.సి.నెంబర్ ఏ1/33516/2024-2 తేది 5-10-2024 జారి చేసిన ఉత్తర్వుల్లో ఇలా పేర్కొన్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రాహు కేతు దోష నివారణ పూజలు జరిపించుకొనుటకు హైదరాబాదుకు చెందిన సుజాత రామకృష్ణన్ ఈ నెల 1న ఆలయంలో రాహుకాల సమయంలో రాహుకేతుదోష నివారణ పూజలుజరిపించుకొనుటకు వచ్చారు. ప్రోటోకాల్‌మేరకు వారిని తీసుకెళ్ళారు. ఇక్కడ బలవంతపు నగదు వసూలు చేయుట ఇవ్వని భక్తులను అవమానించారంటూ సుజాత రామకృష్ణన్ ఈ నెల 2న రాత మూలకంగా రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రికి ఫిర్యాదు చేసారు. వారి ఫిర్యాదు మేరకు మంత్రి ఆదేశాల



రాహుకేతు పూజలు నిర్వహించుకుంటున్న భక్తులు(ఇన్‌సెట్‌లో సస్పెషన్‌కు గురైన శ్రీనాథ్)

మేరక ఆలయ ఇఓ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ ఈ నెల 2న ఇఓ సిసి కెమెరాలలో దాగిన సమాచారాన్ని పరిశీలించారు. వేదపండితుని శనివారం విచారించి రికార్డు చేసారు. వేదపండితుడు మైక్ అనౌన్స్ మెంట్ ద్వారా ప్రతి భక్తుడు రూ.పూజలు జరుపుకొని రూ.500లు ఇవ్వాలని చెప్పినట్లు గుర్తించారు.కానీ సుజాతరామకృష్ణనన్ రూ.100 లు ఇవ్వగా రాహుకేతుదోష నివారణ పూజలు చేసిన పసుపు కుంకుమ తీసుకొని వారి తలపై గట్టిగానొక్కిపెట్టి అవమానించినట్లు ఫిర్యాదు చేసారు. బలవంతపు వసూళ్ళు నిషిద్ధమని ఆదేశాలున్నా వేదపండితుని ప్రవర్తన తో ఆలయానికి చెడ్డ పేరు వచ్చే ప్రమాదం ఉందని అభిప్రాయపడ్డారు. భక్తుల మనోభావాలకు దెబ్బతీసే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. వేదపండితుడు పేర్రాజు రెగ్యూలర్ ఉద్యోగిగా ఉంటూ నెలకు సుమారు రూ.75వేలు జీతం తీసుకుంటూ అక్రమ సంపాదనకు పాల్పడినందుకు వేదపండితుని తాత్కాలికంగా విధుల నుంచి తొలగిస్తూ 21 రోజుల లోపల వివరణ ఇవ్వాలని నోటీసు జారి చేసారు.

**పిఆర్‌ఓగా పని చేస్తున్న భజంత్రి సస్పెన్షన్:** కాగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో భజంత్రిగా పని చేయాల్సిన యస్.శ్రీనాథ్ పిఆర్‌ఓగా వ్యవహారిస్తూ ఈ నెల 1న రాహుకాల సమయంలో ప్రోటోకాల్ ద్వారా వచ్చిన భక్తులను స్వామి అమ్మవార్లను తీసుకెళ్ళు సమయంలో సామాన్యభక్తులకు అంతరాయం కల్గించుటకు ధనమును భక్తుల నుంచి వసూలు చేయుటక సంబంధించి దేవాదాయశాఖ మంత్రికి రాతమూలకంగా హైదరాబాదుకు చెందిన సుజాత రామకృష్ణన్ ఫిర్యాదు చేసారు. ఇతనిపై కూడా ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ సమగ్ర విచారణ జరిపారు. నిబంధనలకు లోబడి విచారించారు. సిసి కెమెరాలను పరిశీలించారు. ఇతను 21 మందిని ప్రోటోకాల్ భక్తులతో పాటు తీసుకెళ్ళి శ్రీఘ్ర దర్శనం పేరుతో రాహుకేతుదోష నివారణ పూజలు చేయించుకొను భక్తులు ఒక్కొక్కరి నుంచి రూ.1,000 వసూలు చేసినట్లు సిసి కెమెరాల్లో గుర్తించినట్లు సస్పెన్ష్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.ఇది దేవస్థానం కీర్తి ప్రతిష్టలకు ఆధ్యాత్మిక చింతనకు భంగం కల్గినట్లు గుర్తించారు.దాంతో శ్రీనాథ్‌ను సస్పెన్షన్ చేసారు. 21 రోజుల లోపల వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అయితే ఇఓ చంద్రశేఖర్ ఆజాద్ స్వల్ప కాల వ్యవధిలో ఇప్పటికే ముగ్గురిపై చర్యలు తీసుకున్నారు. ఆలయం పవిత్రతకు భంగం కల్గిస్తూ ప్రజల్లో ఈ దేవాలయంపై వ్యతిరేక భావం కల్గటానికి కారణమౌతున్న వారిపై చర్యలు తీసుకుంటున్నారు. దాంతో ఉద్యోగులు, అర్చకులు, వేదపండితుల గుండెల్లో రైళ్ళు పరుగులు పెడుతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో ఎవరి మీద చర్యలు ఉంటాయో అని భయభ్రాంతులౌతున్నారు.ఇఓ ఎప్పుడు ఎక్కడ ఎలా పరిశీలిస్తారో అని భయం గుప్పిట్లో గడ గడ లాడుతున్నారు.

# మూలవిరాట్‌ను వదిలేసి ఉత్సవ విగ్రహాలకు అభిషేకాలా?

### నియోజకవర్గ స్థాయి నేతలపై విరుచుకుపడ్డ కార్యకర్తలు

### నియోజకవర్గ కన్వీనర్‌ని తొలగించాలని డిమాండ్

### నందంపూడిలో టిడిపి శ్రేణుల అత్యవసర సమావేశం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, అక్టోబరు 6, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ళుగా ప్రయాసలు కోర్చి పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న కార్యకర్తలను నియోజకవర్గ స్థాయి నాయకులు ఏ మాత్రం పట్టించుకోవడం లేదని, మూలవిరాట్‌ను వదిలేసి ఉత్స వ విగ్రహాలకు అభిషేకాలు చేసు _న్నట్లుగా ఉందని అంబాజీపేట మండల టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని నందంపూడి గ్రామానికి చెందిన టిడిపి నాయకుడి వ్యవసాయ క్షేత్రంలో టిడిపి గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు అత్యవసర సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గత నెల 28న పి.గన్నవరంలో జరిగిన నియోజకవర్గ స్థాయి టిడిపి సమావేశంలో అంబాజీపేట మండల టిడిపి ప్రధాన కార్యదర్శి గూడాల ఫనిపై నియోజకవర్గ టిడిపి కన్వీనర్ నామన రాంబాబు ఆగ్రహం వ్యక్తం చేసి, పార్టీలో ఉంటే ఉండు, లేకుంటే బయటికి పో.. అని తీవ్రంగా దూషించడంపై టిడిపి శ్రేణులు ఆగ్రహం వ్యక్_ం చేశారు. సుమారు దశాబ్ద కాలం పాటు పార్టీ



మండల శాఖ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్న గూడాల ఫణి సమర్థవంతమైన నాయకుడని, పార్టీలో అన్ని వర్గాలకు చేరువై పార్టీ అధిష్టానం ఆదేశించిన కార్యక్రమాలను పార్టీ శ్రేణుల సహకారంతో పూర్తి చేయడంలో ముందుండేవారన్నారు. వ్యక్తిగత ప్రాబల్యానికి అవకాశం ఇవ్వకుండా పార్టీ అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తు_న్న ఫణిని వ్యక్తిగతంగా దూషించడం నామన రాంబాబుకు సమర్థనీయం కాదన్నారు. పొరుగు నియోజకవర్గం నుండి వచ్చిన నామన రాంబాబు పి.గన్నవరం నియోజకవర్గంపై పెత్తనం చెలాయించడం ఎంత మా త్రం కుదరదని ఆగ్రహం వ్యక్తం చేశారు. నామన రాంబాబు గూడాల ఫణి పట్ల ప్రవర్తించిన తీరుకు నిరసనగా ఆయన్ని నియోజకవర్గ కన్వీనర్ పదవి నుండి తొలగించాల్సిందేనంటూ కార్యకర్తలు ఏకగ్రీవంగా తీర్మానించారు. దీనిపై టిడిపి జాతీయ అధ్యక్షులు, ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్తా_మన్నారు. పార్టీ నాయకులు, అధిష్టా_నం పట్ల నాలుగున్నరేళ్ల తర్వాత రావాల్సిన వ్యతిరేకత నాలుగున్న నెలలకే రావడం దురదృష్టకరన్నారు. పార్టీ కార్యకర్తలకు ఏమాత్రం గుర్తింపు, గౌరవం లేదని, ముఖ్యంగా మహిళా కార్యకర్తలకు ఎటువంటి విలువ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్డీఏ కూటమి పొత్తులో భాగంగా పి.గన్నవరంలో జనసేన పార్టీకి చెందిన అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందడంతో గ్రామస్థాయి టిడిపి శ్రేణులను కనీసం పట్టించుకోవడం లేదన్నారు. గ్రామస్థాయి టిడిపి నాయకులను, కార్యకర్తలను ఎమ్మెల్యేకు పరిచయం చేయాలనే ఆలోచన నియోజకవర్గం టిడిపి నాయకులకు లేకపోవడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత టిడిపి శ్రేణులు ఏ ప్రభుత్వ కార్యాలయానికి వెళ్లినా కుర్చీవేసి టీ అందిస్తారని పార్టీ అధిష్టానం ఎన్నికల సమయంలో ఊదరగొట్టిందని, కనీసం టిడిపి కార్యకర్తగానైనా గౌరవించడం లేదని అధిష్టానంపై విరుచుకుపడ్డారు. గత వైసిపి ప్రభుత్వంలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ఊరువాడా తిరిగి వైసిపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేశామన్నారు. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలల అయ్యిందన్నారు. త్వరలో ఇదేం కర్మ టిడిపి కార్యకర్తకు అనే కార్యక్రమాన్ని చేపట్టే రోజు వస్తుందన్నారు. ఎన్నికలకు ముందు కార్యకర్తలే పార్టీకి బలమని ప్రతీ నాయకుడు గొంతెత్తి చాటేవారని, అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను దిగుబండలుగా భావిస్తున్నారని, విమర్శించారు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ పదవులు కావాలని ఎవరూ ప్రాకులాడటం లేదని, కనీసం మర్యాద, గుర్తింపు కోసం పార్టీలో పని చేస్తున్నామన్నారు. మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణిపై నియోజకవర్గ కన్వీనర్ నామన రాంబాబు చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని, లేకుంటే పార్టీ సభ్యత్వాలను చేయబోమని భీష్మించారు. మండలంలోని 16 గ్రామాల నుండి గ్రామ కమిటీ, అధ్యక్ష కార్యదర్శులు, కమిటీ సభ్యులతో పాటు మండల స్థాయిలో వివిధ పదవులలో ఉన్న సుమారు 200 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గూడాల ఫణి, పళ్ళ శ్రీనివాసరావు, పబి ్బనీడి రాంబాబు, మట్టపర్తి భారతి, యాగన రాము, యనమదల సాయిబాబు, యనమదల రాజబాబు, పితాని కేశవ, కత్తుల బాబులు, నాగవరపు అన్నవరం, అరిగెల నాని, కడలికొండ తదితరులు పాల్గొన్నారు.



## పూరిల్లు దగ్ధం

## 4 లక్షలు ఆస్తినష్టం

**కోవూరు (నెల్లూరు) అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కోవూరు మండలం జమ్మిపాళెం గ్రామంలో ఆదివారం సాయింత్రం గ్యాస్ లీకై ఓపూరిల్లు పూర్తిగా అగ్నికి ఆహుతైన సంఘటన చోటు చేసుకుంది. ఈగ్రామానికి కుండాబత్తిన లక్ష్మమ్మ తన ముగ్గురు కుమార్తెలతో ఆపూరింట్లో నివాసం ఉంటుంది.ఆదివారం సాయింత్రం స్టౌవు వెలిగించే సమయంలో గ్యాస్ లీక్ కావడంతో మంటలు చలరేగాయి.ఆమె ముగ్గురు కుమార్తెలతో బయటపడింది.ఈ సంఘటనలో బీరువాలో ఉన్న 7 సవర్ల బంగారు నగలు,40 వేలు నగదు, ఇతర వస్తువులు పూర్తిగా అగ్నికి ఆహుతి అయ్యాయి.సమాచారం తెలుసుకున్న ఫైరిం జన్ సంఘటనా స్థలానికి చేరుకొని చుట్టుపక్కల మంటలు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. బాధిత కుటుంబాన్ని అధికారులు ప్రజాప్రతినిధులు ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## కండలేరులో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారుని గల్లంతు

**రాపూరు (నెల్లూరు) అక్టోబర్ 6, ప్రభాతవార్త :** కండలేరు జళాశయంలో చేపల వేటకు వెళ్లి మత్స్య కారుడు గల్లంతైన సంఘటన ఆదివారం రాపూరు మండలంలోని ఓబులాయపల్లి గ్రామంలో జరిగింది. ఓబులాయపల్లి గ్రామానికి చెందిన పంతగిరి చెంచయ్య(27)అనే గిరుజనుడుగ్రామానికి సమీపంలోని కండలేరు జళాశయంలో చేపలను వేటాడేందుకు తెప్పపై వెళ్ళాడు. తిరిగి ఒడ్డుకు వచ్చేక్రమంలో తెప్ప ఒక్క సారిగా తిరగబడి పడిపోవడంతో తెప్పలో వున్న చెంచయ్య నీటిలో పడిపోయారు. దీంతో దూరం నుండి గమనించిన సహచరులు ఒక్క సారిగా అక్కడికి చేరుకోని జళాశయంలో చెంచయ్య కోసం గాలిస్తున్నారు.చీకటి పడిపోవడంతో చెంచయ్య జాడ తెలియ రాలేదు.గల్లంతైన చెంచయ్యకు బార్య, ఇద్దరు పిల్లలు వున్నట్లు స్థానికులు తెలిపారు.

# పట్టభద్ర ఓటర్లుగా నమోదు కండి

### ఓటర్ల నమోదుకు ఎన్జీఓస్ సదుపాయ కేంద్రాన్ని ఉపయోగించుకోండి : ఎన్జీవోస్ నేత విద్యాసాగర్

**విజయవాడ,అక్టోబరు 6,ప్రభాతవార్త ప్రతినిధి :** కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజక వర్గాల ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిన నేపథ్యంలో పట్టభద్రులైన ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షన ర్లు ప్రతి ఒక్కరు పట్టభద్ధ ఓటర్లుగా నమోదు కార్యక్రమంలో పాల్గొని ఓటర్లుగా నమోదు గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎప్పుడూ లేని విధంగా ఏ రకమైతే ఓటు హక్కును వినియోగించుకున్నామో,మార్చి ఏప్రిల్‌లో జరుగబోయే కృష్ణ,గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికల్లో కూడ అదే స్పూర్తిని ప్రదర్శించాలని జిల్లా ఎన్జీఓ సంఘ అధ్యక్షులు ఏ విద్యాసాగర్ పిలుపునిచ్చారు.స్థానిక గాంధీనగర్ లోని ఎన్జీవో హోంలో జరిగిన ఎన్జీఓ కార్యవర్గ సభ్యులు ప్రతినిథుల సమావేశంలో విద్యాసాగర్ ముఖ్య అతిథిగా మాట్లాడుతూ ఉద్యోగులే కాదు





ఎన్జీవోస్ సమావేశంలో మాట్లాడుతున్న విద్యాసాగర్

వారి కుటుంబసభ్యులు కూడ పట్టభద్రులుగా ఉన్నారని అందువలన కుటుంబ సభ్యులను కుడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యులను చేసి ఓటర్లుగా నమోదయ్యేలా చూసి ప్రజాస్వామ్య స్పూర్తిని ప్రదర్శించాలని కోరారు.

సమావేశంలో జిల్లా ఎన్జీఓ సంఘ కార్యదర్శి డి.సత్యన్నా రాయణరెడ్డి, జిల్లా నాయకులు పి.రమేష్, సతీష్, ఎం.రాజబాబు,బివి రమణ,డి.విశ్వనాథ్, బి.నాగా ర్జున, విజయవాడ నగర శాఖ ఎన్జీఓ సంఘా ధ్యక్షుడు సివిఆర్ ప్రసాద్,కార్యదర్శి నజరుద్దీన్, నగర శాఖనాయకులు పి.రాజశేఖర్, ప్రసాద్,శ్రీని వాస్ మధుసూధన్,శివశంకర్, రామాంజనే యులు, మహిళా నాయకులు శివలీల, విజయశ్రీ, వివిధ డిపార్ట్‌మెంట్ నుండి వచ్చినఎన్జీఓ నాయకులు పాల్గొన్నారు.

# ఆదివారం దుర్గమ్మవారిని దర్శించుకున్న 60వేలమంది భక్తులు





**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** దసరా ఉత్స వాల్లో దుర్గమ్మ వారిని ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు 60 వేల 346 మంది భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. ఇక ఆదివారం సాయంత్రం 6 గంటల వరకు రు,11,44,880ల ఆదాయం లభించిందని ఇఓ తెలిపారు.

**మూడు రోజుల ఆదాయం రు.1కోటి 29 లక్షలు:** దసరా ఉత్స వాలు మొదలైన గురువారం, శుక్రవారం, శనివారం మూడు రోజుల్లో దుర్గమ్మ వారిని దర్శించుకున్న భక్తులు కొనుగోలుచేసిన టికెట్ల ద్వారా రు.1,29,262,46ల ఆదాయం లభించినట్లు ఇఓ కెఎస్ రామారావు తెలిపారు.

**టికెట్ల ద్వారా శనివారం రు.54లక్షల 25వేల ఆదాయం:** దుర్గమ్మను దర్శించుకున్న భక్తులు కొనుగోలుచేసిన పలురకాల టికెట్ల ద్వారా శనివారం నాడు రు.54,25,407ల ఆదాయం లభించిందని ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. లడ్డూ ప్రసాదం, పులిహోర ప్రసాదం, ఇతర ప్రసాదాల టికెట్లు, దర్శనం టికెట్లు, కేశఖండనశాల టికెట్లు కుంకుమపూజ, శ్రీచక్రనవణార్చన పూజ, చండీహోమం, తదితరపూజల టికెట్ల ను భక్తులు కొనుగోలు చేయడం ద్వారా ఈ ఆదాయం లభించిందన్నారు.

## నేడు శ్రీ మహాచండీ దేవిగా దుర్గమ్మ

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త:** అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయకి దుర్గమ్మవారు లోకాలను రక్షించే క్రమంలో అవతరించిన శ్రీ మహాచండీ దేవి గా సోమవారు భక్తులను అనుగ్రహిస్తుంది.

సోమవారం దసరా ఉత్స వాల్లో ఐదవ రోజు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిచ్చే దుర్గమ్మవారిని దర్శించుకుంటే శత్రుభాదలు నివారించేలా శ్రీ అమ్మవారు అనుగ్రహిస్తారని ఐతిహ్యాం.



## శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ అభయ ప్రదానం

**ఇంద్రకీలాద్రి, అక్టోబర్ 6, ప్రభాతవార్త :** దసరా ఉత్స వాల్లో దుర్గమ్మవారిని భక్తులకు సంతృప్తికరం గా దర్శనం చేసుకుంటున్నారని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా జి సృజన వెల్లడించారు. ఆదివారం శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా దర్శనమిస్తున్న దుర్గమ్మవారిని దర్శించున్న కలెక్టర్ క్యూలైన్లను సమగ్రంగా పరిశీలించి, క్యూలైన్లలో వున్న వారికి అవసరమైన సహాయం అందించేందుకు ఏర్పాటు చేసిన వ్యవస్థలను పరిశీలించారు.

7-10Pg5.qxd:7-10Pg5.qxd 1/1/02 7:15 AM Page 1



# గాజా మసీదుపై భారీగా ఇజ్రాయెల్ దాడులు

## 24 మంది మృతి



**జెరూసలేం, అక్టోబరు 6:** హెజ్బుల్లా అంతమే లక్ష్యంగా లెబనాన్‌లో ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులు చేస్తున్నాయి. మరోవైపు ఆదివారం తెల్లవారుజామున సెంట్రల్ గాజాలో ఓ మసీదుపై ఇజ్రాయెల్ చేసిన దాడిలో 24 మంది మరణించినట్లుగా పాలస్తీనా వైద్య అధికారులు తెలిపారు. మృతులంతా పురుషులేనని వెల్లడించారు. కాగా డెయిర్ అల్-బలాహ్ పట్టణంలోని అల్-అక్సా అమరవీరుల ఆస్పత్రికి సమీపంలో ఉన్న ఈ మసీదులో నిరాశ్రయులైన ప్రజలు ఉంటున్నారు. ఆదివారం ఉదయం మసీదుపై ఇజ్రాయెల్ వైమానిక దాడి చేయడంతో 24 మందిపౌరులు ప్రాణాలు కోల్పోయారు. అయితే, ఈ దాడిపై ఇజ్రాయెల్ ఎటువంటి ప్రకటనా చేయలేదు. ఉత్తర లెబనాన్‌లోని శరణార్థి శిబిరంపై ఇజ్రాయెల్ జరిపిన వైమానిక దాడుల్లో హమాస్ అధికారి, అతడి కుటుంబ సభ్యులు మరణించారని హమాస్ శనివారం వెల్లడించింది. పాలస్తీనా ఆరోగ్యమంత్రిత్వశాఖ తెలిపిన వివరాల ప్రకారం 2023 అక్టోబరు 7న ఇజ్రాయెల్‌లో సంగీత కార్యక్రమంపై హమాస్ దాడితో మొదలైన ఈ యుద్ధంలో ఇప్పటి వరకు గాజాలో దాదాపు 42,000 మంది మరణించారు.

యుద్ధం ప్రారంభం నుంచీ హమాస్‌కు ఇరాన్ మద్దతిస్తూ వస్తోంది. కానీ ఇటీవల హెజ్‌బొల్లా కీలక నేతలను హతమార్చడంతోపాటు తమ భూభాగంలో కొంతమంది నేతలను ఇజ్రాయెల్ చంపడంతో స్వయంగా క్షిపణులను ప్రయోగించింది. దీంతో ఒక్కసారిగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. దాదాపు 200 క్షిపణులతో తమపై దాడి చేసిన ఇరాన్‌పై భీకరస్థాయిలో విరుచుకుపడతామని శుక్రవారం ఇజ్రాయెల్ సైన్యం (ఐడిఎఫ్) ప్రకటించింది. రానున్న ఏడు రోజుల్లో ఈ దాడి జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం వ్యూహారచన జరుగుతోందని ఐడిఎఫ్ వర్గాలు తెలిపాయి.

### ఆయుధ విక్రయాలు నిలిపివేస్తాం : ఫ్రాన్స్



**టెల్‌అవీవ్, అక్టోబరు 6:** ఇజ్రాయెల్-హమాస్‌ల మధ్య యుద్ధంలో వేలాది మంది ప్రజలు ప్రాణాలు కోల్పోగా.. అనేకమంది నిరాశ్రయులై వలస వెళ్లారు. ఈ నేపథ్యంలో ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను నిలిపివేయాలని ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన్ పిలుపునిచ్చారు. అయితే ఈ నిర్ణయాన్ని ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఖండించారు. ఫ్రాన్స్ అధినేత తీరుపై తీవ్రంగా ధ్వజమెత్తారు. 'రాజకీయ పరిష్కారమే కీలకమని నేను భావిస్తున్నాను. ఇజ్రాయెల్‌కు ఆయుధ విక్రయాలను ఆపేస్తున్నాం. కాల్పుల విరమణ పిలుపును పట్టించుకోవడం లేదు. ఇది ఇజ్రాయెల్ పొరపాటు.. దాని భద్రతపై కూడా ప్రభావం చూపుతుందనుకుంటున్నా. యుద్ధం విద్వేషాలకు దారి తీసింది. లెబనాన్ మరో గాజాలా మారకూడదు' అని మెక్రాన్ వ్యాఖ్యానించారు. అదేవిధంగా లెబనాన్‌లోని సరిహద్దుల్లో దళాలను పంపాలన్న నెతన్యాహు నిర్ణయాన్ని ఆయన తప్పుపట్టారు.

ఈ పరిణామాలపై నెతన్యాహు మండిపడ్డారు. 'ఇరాన్ నేతృత్వంలోని అరాచక శక్తులతో ఇజ్రాయెల్ పోరాడుతున్నందున ప్రపంచం ఇజ్రాయెల్ వైపు నిలవాలి. కానీ, ఫ్రాన్స్ అధ్యక్షుడు మెక్రాన సహా ఇతర పాశ్చాత్య నాయకులు ఇజ్రాయెల్‌కు ఆయుధ సరఫరాపై ఆంక్షలు విధించడం సిగ్గుచేటు. ఇరాన్ హెజ్‌బొల్లా, హమాస్, హూతీపై ఆయుధ నిషేధం విధిస్తుందా? అక్టోంబరు 7 నాటి దాడుల్లో వేలమంది ఇజ్రాయెలీలు మరణించారు. అక్టోబరు 7నాటి దాడి కంటే పెద్ద మారణకాండను ఉత్తర సరిహద్దుల్లో హెజ్‌బొల్లా ప్లాన్ చేసింది. ఈ పాశ్చాత్య దేశాలు మద్దతుగా నిలిచినా.. లేకున్నా ఇజ్రాయెల్ ఈ యుద్ధం గెలిచే వరకు పోరాడుతుంది' అని నెతన్యాహు ఓ విడియోలో పేర్కొన్నారు.

**ఏడు యుద్ధరంగాల్లో పోరాటం**

తమ దేశం ప్రస్తుతం ఏడు యుద్ధరంగాల్లో పోరాడుతోందని నెతన్యాహు తెలిపారు. 'ఇజ్రాయెల్ ప్రస్తుతం ఏడు చోట్ల శత్రువులకు వ్యతిరేకంగా పోరాడు తోంది. గాజాలో హమాస్‌తోపాటు లెబనాన్‌లోని హెజ్‌బొల్లా, యెమన్‌లోని హుతీలు, వెస్ట్ బ్యాంకులోని ఉగ్రమూకలు, ఇరాక్, సిరియాలోని మిలీషియాలు, ఇరాన్ నుంచి తనను తాను రక్షించుకుంటోంది' అని చెప్పారు.



## ఐదురోజుల పర్యటనకు భారత్‌కు చేరుకున్న మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు ఆదివారం న్యూఢిల్లీ చేరుకున్నారు. సతీమణి షాజిదా మొహమ్మద్‌తో కలిసి ఢిల్లీ విమానాశ్రయంలో దిగారు. ఐదు రోజుల పర్యటనలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానిమంత్రి నరేంద్రమోడీతోపాటు ఇతర సీనియర్ ఉన్నతాధికారులతో భేటీ కానున్నారు. మాల్దీవుల అధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత ద్వైపాక్షిక చర్చల కోసం ఆయన భారత్‌లో పర్యటించడం ఇదే తొలిసారి.

## జార్ఖండ్ మాజీ సిఎం చంపయ్ సోరెన్‌కు అస్వస్థత



**రాంచీ, అక్టోబరు 6:** జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి చంపాయ్ సోరెన్ అస్వస్థతకు గురయ్యారు. దాంతో కుటుంబ సభ్యులు ఆయనను ఆస్పత్రిలో చేర్చారు. సోరెన్‌కు రక్తంలో చక్కెర స్థాయిలు తగ్గడంతో జంషెడ్‌పూర్‌లోని టాటా మెయిన్ హాస్పిటల్‌లో చేర్చారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని ఆస్పత్రి జిఎం డాక్టర్ సుధీర్‌రాయ్ తెలిపారు. కాగా, ఆస్పత్రిలో చేరిన కారణంగా 'మాంఝి పరగణ మహాసమ్మేళన్'కు నేరుగా వెళ్లలేనని, విడియో కాన్ఫరెన్స్ ద్వారా హాజరవుతానని తన అధికారిక 'ఎక్స్' ఖాతాలో చంపాయ్ సోరెన్ పేర్కొన్నారు. జెఎంఎం చీఫ్, అప్పటి సిఎం హేమంత్ సోరెన్‌ను మనీలాండరింగ్ కేసులో ఇడి అరెస్టు చేయడంతో ఫిబ్రవరి 2న ఆయన జార్ఖండ్ ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఐదు నెలల తర్వాత హేమంత్ సోరెన్ బెయిలుపై విడుదల కావడంతో చంపాయ్‌తో సిఎం పదవికి రాజీనామా చేయించారు. ఈ పరిణామాలతో అసంతృప్తి చెందిన చంపాయ్ సోరెన్ గత ఆగస్టు 30న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్, అసోం సిఎం హిమంత బిశ్వశర్మ, జార్ఖండ్ బిజెపి అధ్యక్షుడు బాబూలాల్ మరాండీ సమక్షంలో బిజెపిలో చేరారు. 67 యేళ్ల గిరిజన నేత అయిన చంపాయ్ సోరెన్‌కు 'జార్ఖండ్ టైగర్'గా పేరుంది. 1990లో జార్ఖండ్ ప్రత్యేక రాష్ట్రం కోసం ఆయన పోరాటం చేశారు.

# భోపాల్‌లో రూ.1800 కోట్ల డ్రగ్స్ పట్టివేత





**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** మధ్యప్రదేశ్‌లో భారీగా డ్రగ్స్ పట్టుకున్నారు. రాజధాని నగరం భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో రూ.1800 కోటలకుపైగా విలువైన మాదకద్రవ్యాలను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. ఇద్దరు నిందితులను అరెస్టుచేసారు. ఈ విషయాన్ని గుజరాత్ హోం శాఖ సహాయక మంత్రి హర్షసంఘవి వెల్లడించారు. భోపాల్ సమీపంలోని ఒక ఫ్యాక్టరీలో మాదకద్రవ్యాలు తయారుచేస్తున్నట్లు అధికారులకు సమాచారం అందింది. దీనితో గుజరాత్ ఎటిఎస్ ఢిల్లీకిచెందిన ఎన్‌సిబి సంయుక్తంగా ప్రత్యేక ఆపరేషన్‌ను నిర్వహించాయి. ఎండిఎం డ్రగ్స్‌ను అధికారులు స్వాధీనంచేసుకున్నారు. వీటివిలువ సుమారు రూ.1800 కోట్లకుపైగా ఉంటుందని అంచనా. ఫ్యాక్టరీలో మరింత ముడి సరుకును స్వాధీనంచేసుకున్నారు. దీంతోపాటు ఇద్దరు నిందితులను అరెస్టుచేసినట్లు సహాయక మంత్రి హర్షసంఘవి ఎక్స్‌వేదికగా తెలిపారు. ఎటిఎస్, ఎన్సీబి సంయుక్తంగా చేపట్టిన ఈ ఆపరేషన్ విజయవంతమైంది. ఆరోగ్యకర సమాజం కోసం అధికారులు ఎంతోశ్రమిస్తున్నారు. భారత్‌ను సురక్షితంగా ఉంచేందుకు నిర్విరామంగా శ్రమిస్తామని అన్నారు. ఈభారీ రాకెట్ బగ్రోడా ఇండస్ట్రియల్ ఏరియాలో నడుస్తోంది. మెఫెడ్రోన్ డ్రగ్స్‌ను భారీ మొత్తంలో గుర్తించడంతో అధికారులు విస్తుపోయారు. 2500 చదరపు అడుగుల ఫ్యాక్టరీ షెడ్‌లో నడుస్తోంది. నంబరు ప్లేట్లు లేకుండా గుజరాత్ ఎటిఎస్ అధికారులు ఆప్రాంతంలో దాడులు నిర్వహించారు. ఎన్సీబీ కూడా వీరికి సహకరించింది. ఇద్దరు వ్యక్తులు కీలకఅనుమానితులను అరెస్టుచేసారు. సన్యాల్‌ప్రకాష్ బానే అంతకు ముందు 2017లో కూడా అరెస్టు అయ్యాడు. ముంబయిలోని అంబోలిలో అరెస్టు అయిన అతడు ఐదేళ్లపాటు జైలులో ఉన్నతర్వాత అమిత్‌చతుర్వేదిఆధ్వర్యంలో ఒక టీమ్‌ను ఏర్పాటుచేసి అక్రమ డ్రగ్ ఉత్పత్తి కేంద్రం నడిపిస్తున్నాడు. ఆరేడునెలల క్రితమే వీరిద్దరూ బగ్రోడాలో ఒకపారిశ్రామిక షెడ్డును లీజుకు తీసుకున్నారు. ముడిసురుకులు, యంత్రసామగ్రి అన్నింటినీ సమకూర్చుకున్న తర్వాత ఉత్పత్తిని ముమ్మరం చేసారు. రోజుకు 25కిలోల ఎండిని ఫ్యాక్టరీ ఉత్పత్తిచేస్తోంది. ఆతర్వాత రానురాను ఇల్లీగల్‌డ్రగ్స్‌కు ఈ ఫ్యాక్టరీని హబ్‌గా మార్చేసారు.

స్వాధీనం చేసుకున్నయంత్రాల్లో గ్రైండర్లు, మోటార్లు, గ్లాస్‌ఫాస్కోలు, హీటర్లు ఇతర సామగ్రిని మొత్తం సీల్‌చేసారు. ఇతర ప్రాంతాలకు సరఫరాచేసే సామర్థ్యంతో ఈ ఫ్యాక్టరీని నడుపుతున్నారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని ఎంతకాలంనుంచి ఈ డ్రగ్ ఉత్పత్తిలో కొనసాగుతున్నారన్న అంశంపై ఇపుడు ఆరా తీస్తున్నారు. వారి ఆర్థిక లావాదేవీలపైనా నజర్ పెట్టారు.

## డబులింజన్ సర్కార్లలో అన్నీ వైఫల్యాలే

### జనతాకీ అదాలత్‌లో అరవింద్‌కేజ్రీవాల్



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు దేశంలోని 22 ఎన్డీయే పాలిత రాష్ట్రాల్లో ప్రజలకు ఉచితవిద్యుత్ హామీని అమలుచేస్తే తాను బిజెపి తరపున ప్రచారంచేస్తానని, ప్రధాని నరేంద్రమోడీ అందుకు సిద్ధమేనా అని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ సవాల్ విసిరారు. ఆదివారం ఢిల్లీలోజరిగిన జనతాకీ అదాలత్‌పేరిట ఏర్పాటుచేసిన బహిరంగసభలో ఆయన ప్రసంగించారు. బిజెపి డబుల్ ఇంజిన్ సర్కార్లు అంతటా విఫలం అయ్యాయని, హర్యానా, జమ్ముకాశ్మీర్‌లలో ఆపార్టీకి ఓటమి ఖాయమని అన్నారు. ఎన్నికలు జరిగిన రెండు రాష్ట్రాల్లో ఎగ్జిట్‌పోల్స్ బిజెపి ఎన్డీయే ఓటమి ఖాయం అనితేల్చేసాయన్నారు. డబులింజిన్ ప్రభుత్వాలు అంటే ద్రవ్యోల్బణం, అవినీతి, నిరుద్యోగమేనంటూ మండిపడ్డారు.

బిజెపి ప్రజా వ్యతిరేకం అని తేల్చేసిన కేజ్రీవాల్ బస్ మార్షల్స్ డేటా ఎంట్రీ ఆపరేటర్లను తొలగించడంతోపాటు ఢిల్లీలో హోంగార్డుల వేతనాలను నిలిపివేసిం దన్నారు. దేశరాజధానిలో ప్రజాస్వామ్యంలేదని అక్కడ ఎల్జీ రాజ్యం నడుస్తోందని ధ్వజమెత్తారు.



## కడుపులో రెండుకిలోల తలవెంట్రుకలు శస్త్రచికిత్సచేసి తొలగించిన వైద్యులు

**బరేలి, అక్టోబరు 6:** కడుపునొప్పితో బాధపడుతూ ఆసుపత్రికి వెళ్లిన 31 ఏళ్ల మహిళను పరీక్షించిన వైద్యులు విస్తుపోయారు. ఆమె పొట్టలో ఏకంగా రెండుకిలోల తలవెంట్రుకలు కనిపించాయి. ఆపై శస్త్రచికిత్స చేసి తొలగించారు. ఉత్తరప్రదేశ్‌లోని బరేలిలో ఈ సంఘటన జరిగింది. బాధిత మహిళ అరుదైన వ్యాధితో బాధపడుతూ గత 15 ఏళ్లుగా వెంట్రుకలు తింటున్నట్లు గుర్తించారు. చాలాకాలంగా కడుపునొప్పితో బాధపడుతున్న ఆమెట్రైకోలోటోమేనియా అనే అరుదైన రుగ్మతతో బాధపడుతున్నట్లు వైద్యులునిర్ధారించారు. ఈసమస్యతో బాధపడేవారిలో జుత్తు తినాలనే కోరిక బలంగా ఉంటుంది. బరేలిలో ఇలాంటి ఘటన వెలుగుచూడటం గత 25 ఏళ్లలో ఇదే తొలిసారి అని వైద్యులు తెలిపారు. మహిళకు 16 ఏళ్లు ఉన్నప్పటినుంచే ఈ సమస్యతో బాధపడుతున్నట్లు వైద్యులు తెలిపారు. అప్పటినుంచి వెంట్రులకు తింటుండటంతో అవన్నీ కడుపులో పేరుకుపోయి పెద్ద బంతిలా తయారయ్యాయి. ఇవిపేగులు ఇతర అవయవాల పనితీరును దెబ్బతీసింది. పలుమార్లు ఆసుపత్రుల్లో చూపించుకున్నప్పటికీ ఫలితంలేకుండా పోయింది. గత సెప్టెంబరు 22న మరోమారు తీవ్రమైన కడుపునొప్పితో బాధపడుతూ బరేలిలోని మహారాణాప్రతాప్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. అక్కడ ఆమెకు పలుపరీక్షలు నిర్వహించారు. చివరికి ఆమె కడుపులో తలవెంట్రుకలు ఉండటం గుర్తించి శస్త్రచికిత్స చేసి తొలగించారు. ప్రస్తుతం ఆమెను ఆసుపత్రినుంచి డిశ్చార్జిచేసామని ఆమెకు సైకలాజికల్ కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నట్లు వైద్యులు తెలిపారు.

# ట్రంప్ ప్రచారసభలో ఎలాన్ మస్క్ ప్రత్యక్షం



**పెన్సిల్వేనియా, అక్టోబరు 6:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు వచ్చేనెలలో జరగనున్నాయి. గత జులైలో పెన్సిల్వేనియా ప్రచారసభలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్‌పై కాల్పులు జరిగిన విషయం తెలిసిందే. తాజాగా ఆయన అదే ప్రాంతంలో మరో ప్రచారసభ నిర్వహించారు. ఈ సభకు ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ హాజరయ్యారు. కాల్పుల సమయంలో మృతి చెందిన వ్యక్తికి ట్రంప్ సంతాపం తెలిపారు. మా ఉద్యమాన్ని ఎవ్వరూ ఆపలేరు. ఆస్ఫూర్తిని విచ్ఛిన్నం చేయలేరు. అని నిందితుడి ఉద్దేశిస్తూ ట్రంప్ తన ప్రసంగం కొనసాగించారు. ట్రంప్‌కు మద్దతుగా హాజరైనవారంతా టోపీలు ధరించారు. ఎలాన్‌మస్క్ అమెరికా ఎన్నికల్లో డొనాల్డ్‌ట్రంప్‌కు మద్దతిస్తున్న విషయం తెలిసిందే. ట్రంప్‌ప్రచార కార్యక్రమాల్లో ఆయన పాల్గొనడం ఇదే తొలిసారి. అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలంటే ట్రంప్ తప్పక గెలవాలి. ఈ ఎన్నికలు అత్యంత ముఖ్యమైనవి. ఆయన విజయం సాధించకపోతే డెమొక్రాట్లు చట్టవిరుద్ధమైన చర్యలను అమలుచేస్తారు. ఫలితంగా స్వింగ్‌స్టేట్స్ కనుమరుగయిపోతాయని కాలిఫోర్నియాలోలాగనే అమెరికాలో కూడా ఒకే పార్టీరాజ్యమేలుతుందని మస్క్ విమర్శలు గుప్పించారు. ఈ ఏడాది జులైలో అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్‌ట్రంప్ పెన్సిల్వేనియాలోని బట్లర్‌లో ప్రచార సభ నిర్వహించారు. ఆ సమయంలో థామస్ మాథ్యూక్రూక్స్ అనే యువకుడు ట్రంప్‌పై కాల్పులుజరిపాడు. ఆ కాల్పుల్లో ట్రంప్‌కుడిచెవిపైభాగంనుంచి తూటా దూసుకువెళ్లింది. వేగంగా స్పందించిన అమెరికా సీక్రెట్ సర్వీస్ సిబ్బంది ఆయన్ను కాపాడారు. తనపై కాల్పులుజరిగిన చోటే ప్రచారసభలో పాల్గొంటానని ట్రంప్ ఇటీవల ఎక్స్‌లో పోస్టుపెట్టారు. మీకు మద్దతుగా నేను కూడా పాల్గొంటానని ఎలాన్ మస్క్ అదే ఎక్స్‌పోస్టులో జవాబిచ్చారు.

## లడక్‌భవన్‌లో సోనమ్ వాంగ్‌ఛుక్ నిరసనదీక్ష



**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** పర్యావరణ వేత్తసోనమ్ వాంగ్‌చుక్ తన అనుచరులతో నిరాహార దీక్షకు శ్రీకారంచుట్టారు. ప్రస్తుతం ఆయన ఢిల్లీలో బసచేసిన లడక్‌భవన్ వేదికగా నిరసన ప్రారంభించారు. తొలుత దేశరాజధానిలోని జంతర్ మంతర్ వద్దదీక్షకోసం అనుమతికోరగా పోలీసులు నిరాకరించారు. ఇందుకు సంబంధించిన లేఖను ఎక్స్‌వేదికగా ఆయన పోస్టు చేసారు. ప్రత్యామ్నాయంగా వేదిక లేకపోవడంతో లడక్ భవన్‌లోనే నిరసనకు దిగుతున్నట్లు ఆయనప్రకటించారు. లేహ్ అపెక్స్ బాడీ ఎల్యేబీ, కార్గిల్ డెమొక్రటిక్ అలయెన్స్ కెడిఎల నేతృత్వంలో గతనల ఒకటవ తేదీనుంచి లేహ్‌లోని సోనమ్ వాంగ్‌చుక్ ఢిల్లీ చలోపాదయాత్రను మొదలుపెట్టారు. లడక్‌ను రాజ్యాంగంలోని ఆరో షెడ్యూలులో చేర్చాలన్న డిమాండ్‌తో పాదయాత్ర చేపట్టిన వాంగ్‌చుక్ మరికొంతమందిని సోమవారం రాత్రి ఢిల్లీపోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అనంతరం వారిని విడుదలచేసారు. ప్రస్తుతం వాంగ్‌చుక్‌సహా దాదాపు 18 మంది లడక్‌భవన్ గేటువద్ద నిరసన దీక్షను ప్రారంభించారు.

# కెనడాలో భారత్ విద్యార్థుల పార్ట్ టైం జాబ్ కష్టాలు

## చిన్న ఉద్యోగాలకు కూడా భారీగా క్యూలైన్‌లు

**హైదరాబాద్, అక్టోబరు 6, ప్రభాతవార్త:** కెనడాలో ఉన్నత విద్యను అభ్యసిస్తూ చిన్నపాటి ఉద్యోగాలు చేస్తూ ఆ తరువాత చదువు అయిపోయాక అక్కడే కొంతకాలం వుండి, అక్కడి నుంచి అమెరికాకు వెళ్లి సెటిల్ అవుదామని భావించే భారత విద్యార్థులకు కష్టాలు తప్పడం లేదు. కెనడాలో ఎంఎస్ చదివేం దుకు వెళుతున్న భారత విద్యార్థులకు వారంలో నాలుగు నుంచి ఐదు రోజుల పాటు కొన్ని గంటల వరకు పార్ట్ టైం జాబ్ చేసుకునేందుకు అవకాశం వుంది. ఈ పార్ట్ టైం ఉద్యోగాల కోసం ప్ర స్తుతం గతంలో ఎన్నడూ లేనంతగా డిమాండ్ ఏర్పడింది. ఈ ఉద్యోగాల కోసం స్థానికులతో పాటు భారత విద్యార్థులు పోటీ పడాల్సి వస్తోంది. కెనడాలోని బ్రాంప్టన్ సిటీలో కొత్తగా ప్రారంభించిన ఓ రెస్టారెంట్‌లో వెయిటర్లు, సర్వర్లు కావాలని స్థానిక మీడియాలో ప్రకటన రాగా దీనికి అనూహ్య స్పం దన వచ్చింది. కేవలం 20 ఉద్యోగాల కోసం మూడు వేల మంది రెస్టారెంట్ ముందు బారులు తీరా రు. ఇందులో రెండు వేల మంది స్థానికులు కాగా వెయ్యి మంది భారత విద్యార్థులు వున్నారని స్థానిక మీడియాలో ఓ కథనం వచ్చింది. ఇదే సమయంలో వీడియో కూడా వచ్చింది. కెనడాలో చదువుకుంటూ పార్ట్ టైం జాబ్ చేయాలని భావించే భారత విద్యార్థు లకు ఇది ఆశనిపాతంగా చెప్పాలి. కెనడాలో ఉన్నత విద్య అభ్యసించేందుకు వచ్చే విదేశీ విద్యార్థుల కోటాను ఇటీవల ఆ దేశ సర్కారు తగ్గించడం తెలిసిందే. ఇదే సమ యంలో ఫీజులను కూడా భారీగా పెంచింది. ఇవి కూడా కెనడాలో పై చదువులు చదువు కోవాలనుకునే వారికి ఇబ్బందికరంగా మారింది. ఇంతకు ముందు అమెరికా లో ఉన్నత చదువు చదివి ఆ తరువాత అక్కడే ఉద్యోగాలు చేస్తూ ఆ దేశంలోనే స్థిరపడ్డ భారతీయులు ఎందరో వున్నారు. ఆ తరువాత అమెరికాలో పరిస్థితులు మారాక కెనడాకు వెళ్లి కొంత కలం అక్కడ వుండి ఆ తరువాత పొరుగు దేశమైన అమెరికాకు ఏదో రకంగా వెళ్లి స్థిరపడిన వారు కూడా వున్నారు. అయితే ప్రస్తుతం అమెరికా సంగతి ఎలా వున్నా కెనడా పరిస్థితులు మాత్రం దారుణంగా మారుతున్నాయని అక్కడ ఉన్నత విద్యను అభ్యసిస్తున్న భారత విద్యార్థులు చెబుతున్నారు. రాబోయే కా లంలో కెనడాలో ఉన్నత విద్య చదవాలనుకునే వారు కేవలం చదువు కోసమే వెళ్లడం మంచిదని, ఆ దేశంలో స్థిరపడాలనే ఆలోచన మానుకోవాలని నిపుణులు చెబుతున్నారు.



## వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు

### ఆత్మహత్యకు పాల్పడి ఉంటాడని అనుమానం

**మంగళూరు, అక్టోబరు 6:** కర్ణాటకలో ప్రముఖ వ్యాపారవేత్త ఆచూకీ గల్లంతు కావడం కలకలం సృష్టిస్తోంది. మంగుళూరు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే మెయిదీన్‌బవ సోదరుడు వ్యాపారవేత్త బిఎం ముంతాజ్ ఆలీ ఆదివారం ఉదయం నుంచి కనిపించకుండా పోయారు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు ఆయన ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని అనుమానిస్తున్నారు. మంగుళూరు పోలీస్ కమిషనర్ అనుసమ్ అగర్వాల్ మాట్లాడుతూ ఆదివారం తెల్లవారు జామున కులూరు వంతెన సమీపంలో వ్యాపారవేత్తకు చెందిన కారు ఉన్నట్లు సమాచారం వచ్చింది. వెంటనే ఘటనా స్థలానికిచేరుకున్నా మని, ప్రమాదానికి గురైన బిఎండబ్ల్యు వాహనం బ్రిడ్జివద్ద కనిపించింది. ముంతాజ్ ఆలీ దానిని అక్కడే వదిలేసి పక్కనే ఉన్న నదిలోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు సందేహిస్తున్నామని చెప్పారు. ఇదేవిషయమై దర్యాప్తు జరుగుతోందని త్వరలోనే సమగ్ర వివరాలు ప్రకటిస్తామని అన్నారు. తెల్లవారుజామున 3 గంటలకు ముంతాజ్ ఆలీ తన కారులో ఇంటినుంచి బయలుదేరి ఉంటాడని అనుమానిస్తున్నారు. ఐదు గంటలకు కులూరు వంతెన వద్ద ఈప్రమాదం చోటు చేసుకుని ఉండవచ్చని తమ ప్రాథమిక విచారణలో వెల్లడించారు.

అయితే కారు ప్రమాదానికి గురైన విషయం స్పష్టంగా తెలుస్తోందని పోలీ సులు చెప్పడం గమనార్హం. మంగుళూరు సిటీ పోలీసులు ఎస్డీఆర్ఎఫ్, ఫైర్ అండ్ ఎమర్జెన్సీ సిబ్బంది కోస్ట్‌గార్డ్‌తోసహా ఇతర ఏజెన్సీల సాయంతో గాలింపు చర్యలు ప్రారంభించినట్లు అధికారులు తెలిపారు.

## బ్లాక్‌మెయిల్ చేస్తున్నాడని మాజీ ప్రియుడిపై యాసిడ్ దాడి

**అలిఘర్(యుపి), అక్టోబరు 6:** మాజీప్రియుడు తనను పదేపదే బ్లాక్‌మెయిల్ చేస్తు, బెదిరిస్తుండటంతో భరించలేని ఒక మహిళ ఆతడిపై ఏకంగా యాసిడ్‌పోసింది. ఒక రెస్టారెంట్‌లో ఈ దాడి చేసినట్లు తేలింది. ప్రస్తుతం ఆ మహిళ పోలీ సుల కస్టడీలో ఉంటే బాధిత యువకుడు మాత్రం ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతున్నాడు. అంతకుముందే ఆతడితో పరిచయం ఉందని అదికాస్తా వివాదాలమయం కావడంతో ఆమె దూరం పెట్టింది. దీనితో గత పరిచయాలను సాకుగా తీసుకుని బ్లాక్‌మెయిల్ చేస్తుండటంతో ముగింపు చెప్పాలని భావించింది. రెస్టారెంట్‌కురావాలని మాజీ ప్రియుడు చెప్పడంతో ఒక సీసాలో యాసిడ్‌ను తీసుకని వెళ్లింది. వాగ్వాదం పెరిగిన తరుణంలోనే ఆ మహిళ ఆతడి ముఖంపై యాసిడ్‌పోసింది. దీనితో తీవ్రస్థాయిలో కాలిన గాయాలయ్యాయి. ప్రత్యేకించి మోచేతిపై ఎక్కువ అయ్యాయి. వెంటనే ఆతడి షర్ట్‌ను తొలగించి రెస్టారెంట్ నుంచి పరారయ్యాడు.

# ప్రతిఘటించిందనే చంపేసా

## బాలిక హత్యకేసులో నిందితుడి అంగీకారం




**కోల్‌కత్తా, అక్టోబరు 6:** పశ్చిమబెంగాల్‌లో 11 ఏళ్ల బాలిక దారుణ హత్య తీవ్ర ఉద్రిక్తతలకు కారణమైంది. ట్యూషన్‌క్లాస్‌కి వెళ్లి వస్తున్న బాలికను కిడ్నాప్‌చేసి హత్యచేసి పొలాల్లో శవాన్ని పారేసారు. ఈ ఘటన దక్షిణ్ 24 పరగణాల జిల్లాలో జరిగింది. కోల్‌కత్తాడ్రైనీ డాక్టర్ హత్యాచార ఘటన మరవకముందే ఈదారుణంతో స్థానికంగా తీవ్రనిరసనలకు హింసాత్మక సంఘటనలకు కారణమైంది. ఈకేసులో అరెస్టు అయిన ప్రధాన నిందితుడు మోస్తకిన్ సర్దార్ బాలికను తానే హత్యచేసినట్లు అంగీకరించాడు. అత్యాచారంచేసేందుకు ప్రయత్నించానని అయితే బాలిక ప్రతిఘటించడంతో ఆమెను చంపేసినట్లు తెలిపాడు. మృతదేహాన్ని సమీపంలోని కాలువలో పారేసినట్లు పోలీసులకు చెప్పినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు బాలిక పోస్టుమార్టం నివేదికకోసం ఎదురుచూస్తున్నారు. రెండురోజులక్రితం ట్యూషన్‌ముగించుకుని ఇంటికి తిరిగి వస్తున్న బాలికను సర్దార్ కిడ్నాప్‌చేసాడు. నిర్మానుష్య ప్రాంతానికి తీసుకెళ్లి అత్యాచారంచేసేందుకు యత్నించాడు. ఆతర్వాత బాలికను చంపేసాడు. హత్య తర్వాత సర్దార్ ఇంటికి తిరిగి వచ్చి రాత్రిబోజనంచేసి నిద్రపోయాడు. నేరంచేసినందుకు నిందితుడు ఎంతమాత్రం పశ్చాత్తాపం లేదని పోలీసులు చెప్పారు. బాలిక స్నేహితుల సమాచారంతో నిందితుడు మోస్తకిన్ సర్దార్‌ని అరెస్టుచేసారు. చాలారోజులుగా నిందితుడు బాలికతో స్నేహంకోసంట్రైచేస్తున్నాడని, ఆమెకు ఐస్‌క్రీమ్ ఆఫర్ చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ హత్యతో స్థానికంగా జిల్లాలో నిరసనలు చెలరేగాయి. పోలీసులు సక్రమంగా విచారించకపోవడంతో తనకూతురు మృతిచెందిందని బాధిత కుటుంబం ఆరోపిస్తోంది. ఆమెపై అత్యాచారం చేసి హత్యచేసినట్లు కుటుంబీకులతోపాటు బిజెపి ఆరోపిస్తోంది. వందలాదిమంది స్థానికులు పోలీస్ ఔట్‌పోస్టును తగలబెట్టారు. పోలీసులపై రాళ్లు రువ్వారు. మరోవైపు సీఎం మమతా బెనర్జీ రాజీనామా చేయాలని బిజెపి డిమాండ్ చేస్తోంది. వమిళా నిరసనకారులు లాఠీలు, చీపుర్లు, ఆయుధాలతోనిరసన తెలిపారు.

## బహిరంగ విసర్జన చేయవద్దన్నందుకు తీవ్రంగా దాడి

### నెట్‌లో వైరల్ అయి బేడీలు వేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, అక్టోబరు 6:** బహిరంగ ప్రాంతంలో మూత్ర విసర్జన చేయవద్దన్న వ్యక్తిని బైక్‌పై వచ్చి పనిగట్టుకుని తీవ్రంగా కొట్టిన ఆగంతకుడి సంగతి నెట్‌లో వైరల్ అయింది. ఫుట్‌పాత్‌పై నిద్రించిన ఆ వ్యక్తిని గుర్తించిన తర్వాత కర్రతో దాడిచేసాడు. ఆ ప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన విడియోక్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది. దేశరాజధాని ఢిల్లీలో ఈసంఘటన జరిగింది. గురువారం మోడల్ టౌన్‌ప్రాంతంలోని పార్క్‌వద్ద ఆర్యన్ అనే వ్యక్తి బహిరంగంగా మూత్ర విసర్జన చేయడంపై రాంఫాల్ అభ్యంతరం తెలిపాడు. ఈ సందర్భంగా వారిమధ్య వాగ్వాదంజరిగింది. ఆ తర్వాత ఆర్యన్ తన స్నేహితులతోకలిసి బైక్‌పై ఆప్రాంతానికి వచ్చాడు. ఫుట్‌పాత్‌పై నిద్రిస్తున్న రాంపాల్‌దుప్పటిని తొలగించి ఆతడిని గుర్తించాడు. అనంతరంచేతిలో ఉన్న కర్రతో దారుణంగా కొట్టాడు. అక్కడినుంచి వెళుతూ మళ్లీ వెనక్కివచ్చి రాంపాల్‌ను మళ్లీ చితక బాదాడు. ఆవీధిలోకి ఒక కారురావడంచూసిన ఆర్యన్ తన ఫ్రెండ్స్ బైక్‌పై అక్కడినుంచి వెళ్లిపోయాడు. మరోవైపు ఆప్రాంతంలోని సిసిటివిలో రికార్డయిన ఈ విడియో క్లిప్ సోషల్‌మీడియాలో వైరల్ అయింది.

దీనితో పోలీసులు స్పందిం చారు. రాంఫాల్‌ను కర్రతో కొట్టిన ఆర్యన్‌ను అరెస్టు చేసారు. నిందితుడిని కోర్టులో ప్రవేశ పెడితే బెయిల్‌పై విడుదలయ్యాడు.

# అస్తవ్యస్తంగా ఉన్న ఆర్అండ్బి రహదారికి మరమ్మతులు చేయాలి



వి.ఆర్.పురం, అక్టోబర్, 06, ప్రభాతవార్త

మండలంలోని పెద్దమట్టపల్లి గ్రామం నుండి చిన్నమటపల్లి,సున్నంవారిగూడెం, చింతరేవుపల్లి మీదుగా, చింతూరు వరకు అస్తవ్యంగా ఉన్న ఆర్.అండ్.బి రహదారిని వెంటనే పునరుద్దరించాలని, సిపిఎం జిల్లా నాయకులు పూనెం సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చిన్నమట్టపల్లి గ్రామంలో సున్నం దూలయ్య అధ్యక్షతన సిపిఎం శాఖ మహాసభ జరిగింది. మహాసభకు సత్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహాసభ ప్రారంభానికి ముందు ఇటీవల మరణించిన సిపిఎం జాతీయ కార్యదర్శి సీతారాం ఏచూరి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇందులో భాగంగా మాజీ ఎంపిపి కారం శిరమయ్య స్థూపం వద్ద నివాళి అర్పించారు. అనంతరం జరిగిన మహాసభలో గడిచిన మూడేళ్లుగా ప్రజా సమస్యల పై సిపిఎం చేపట్టిన పోరాటాలు, వాటి ప్రతిఫలాల పై చర్చ నిర్వహించారు. రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన పోరాటాలను రూపొందించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సత్యనారాయణ. గోదావరి వరదలు వచ్చి పోయి మూడు నెలలు కావస్తున్న, చిన్నమట్టపల్లి, సున్నంవారి గూడెం, చింతరేవు పల్లి గ్రామాలకు నేటి వరకు త్రీపేస్ విద్యుత్ సౌకర్యం కల్పించలేదని, ఆ శాఖ పనితీరు పై ఆరోపణలు చేశారు. తక్షణమే పై గ్రామాలలో విద్యుత్ లైన్లను పునరుద్ధరించి గ్రామాలకు త్రీఫేస్ విద్యుత్తు అందించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, పండా వెంకటేశ్వర్లు, కారం నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న అల్లూరి,అనకాపల్లి జిల్లా కలెక్టర్లు దినేష్ కుమార్, విజయ కృష్ణన్

### కలెక్టర్ దంపతులకు ఆలయ మర్యాదలతో పూర్ణ కుంభంతో ఘన స్వాగతం



పాడేరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్యదేవత,మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోద కొండమ్మ అమ్మవారినీ అల్లూరి జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్,అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ దంపతులు ఆదివారం దర్శించుకున్నారు.అమ్మవారి దర్శనానికి వచ్చిన ఇద్దరు కలెక్టర్ల ను ఆలయ ప్రధాన అర్చకులు సుబ్రమణ్యం శర్మ,ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు,సభ్యులు ఆలయ మర్యాదలతో పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్,కలెక్టర్ విజయ కృష్ణన్ వారి ఇద్దరు పిల్లలను అమ్మవారి గర్భ గుడిలోకి తీసుకు వెళ్లి కలెక్టర్ దంపతులు పేరిట ప్రత్యేక పూజలు,అభిషేకాలు ప్రధాన అర్చకులు నిర్వహించి తీర్థ ప్రసాదాలను అందజేశారు.అమ్మవారిని దర్శించుకున్న అల్లూరి,అనకాపల్లి కలెక్టర్లు దినేష్ కుమార్,విజయ కృష్ణన్ లకు ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కోటిబాబు నాయుడు,సభ్యులు అమ్మవారి చిత్రపటాన్ని అందజేసి శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో అలా కమిటీ సభ్యులు బోణంగి వెంకటరమణ,కారం దేవుడు,బింగినిపల్లి హరిబాబు,కిల్లు చంద్రమోహన్ గూడెపుప్రకాష్ రావు, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు,శంకర్ రావు, కొణతాల సతీష్, కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## మృతి చెందిన ఫ్యూజన్ కంపెనీ కార్మికుడుకు కోటి రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి : ఏఐటీయూసీ

ఎలమంచిలి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

ఎలమంచిలి మండలంలోని లైన్ కొత్తూరు వద్దు ఉన్న ఫ్యూజన్ (బ్రిక్స్ కంపెనీలో పనిచేస్తూ అగ్ని ప్రమాదంలో మృతి చెందిన కార్మికులకు కోటి రూపాయలు తీవ్రంగా గాయపడిన కార్మికులకు 50 లక్షల రూపాయలు ఇవ్వాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు గనిశెట్టి ఏసుదాసు డిమాండ్ చేశారు కంపెనీలో జరిగిన ప్రమాదం తీవ్ర దిగ్భ్రాంతిని భయాందోళన కలిగించిందని ఇతర రాష్ట్రాల నుండి దూర ప్రాంతాల నుండి కంపెనీలో కార్మికులను చవుకగా తీసుకొచ్చి ఎటువంటి భద్రతా సౌకర్యాలు కల్పించకపోవడం తో ఇటువంటి ప్రమాదాలు జరుగుతున్నాయని ఇటువంటి ప్రమాదాలపై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కార్మికులను ఆదుకోవాలని ఏసుదాసు డిమాండ్ చేశారు...

## అథ్లెటిక్స్ పోటీలో సత్తాచాటిన గిరి విద్యార్థి





దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 06, ప్రభాతవార్త

అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాల 2 సంవత్సరం %దీంఎ% కెమిస్ట్రీ చదువుతున్న శెట్టి లోహిత్ ఈనెల 3,4,5 తేదీల్లో రాజమండ్రి ఆర్ట్స్ కళాశాల మైదానంలో జూనియర్ అథ్లెటిక్స్ నేషనల్లో అండర్ 20, 200%డ%400 మీటర్లలో మొదటి స్థానం కైవాసం చేసుకుని రెండు గోల్డ్ మెడల్ సాధించారు. గోల్డ్ మెడల్ సాధించడంతో అధ్యాపకులు, కోచులు, తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు అభినందించారు.

## అలరించిన చిన్నారుల నృత్యాలు



అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

పట్టణంలో ప్రసిద్ధి చెందిన శ్రీ కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా చిన్నారుల భరత నాట్యం అలరించింది. ఆదివారం అమ్మవారు శ్రీ అన్నపూర్ణ దేవిగా అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం బేడసేవ, శ్రీ చక్ర అభిషేకాలు, నక్షత్ర హారతి, గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రతిష్ట శత జయంతి ఉత్సవములచైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు, కో చైర్మన్ డాక్టర్ గ్రంధి శేషు కుమార్, ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు. ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న దుర్గాదేవి అమ్మవారు



ఎలమంచిలి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

పట్టణంలోని జలాలు వీధిలో శరన్నవరాత్రుల సందర్భంగా ఏర్పాటుచేసిన దుర్గాదేవి అమ్మవారిని భక్తులను ఎంతో ఆకట్టుకుంటుంది అమ్మవారి రూపాల్లో ఉన్న ఆకారంలో ఉన్న విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకుంటుంది. తొమ్మిది రోజులు పాటు జరిగే ఈ పూజలు ప్రతిరోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలియజేశారు 9వ రోజు భారీ ఎత్తున ఊరేగింపుతో అనుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలియజేశారు

## ముమ్మరంగా వాహనాల తనిఖీ



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 06, ప్రభాతవార్త

ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి సమీపంలో ఎస్ ఐ పాపి నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలను ఆదివారం ముమ్మారం చేస్తారు.అరకు -పాడేరు జాతీయ ప్రధాన రహదారిలో రాకపోకలు సాగిస్తున్న కారు, జీపు, ద్విచక్ర వాహనాలను తనిఖీలు చేశారు.తలకిల అనంతరం ఆయన మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో గంజాయి రవాణా అరికట్ట ఎందుకు, వాహనాల రికార్డులను పరిసలించేందుకు ఈ తనిఖీలు చేపడుతున్నామని ఆయన అన్నారు. ఈ తనిఖీల్లో రైటర్ పురంధర్, పోలీసులు పాల్గొన్నారు.

## పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకుల తాకిడి

దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 06, ప్రభాతవార్త



ప్రముఖ పర్యటక కేంద్రం చాపరాయి జలపాతం, కంజోడ సిల్క్ ఫారం తిలకించేందుకు ఆదివారం పెద్ద సంఖ్యలో మైదాన ప్రాంతం నుంచి పర్యటకులు తరలివచ్చారు. పాఠశాలలకు దసరా సెలవులు కావడంతో కుటుంబ సమేతంగా జలపాతం తిలకించేందుకు తరలివచ్చి జలపాతం వద్ద స్నానాలు చేస్తూ ఎంతో ఉల్లాసంగా గడిపారు. దీంతో పర్యాటక కేంద్రాలు కిటకిట లాడింది. అలాగే స్థానిక యువత దింస నృత్యాన్ని పర్యటకులకు ఎంతగానో ఆకట్టుకుంది. పర్యటకులు కూడా వారితోపాటు దింస నిత్యాన్ని వేశారు.

## పాడేరు అమ్మవారి దర్శనానికి పోటెత్తిన భక్తజనం

### వేలాది మంది భక్తులతో భారీ అన్నసమారాధన



పాడేరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర జిల్లాల ఆరాధ్య దేవత మన్య ప్రజల ఇలవేల్పు పాడేరు శ్రీ శ్రీ శ్రీ మోదకొండమ్మ అమ్మవారిని దర్శించి కోవడానికి వేలాది మంది భక్తులు,భవానీ మాలధారణ చేసిన భవానీ స్వాములు దర్శనానికి ఆదివారం ఉదయం నుంచే రావడం తో ఆలయం బయట లోపల భక్తులతో పోటెత్తింది.ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు అమ్మవారు దర్శనానికి బారు లు తీరారు.అమ్మవారు దర్శనానికి ఏజెన్సీ నలుమూలల నుంచే కాకుండా మైదాన ప్రాంతాల నుంచి భక్తులు వందలాదిగా రావడం తో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ప్రతీ అడివారం అలయ కమిటీ ఆద్వర్యంలో జరగనున్న అన్న సమరాధన నిర్వహించారు.అమ్మవారి దర్శనానికి వేలాడిగా భక్తులు రావడంతో పాడేరు పట్టణం లో యువతి బట్టల షాపు యజమాని బొజ్జ త్రినాథరావు ఆర్థిక సహాయంతో ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు ఆద్వర్యంలో భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి సుమారు వేయి మందికి పైగా భవానీ భక్తులు,భక్తులు హాజరై అమ్మవారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు.దీంతో ఆలయం ప్రాంగణం అంతా భవానీ భక్తులతో కళ కలాడింది. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కిల్లు కోటిబాబు నాయుడు యువతి బట్టల షాపు యజమాని బొజ్జ శ్రీనాథ్ ఆలయ కమిటీ సభ్యులు బోనంగి వెంకటరమణ, దన్నేటి పలాస రాము,కారం దేముదు కిల్లు చంద్రమోహన్, గూడెపుప్రకాష్ రావు, కిల్లు రాధాకృష్ణన్ నాయుడు, ఏ.శంకర్ రావు, బింగినిపల్లి హరిబాబు, కొణతాల సతీష్ ,కొండలరావు తదితరులు పాల్గొన్నారు

## తంతడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్...

ఎలమంచిలి, అక్టోబర్, 06, ప్రభాతవార్త



నియోజకవర్గ అచ్యుతాపురం మండలం తంతడి బీచ్ ని సందర్శించిన ఎమ్మెల్యే సుందర్ విజయకుమార్ ఈ సందర్భంగా బీచ్ ని పర్యాటక ప్రాంతంగా ఏ విధంగా అభివృద్ధి చేయాలనే దానిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రధానంగా బీచ్ కి కుటుంబ సమేతంగా వచ్చే వారికి ఎటువంటి సదుపాయాలు కలిగించాలన్న దానిపై పూర్తిస్థాయిలో అధికారులతో సమీక్షించారు అనంతరం గ్రామంలో నివసిస్తున్న ప్రజలను అక్కడ ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో జనసేన టిడిపి బిజెపి కూటమి నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు...

## నందనవనంలో మొక్కలు నాటిన గ్రీన్‌క్లబ్



అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

అనకాపల్లి గ్రీన్ క్లబ్ ఆధ్వర్యంలో నందనవనం (నూకాంబిక నగర్ రోడ్డు) కర్రి వారి వీధిలో మొక్కలు నాటారు. నందనవను అధ్యక్షులు మురళి కాలనీవాసుల పర్యవేక్షణలో జామ, పనస, వేప, కానుగ, వాటర్ యాపిల్, కదంబ, అశోక, మారేడు, ఉసిరి, బాదం మొదలగు 81 మొక్కలు గ్రీన్ క్లబ్ అన్నమాచార్య వాగ్గేయ వరదాయని బృందం నందనవనం కాలనీ వాసులందరూ నాటారు. అనంతరం గ్రీన్ క్లబ్ సంస్థ ముఖ్య అతిథి కాండ్రేగుల నూక అప్పారావు మాట్లాడుతూ ఇంత మంచి కార్యక్రమం నందనవనంలో చేసిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత గ్రీన్ క్లబ్ వ్యవస్థాపకులు కొణతాల పణి భూషణ శ్రీధర్ మాస్టర్ ని కాలనీ వాసులందరూ సత్కరించారు. ఈ కార్యక్రమంలో నందనవనం అధ్యక్షులు పోలమరశెట్టి వెంకట్, కార్యదర్శి కర్రి పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శి కోయిలాడ వినయ్ కుమార్, కోశాధికారి కాండ్రేగుల శివాజీ, విల్లూరి రాఘవ, గణేష్ బుద్ధ జయబాబు, కోరిబిల్లి నూకరాజు, కోరిబిల్లి నరసింగరావు, జగన్నాథరావు కర్రి సురేష్, కొణతాల మోహనరావు, పోలమరశెట్టి యుగంధర్, భీమరశెట్టి నరేష్, కాండ్రేగుల వాసు ముఖ్య సలహాదారులు కాండ్రేగుల భాస్కరరావు బొడ్డేడ కాశి కాండ్రేగుల జనార్ధన్ పాల్గొన్నారు.

## కుక్కుటేశ్వరీదేవి అలంకరణలో అమ్మవారు



అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

శ్రీ గౌరీ పంచాయతన దేవాలయంలో శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు భాగంగా ఆదివారం అమ్మవారు కుక్కుటేశ్వరీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ, కోట శ్రీకర్ శర్మ ఆధ్వర్యంల అమ్మవారి అలంకరణ జరిగింది. మండపంలో మహిళలు కు సామూహిక సహస్రనామ పుష్ప అర్చన నిర్వహించారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ నూకాంబిక అమ్మవారికి పంచామృతాలతో అభిషేకాలు

అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు భాగంగా ఆదివారం బాలాలయంలో అమ్మవారి ఉత్సవమూర్తికి పంచామృతాలతో అభిషేకం ఘనంగా నిర్వహించారు. 108 కలశాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి పంచామృత అభిషేకాలలో డిసి ఎన్ సుజాత, శ్రీ గౌరీ వ్యాయంశాల అధ్యక్షులు దాడి జైవీర్ పాల్గొన్నారు. ఉచిత భోజనం విరాళా దాతలు కడిమి శెట్టి వీర వెంకట సత్యనారాయణ మూర్తి రాధా, జై గణేష్ నైనా దంపతులు సహకారంతో భక్తులకు ప్రసాద వితరణ జరిగింది. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎన్ సుజాత, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు



దుంబ్రిగుడ రూరల్ అక్టోబర్, 06, ప్రభాతవార్త

మండలంలోని అంత్రిగుడలోని జాతీయ రహదారి మలుపులో ఒకరు రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. అరకులోయ ప్రాంతానికి చెందిన జి.శ్రీనివాసరావు అనే వ్యక్తి బైకులో అరకు నుంచి పాడేరు వైపూ బయలు దేరారు. మార్గమధ్యలోని ఆంత్రిగుడలోని జాతీయ రహదారి మలుపులో బైకు అదుపుతప్పి డివైడర్ను ఢీకొంది. చెయ్యి విరిగిపోగా తలకు తీవ్ర గాయాలైంది. స్థానికులు ఆటోలో దుంబ్రిగుడ పీహెచ్సీలో క్షతగాత్రుడిని తరలించారు. పీహెచ్సీలో వైద్యం అందించిన సిబ్బంది క్షతగాత్రుడిని 108లో అరకులోయ ఏరియా ఆసుపత్రికి తరలించారు.

## బ్రెయిన్ సుమర్ వ్యాధితో కొత్తపాడేరు బిజెపి నాయకుడు దూరు గంగాధరం మృతి

పాడేరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండల కొత్త పాడేరు గ్రామానికి చెందిన,284 బీజేపీ బూత్ అధ్యక్షులు మరియు పాడేరు పంచాయతీ 3వ వార్డు మాజీ మెంబర్ దూరు గంగాధరం విశాఖ కే జి హెచ్ లో బ్రెయిన్ సుమర్ వ్యాధి తో చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందారు.మృతి చెందిన గంగాధరం కొత్తపాడేరు గ్రామస్తులు.విశాఖ కేజీ హెచ్ నుంచి పార్థివదేహాన్ని స్వగ్రామానికి తరలించారు.సోమవారం 7 వ తేదీ అయన స్వగ్రామంలో అంత్యక్రియలు నిర్వహించడానికి కుటుంబ సభ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు.

## షెడ్యూల్ కులాల నుండి మతం మారిన వారిని బీసీలుగా గుర్తించాలి



అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

షెడ్యూల్ కులాల నుండి క్రైస్తవ మతం తీసుకున్న వారిని బీసీలు గా గుర్తించాలని ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు గరికముక్కు సుబ్బయ్య డిమాండ్ చేశారు. స్థానిక విజయరామరాజు పేట మాధవ సదన్ లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ దేశంలో శతాబ్దాలుగా షెడ్యూల్ కులాలకు చెందినవారు అంటరానితనానికి అస్పృశ్యతకు గురైన వారి సామాజిక సమానత్వం ఆర్థిక అభివృద్ధి కొరకు భారత రాజ్యాంగంలో ప్రత్యేక హక్కులను రిజర్వేషన్లను కల్పించినట్లు తెలిపారు. షెడ్యూల్ కులాల నుండి క్రైస్తవ మతం మారిన వారిని బీసీ సీలుగా గుర్తించాలని అన్నారు. ఎస్సీ ఎస్టీలకు మరియు ఉప కులాలకు ప్రభుత్వం అందించిన విద్య, ఉద్యోగం, ఉపాధిని కోల్పోతున్నారని నేటికీ గ్రామాల్లో షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగలవారు నిరుపేదలగానే జీవిస్తున్నారని అన్నారు. నేడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగాన్ని గౌరవించి నిజమైన దళితుల అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ హక్కుల సంక్షేమవేదిక నూతన జిల్లా కార్యవర్గాన్ని ప్రకటించారు. జిల్లా అధ్యక్షులుగా బోని గణేష్, ప్రధాన కార్యదర్శిగా మైలపల్లి పోతురాజు, జిల్లా మహిళా అధ్యక్షురాలుగా మరియమ్మ, కార్యదర్శులుగా కొల్లి చినప్పారావు, కోన అప్పారావు, దొమ్మంగి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా జల్లూరి రామకృష్ణ, గాడి ప్రసాద్, గుమ్మాల అమ్మ తల్లి, నేతల సోమేశ్, ఎగ్జిక్యూటివ్ సభ్యులుగా కారు అప్పారావు, కోరిబిల్లి జగదీష్, పతివాడ పవన్, క్రాంతి, ఈశ్వరరావు, రాజు, పొన్నపురాజు నియమితులయ్యారు.

## జాతీయ బృందం పర్యటనను సమీక్షించిన ఎండిఓ దెందుకూరి

నక్కపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త





మండలంలోని డిఎల్ పురం గ్రామంలో సోమవారం జాతీయ బృందం పర్యటించనున్న నేపథ్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు ఆదివారం ఏర్పాట్లను సమీక్షించారు చైల్డ్ ఫ్రెండ్లీ గ్రామంగా డిఎల్ పురం జాతీయస్థాయిలో గుర్తింపు తెచ్చుకున్న విషయం పాఠకులకు తెలిసినదే.! ఈ మేరకు సోమవారం ఈ గ్రామాన్ని జాతీయ బృందం పర్యటించనున్నట్లు తెలిసింది.! ఈ నేపథ్యంలో ఎండిఓ దెందుకూరు సీతారామరాజు వచ్చే బృందం ఏ చోట చూస్తారు. గ్రామస్తులతో ఏం మాట్లాడుతారు. అనే విషయంపై గ్రామంలో ముందుగా ఏర్పాట్లను పరిశీలించారు. సర్పంచ్ కిల్లాడ కృష్ణ ,ఎంపీటీసీ కొండ్రకాసులు తో పాటు పలువురుతో ఆయన మాట్లాడారు. ఆయనతోపాటు ఈవో పి ఆర్ డి మజ్జి శ్రీనివాసరావు, ఈవో పీవీ రాజశేఖర్ ,కార్యదర్శి నరసింగరావు ఉన్నారు.

CLASSIFIEDS

CHANGE OF NAME

★ I, SURISETTY BHARGAVI W/O SURISETTY KATA VENKATA SURYA ATCHUTHA RAMU, previously called SURISETTY BHARAGAVI Resident of D.NO.44-19-10, RLY NEW COLONY, VIZAG now changed my name from SURISETTY BHARAGAVI to SURISETTY BHARGAVI Henceforth I will be called as SURISETTY BHARGAVI for all purposes. (Ro.26556)

★ I, JAVVADULA HEPSIBA W/O VELUGULA NAGA CHAKRADHAR, previously called VELUGULA HEPSIBA Resident of D.NO.5-20, MADHYA VEEDHI, VIRAVADA, KAKINADA, now changed my name from VELUGULA HEPSIBA to JAVVADULA HEPSIBA Henceforth I will be called as JAVVADULA HEPSIBA for all purposes. (Ro.No.26567)

★ I, SURISETTY KATA VENKATA SURYA ATCHUTHA RAMU S/O SURISETTY APPALA KONDA, previously called SURISETTY ATCHUTA RAM R/O 44-19-10, RLY NEW COLONY, VIZAG now changed my name from SURISETTY ATCHUTA RAM to SURISETTY KATA VENKATA SURYA ATCHUTHA RAMU Henceforth I will be called as SURISETTY KATA VENKATA SURYA ATCHUTHA RAMU for all purposes. (Ro.No.26566)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.



గంటాను కలిసిన గృహ నిర్మాణ బోర్డు చైర్మన్ తాతయ్యబాబు

వివరాలు 8లో..



ఆగిన లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు... డ్రైవర్ మృతి

మిగతా 9 లో..



సప్పరం, పెద్ద పల్లకి వాహనాలపై స్వామి వారి తిరువీధి సేవలు

వివరాలు 8లో..

విశాఖపట్నం అనకాపల్లి అల్లూరి సీతారామరాజు
వార్త
సోమవారం 07 అక్టోబర్ 2024



## విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ముందున్న మార్గాలు

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



**విజయవాడ, సెప్టెంబర్ 06 (ప్రభాత వార్త):** విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ముందున్న మార్గాల గురించి డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వివరించారు. ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. విశాఖ ఉక్కు – ఆంధ్రుల హక్కు అనే భావోద్వేగ నినాదంతో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో 1968 నుంచి 1971 వరకూ పోరాటం చేసి విశాఖ ఉక్కు పరిశ్రమనం సాధించ కున్నాము. ఈ పరిశ్రమ

- తరువాయి 11లో.

## పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా టూరిజం పాలసీ



- నవంబర్ లో విడుదలకి సన్నాహాలు..ఏప్రిల్ 2025 నుండి అమల్లోకి రానున్న పర్యాటక హిత పాలసీ
- రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్
- పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హోల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పన
- పర్యాటక రంగానికి పరిశ్రమ హోదా కల్పించడం శుభపరిణామం
- పర్యాటకులను ఆకర్షించేలా టెంపుల్, ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ సర్క్యూట్ లు ఏర్పాటు
- రాష్ట్రంలో పీపీపీ విధానంలో 5 ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ హోటళ్లు ఏర్పాటు చేయనున్న ఒబెరాయ్ సంస్థ
- రూ.500 కోట్లతో ఏపీకి మెగా ప్రాజెక్టు..అమరావతిలో గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు.. రివర్ ఫ్రంట్ పొడవునా టూరిజం ప్రాజెక్టుల నిర్మాణానికి కృషి
- సినిమాలు, లఘు చిత్రాల ద్వారా రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రాచుర్యం కల్పిస్తాం
- జనవరిలో విశాఖ ఉత్సవ్, బీచ్ ఫెస్టివల్ నిర్వహిస్తాం
- పర్యాటక అభివృద్ధి కోసం త్వరలో పెట్టుబడిదారులతో కాన్ క్లేవ్ నిర్వహించేందుకు సన్నాహాలు
- ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ రెండు రోజుల విశాఖ పర్యటన

**విశాఖపట్నం,అక్టోబర్ 06,ప్రభాతవార్త :** రాష్ట్ర పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా నవంబర్ లో టూరిజం పాలసీ విడుదల చేస్తామని, ఏప్రిల్ 2025 నుండి పాలసీ అమల్లోకి రానుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. ఆదివారం సాయంత్రం విశాఖపట్నంలోని సర్క్యూట్ హౌస్ లో మీడియాతో మాట్లాడిన మంత్రి టూరిజం పాలసీకి సంబంధించి పలు అంశాలు వివరించారు. పర్యాటకులను ఆకర్షించేలా, స్టేక్ హోల్డర్లకు అనుకూలంగా ఉండేలా పాలసీ రూపకల్పనకు కృషి చేస్తామని స్పష్టం చేశారు.

**కేంద్ర ప్రభుత్వ పథకాలతో పర్యాటకాభివృద్ధి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పర్యాటక రంగానికి ప్రత్యేక సహకారం అందించేందుకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ముందుకు వచ్చారని తెలిపారు. సెప్టెంబర్ 2న బెంగుళూరులో జరిగిన

- తరువాయి 11లో.

## నేరాల నియంత్రణలో దూసుకుపోతున్న విశాఖ పోలీసులు

- 112 కేసుల్లో 89 కేసులు ఛేదించిన క్రైమ్ పోలీసులు
- 80 మంది నేరస్తులు అరెస్ట్
- రూ.22,37,600 లు చోరీ సొత్తును స్వాధీనం
- చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా 255 సెల్ ఫోన్లను రికవరీ
- సెప్టెంబర్ రికవరీ మేళా మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి



**(విశాఖ క్రైమ్, సెప్టెంబర్ 06 ప్రభాత వార్త):** విశాఖ నగరంలో గత సెప్టెంబర్ నెలలో నమోదైన డెకాయిటీ ,దోపిడీ ,ఇళ్ల చోరీలు ,స్నాచింగ్స్ ,వాహనాల దొంగతనాలను ఛేదించడానికి ప్రత్యేక బృందాలను రంగంలోకి దించి నేరస్తులను జల్లెడేసి పట్టుకున్నట్టు పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి తెలిపారు.. ఆదివారం ఉదయం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు ..

ఈ ఏడాది సెప్టెంబర్ లో నగరంలో

- తరువాయి 11లో.

## చేయి చేయి కలుపుదాం.. విశాఖ ఉక్కును కాపాడుకుందాం

- మానవహారంగా ఉక్కు ఉద్యోగులు
- ఉక్కును సెయిల్ విలీనం చేయాలి.పూర్తి సామర్థ్యం తో ఉక్కును నడపాలి
- ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ
- ఉక్కు చేయిజారితే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం
- సిపిఐ, సిపిఎం, సీఐటీయూ కార్యదర్శులు రామకృష్ణ,శ్రీనివాస్ నర్సింగరావు





**గాజువాక,అక్టోబర్ 06,ప్రభాతవార్త :** విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో స్టీల్ ప్లాంట్ ఆర్చి వద్ద 1333 వ రోజు జరుగుతున్న రిలే నిరాహార దీక్షల సందర్భంగా ఆదివారం అగనంపూడి నుంచి పాత గాజువాక వరకు మానవహారం నిర్మించారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఎండగడుతూ నినాదాలు చేసారు. మార్గ మధ్యలో సమస్యలపై గళం విప్పి న్యాయం చేయాలని డిమాండ్ చేసారు. దీక్షా శిబిరానికి , మానవహారానికి మద్దతుగా రాష్ట్ర సిపిఎం కార్యదర్శి వి శ్రీనివాస్, రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె రామకృష్ణ, రాష్ట్ర సిఐటియు ప్రధాన కార్యదర్శి సిహెచ్ నర్సింగరావు, జిల్లా సిపిఐ,సిపిఎం నాయకులు నిలిచారు. దీక్షా శిబిరంలో మద్దతు తెలుపుతూ రాష్ట్ర సిపిఎం పార్టీ కార్యదర్శి వి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ ఉక్కు పై ఆటవిక న్యాయాన్ని ప్రదర్శిస్తుందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం దీనిని రక్షిస్తామని చెబుతున్న మాటలలో విశ్వాసం కోల్పోయే విధంగా నేడు ప్లాంట్ పరిస్థితులు ఉన్నాయని ఆయన వివరించారు. కాంట్రాక్ట్ కార్మికులను తొలగించడం, కార్మికులకు హెచ్ఆర్ఏ, విద్యుత్ చార్జీల పెంపు, ఇతర పరిశ్రమలకు డిప్యూటేషన్ పేరుతో అధికారులను పంపించడం వంటి చర్యలతో కార్మికులలో భయాందోళనలను సృష్టిస్తున్నారని

- తరువాయి 11లో.





ఇత్తిహాద్ ముస్లిం కమ్యూనిటీ మరియు హుస్సేన్ ట్రస్ట్ సంయుక్తంగా విశాఖ అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం వన్ టౌన్ పాత పోస్ట్ ఆఫీస్ సమీపపంలో వున్నమెహదీ బిల్డింగ్ వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.

పాడేరు శ్రీ మోద కొండమ్మ అమ్మవారిని దర్శించుకున్న అల్లూరి,అనకాపల్లి జిల్లా కలెక్టర్లు దినేష్ కుమార్, విజయ కృష్ణన్


6 లో..



## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- మిగతా 8లో..

10లో



ఫ్యూజన్ బ్రిక్స్ కంపెనీలో వంటగ్యాస్ సిలిండర్ లీక్

అరకులోని బొర్రా గుహలను సందర్శించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫి మంత్రి కందుల దుర్గేష్



వివరాలు 8లో..



వినియోగదారులకు ఉచితంగానే ఇసుక

- మిగతా 8లో..

6లో



తంతడి బీచ్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిన ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్...

## ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

అక్కయ్యపాలెం, అక్టోబర్, 06, ప్రభాతవార్త

ఇత్తిహాద్ ముస్లిం కమ్యూనిటీ మరియు హుస్సేన్ ట్రస్ట్ సంయుక్తంగా విశాఖ అపోలో హాస్పిటల్ సౌజన్యంతో ఆదివారం వన్ టౌన్ పాత పోస్ట్ ఆఫీస్ సమీపపంలో వున్నమెహదీ బిల్డింగ్ వద్ద నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. ఈ ఉచితమెగా వైద్య శిబిరంలో బిపి, ఆర్ బి ఎస్, ఈసీజీ, కంటి పరీక్షలు, యూరిక్ యాసిడ్, బిఎండి తదితర పరీక్షలు అపోలో హాస్పిటల్ ప్రముఖ వైద్యులు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ప్రముఖ వైద్య నిపుణుల పర్యవేక్షణ లొ సుమారు 111 మంది వైద్య సేవలు పొందారు.ప్రముఖ ఎముకల వైద్యులు డా అబ్దుల్ డి ఖాన్, పిల్లల వైద్య నిపుణులు డా ఫజలా, దంత వైద్యులు మెగా ఉచిత వైద్య శిబిరానికి వచ్చిన వారికి సేవలు అందజేశారు.ఇత్తిహాద్ ముస్లిం కమ్యూనిటీ అధ్యక్షులు ఐ హెచ్ ఫరూకి అధ్యక్షతన జరిగిన ఈ మెగా వైద్య శిబిరానికి, ముందుగా ప్రముఖ వ్యాపార వేత్త అమీద్ అలీ ఖాన్ వైద్య శిబిరాన్ని ప్రారంభించారు.ట్రస్ట్ సెక్రటరీ జాఫర్ హుసైన్, ముస మెహిది,షఉకి భవ డైరెక్టర్ హాజీ మీర్ అబ్బాస్ హుసైన్ తదితరులు పాల్గొని వారి సహాయ సహకారం అందజేశారు.అనంతరం ఐ హెచ్ ఫరూకి మాట్లాడుతూ అపోలో హాస్పిటల్ వైద్య సిబ్బందికి, ట్రస్ట్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.

## మంచినీటి సరఫరాకు అంతరాయం...



ఎలమంచిలి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

పట్టణములోని కొత్త ఎర్రవరం సంపు నుండి మంచినీరు సరఫరా చేయు పంపింగ్ మెయిన్ పైప్లైన్ మరమ్మత్తుల గురైనందున నేడు వార్డు నెంబర్ నాలుగు నుండి 11, 24 ,25, వార్డులకు పాత వీధి, తులసీ నగర్, ఓరుగంటి వారి వీధి, జలాలు వీధి, కాకి వాని వీధి, ధర్మవరం, భావన ఋషి, కోర్టు ఏరియా, ఎన్టీఆర్ కాలనీలో, గల ప్రాంతములకు మంచినీటి సరఫరా జరగాలని మున్సిపల్ కమిషనర్ తెలియజేశారు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేయబడినని తెలిపారు కావున పట్టణ ప్రజలు సహకరించవలసిందిగా కోరారు

## మాకు 'దారి' చూపండి మహాప్రభో...!

### జిల్లా కలెక్టర్ కు ఉల్లిగుంట గ్రామ గిరిజనుల మొర

కొయ్యూరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త



తమ గ్రామాన్ని గుర్తించి, తమకు దారి చూపాలని మండలంలోని అతిమారుమూల యు.చీడిపాలెం పంచాయతీ, ఉల్లిగుంట గ్రామ గిరిజనులు కోరుతున్నారు. ఈ సందర్భంగా తమ గ్రామానికి వెళ్లే దారి దుస్థితిని సెల్ఫోన్ ద్వారా వీడియో చిత్రీకరించి, ఆ క్లిప్పింగులను జిల్లా కలెక్టర్ కు పంపించినట్టు గిరిజనులు తెలిపారు. సుమారు 20 కుటుంబాలకు పైగా గిరిజనులు గల తమ గ్రామానికి నేటికీ సరైన దారి లేక బయట ప్రపంచానికి రావడానికి, తిరిగి వెళ్లడానికి ఎన్నో ప్రయాసలు పడాల్సి వస్తోందని, వర్షాకాలంలో అయితే కాలువలు దాటలేక గ్రామానికి పరిమితమై ఉండాల్సి వస్తోందని వాపోయారు. అనారోగ్యంతో ఉన్న వారిని, గర్భిణీలను ఆసుపత్రికి తరలించడానికి తాము పడే కష్టాలు వర్ణనాతీతమని ఆవేదన వ్యక్తం చేశారు. యు.చీడి పాలెం, ఎర్రగొండ రోడ్డు నుండి తమ గ్రామానికి సుమారు మూడు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి తమకు దారి చూపాలని ఉల్లిగుంట గిరిజనులు కోరుతున్నారు.

## చండీమాత నమో నమః





నక్కపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

మండల కేంద్రమైన నక్కపల్లిలో భవానీ దీక్షా శరన్నవరాత్రి మహోత్సవ కమిటీ ఆధ్వర్యంలో గత ఆరు రోజుల నుంచి భవానీ దీక్షా పరులకు స్థానిక సుబ్బరామిరెడ్డి కల్యాణ మండ పంలో ఉచిత బిక్ష ఏర్పాటు చేస్తున్నారు. రోజూ వందలాది మంది దీక్షాపరులు ఈ బిక్షకు హాజరవు తున్నారు. లోక కల్యాణార్ధం ఆదివారం నక్కపల్లిలో వైస్ ఎంపీపీ వీసం నానాజీ, రాష్ట్ర కాపు కార్పొరే షన్ మాజీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఆధ్వర్యంలో చండీ హోమం చేపట్టారు. విశాఖ నుంచి వేదపండి తుల బృందం నక్కపల్లి వచ్చి ఈ హోమాన్ని నిర్వహించింది. దేవీ సప్తశతి పారాయణంతో పాటు చండీ హోమం చేశారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం ఘనంగా జరిగింది కార్యక్రమంలో నక్క పల్లి ఉప సర్పంచ్ వీసం రాజు పలువురు గురుభవానీలు పాల్గొన్నారు

## గంటాను కలిసిన గృహ నిర్మాణ బోర్డు చైర్మన్ తాతయ్యబాబు

విశాఖపట్నం, అక్టోబర్, 06, ప్రభాతవార్త

భీమిలి ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును రాష్ట్ర గృహ నిర్మాణ బోర్డు చైర్మన్ గా నియమితులైన బత్తుల తాతయ్యబాబు ఆదివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఎన్నికల్లో తాతయ్యబాబు చోడవరం అసెంబ్లీ టికెట్ ఆశించిన విషయం విదితమే. టికెట్ దక్కకపోయినప్పటికీ పార్టీ విజయానికి కృషి చేసినందుకు గుర్తింపుగా ఇటీవల ప్రకటించిన నామినేటెడ్ పోస్టుల్లో ప్రాధాన్యమైన గృహ నిర్మాణ బోర్డు చైర్మన్ పదవిని తాతయ్యబాబుకు ప్రకటించారు. గంటా శ్రీనివాసరావు చోడవరం ఎమ్మెల్యేగా ఉన్నప్పటి నుంచి ఆయనతో తాతయ్యబాబుకు సాన్నిహిత్యం ఉంది. పదవి వచ్చిన సందర్భంగా తనను కలిసిన తాతయ్యబాబును గంటా శ్రీనివాసరావు శాలువాతో సత్కరించి అభినందించారు. రాష్ట్రంలో సకాలంలో గృహ నిర్మాణాల లక్ష్యాన్ని సాధించాలన్నారు. అనేక ఏళ్లుగా పార్టీకి సేవలందించిన తాతయ్యబాబుకు కార్పొరేషన్ చైర్మన్ పదవిని ప్రకటించడం ద్వారా కష్టపడిన వాళ్లకి తగిన గుర్తింపు ఉంటుందని కేడర్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసా కల్పించారన్నారు.

## .ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్‌లో మంజూరైన గృహాలు తనిఖీలు





రాజవొమ్మంగి అక్టోబర్, 06, ప్రభాతవార్త

2016 సం. నుండి 2020 సం. వరకూ ఎన్టీఆర్ హౌసింగ్ స్కీమ్ లో బాగంగా రాజవొమ్మంగి మండలంలో 655 ప్రభుత్వ గృహాలు మంజూరు అయ్యాయని, అగృహాలు పరిస్థితిపై తనిఖీలు చేస్తున్నామని ఇన్చార్జి ఏ. ఇ.. వెంకటరాజు అన్నారు. ఈ గృహనిర్మాణాలలో 200 గృహాలు పూర్తి అయ్యి, మిగతా గృహాలు వివిధ దశల్లో ఉన్నాయని తెలిపారు. పి.యం.ఏ. వై గ్రామీణ పథకం 2021..2022 సం.లో భాగంగా 272 గృహాలకు 56 పూర్తి అయ్యాయని, ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షలు నిర్మాణ ప్రోత్సాహాన్ని ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తోందని అన్నారు. 2023..24 సం, 2024..25 సం. ల్లో పి.యం.జన్ మన్ పథకంలో 749 గృహాలు మంజూరు కాగా, 170 గృహాల నిర్మాణ పనుల్లో వివిధ దశల్లో ఉన్నాయని అన్నారు. ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.2.39 లక్షలు గృహ నిర్మాణ ప్రోత్సాహంగా ప్రభుత్వం ఇస్తున్నట్లు వెంకటరాజు వెల్లడించారు. ఈకార్యక్రమంలో ఇంచార్జి ఏ. ఇ వెంకటరాజు, వర్క్ ఇన్ స్పెక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పర్యాటక మంత్రి కందుల దుర్గేష్‌కు ఘన స్వాగతం





అనంతగిరి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

ఆదివారం అనంతగిరి మండలం బొర్రా గుహలు సందర్శించటానికి వచ్చిన రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ కు స్థానికులు పూల దండలు వేస్తూ,హారతులు పడుతూ తిలకం దిద్ది మహిళలు ఘనంగా స్వాగతం పలికారు.మంత్రి వెంట టి అరకు ఇంచార్జి దొన్నుదొర,జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య,పర్యాటక శాఖ అధికారులు, టిడిపి, జనసేన పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రాణి చంద్రమణి దేవి హాస్పిటల్ లో ఉన్న బయోడైవర్సిటీ పార్కును సందర్శించిన మెట్రోపాలిటన్ కమిషనర్ విశ్వనాథన్





(విశాఖపట్నం - ప్రభాతవార్త)

క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా రాణి చంద్రమణి దేవి హాస్పిటల్ లో ఉన్న బయోడైవర్సిటీ పార్కును విఎంఆర్డిఏ మెట్రోపాలిటన్ కమీషనర్ విశ్వనాథన్ సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ అంతరించిపోతున్న వివిధ జాతుల మొక్కలను, వృక్షజాతుల గురించి ఎంతో ఉత్సాహంగా డాల్ఫిన్ నేచర్ కన్సర్వేటివ్ సొసైటీ వ్యవస్థాపకులు మంథ రమణమూర్తిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఇటువంటి వివిధ రకములైన మొక్కలను,చెట్లను పెంచడం ఎంతో విశేషమని, వాటి పునఃరుత్పత్తిని మరింతగా విస్తరించే విధంగా, బయో డైవర్సిటీ పార్కుకు విస్తృత ప్రచారం కల్పించేవిధంగా వి.ఎం.ఆర్.డి.ఏ ద్వారా తగిన బాధ్యత తీసుకుంటామన్నారు. జిల్లా విద్యా శాఖాధికారి తో మాట్లాడి స్కూల్ పిల్లలను ఈ పార్కును సందర్శించే విధంగా తగిన చర్యలు తీసుకొని తద్వారా వారిలో మొక్కల పట్ల మరింత అవగాహన, విజ్ఞానం పెంపొందించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. అత్యంత అరుదైన అంజీర్ మొక్కను నాటారు. ఈ క్షేత్ర స్థాయి పర్యటనలో డాల్ఫిన్ నేచర్ కన్సర్వేటివ్ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు, డిఎఫ్ఓ శాంతి స్వరూప్, పర్యవేక్షక ఇంజినీర్ బలరామరాజు రేంజ్ ఆఫీసర్ శ్యామల, వర్క్స్ ఇన్స్పెక్టర్ సత్యన్నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బైక్ రేసర్లపై కొరడా

### - రూల్స్ బ్రేకర్స్ పై కేసు నమోదు






(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త):-

పిఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో పనోరమా హిల్స్ రోడ్ లో బైక్ రేసింగ్ పోటీలు జరుగుతున్నట్టు శుక్రవారం సాయంత్రం సమాచారం అందుకున్న పి.ఎం పాలెం ట్రాఫిక్, లా అండ్ ఆర్డర్ పోలీసులు స్థలానికి వెళ్లి నిఘా వేశారు..ఈ మేరకు ఐదుగురు ద్విచక్రవాహనాలపై పనోరమా ఐ.టి సెజ్ రోడ్ నుండి ఋషికొండ వైపు వారి వాహనాలపై అతివేగముగా, నిర్లక్ష్యంగా, పెద్ద పెద్ద శబ్దాలు చేస్తూ, విన్యాసాలు చేస్తూ వాహనదారులకు , ప్రజలకు హాని తలపెట్టే విధంగా రేసింగ్ లకు పాల్పడుతుండగా పోలీస్ సిబ్బంది చాకచక్యంగా వారిని ఆపి అదుపులోనికి తీసుకున్నారు.ఈ మేరకు

వారిని అదుపులోనికి తీసుకుని పోలీస్ స్టేషన్ కి తీసుకుని తరలించారు.. కేసు నమోదు చేశారు.ఈ ఘటన పై సెక్షన్ 206 ఎంవి యాక్ట్ ప్రకారం బైక్ రేసింగ్ చేస్తున్నవారిని సెక్షన్ 189 ప్రకారం, వారి లైసెన్సు మూడు నెలలు రద్దు చేయుటకు లైసెన్సు అథారిటీకి రికమెండ్ చేయడం జరిగినందన్నారు. రెండవ సారి రేసింగ్ చేస్తు దొరికితే శాశ్వతంగా వారి డ్రైవింగ్ లైసెన్సు రద్దు చేయుటకు లైసెన్సు అథారిటీకి సిఫార్సు చేస్తామన్నారు. బైక్ రేసింగ్ లకు పాల్పడడం చట్ట రీత్యా నేరం.. వారు తమ ప్రాణాలే పణంగా పెట్టాల్సి వస్తాదని, కుటుంబసభ్యులకు ఇది తీరని శోకాలను మిగులుస్తుందన్నారు. కేసుల ద్వారా వారి భవిష్యత్తు నాశనం అవుతుంది, కావునా తల్లిదండ్రులు వారి పిల్లలకు ఖరీదైన బైకులు కొనేటప్పుడు ఇటువంటి విషయం పరిగణలోనికి తీసుకోవాలని నగర పోలీసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సప్పరం, పెద్ద పల్లకీ వాహనాలపై స్వామి వారి తిరువీధి సేవలు



నక్కపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో నవాహ్నిక దీక్ష తో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవములలో భాగంగా ఆదివారం ఉదయం సప్పరం వాహనం పైన రాత్రి పెద్ద పల్లకీ వాహనము పైన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అధిష్టింపజేసి గ్రామ తిరువీధి సేవలు ఘనంగా నిర్వహించారు . దీనిలో భాగంగా ఆలయంలో నిత్య పూజలు నిర్వహించిన తరువాత విశేష ప్రసాద నివేదనలు ప్రత్యేక హోమములు నిర్వహించి శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపుచేసి గ్రామ బలిహరణలు నిర్వహించడం జరిగింది. అనంతరం స్వామివారి ఉత్సవమూర్తులను సప్పరం వాహనంపై అధిష్టింపజేసి నాలాయిర సేవా కాలములతో గ్రామ తిరువీధి సేవ నిర్వహించారు. సాయంత్రం నిత్య పూజలు విశేష ప్రసాద నివేదనలు హోమములు నిర్వహించిన తర్వాత సుదర్శన పెరుమామిళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు కార్యక్రమాన్ని ఘనంగా ఏర్పాటు చేశారు. అనంతరం రాత్రి పెద్ద పల్లకీ వాహనంపై స్వామివారి గ్రామ తిరువీధి సేవ గోవింద నామస్మరణతో నిర్వహించడం జరిగింది. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా సాయంత్రం గం,, 5-30ని,, కు గోదాదేవి అమ్మవారి ఆలయంలో లక్ష్మీ సహస్రనామ అష్టోత్తర శతనామ కుంకుమ పూజలు నిర్వహించారు.

## వినియోగదారులకు ఉచితంగానే ఇసుక

**రవాణా, ఆపరేషనల్ ఛార్జెస్ మినహా ఎలాంటి రుసుము ఉండదు**

**జిల్లాలో అవసరాలకు సరిపడా ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు**

**పోలీస్ కమిషనర్ తో కలిసి విలేకరుల సమావేశంలో ఉచిత ఇసుక విధానంపై మాట్లాడిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్**

**ఇసుక అక్రమ రవాణా, అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక**

**ఫిర్యాదుల స్వీకరణ, సహకారం అందించేందుకు అందుబాటులోకి టోల్ ఫ్రీ నెం.0891 2590100**

**నిఘా ఉంచేందుకు వీలుగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీ**



విశాఖపట్నం, అక్టోబర్, 06, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు, ఆదేశాలకు అనుగుణంగా జిల్లాలోని ప్రజలకు ఉచితంగానే ఇసుక సరఫరా చేస్తున్నామని, రవాణా, ఆపరేషనల్ ఛార్జెస్ తప్ప ఎలాంటి రుసుము విధించటం లేదని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ స్పష్టం చేశారు. పాలసీకి విరుద్ధంగా ఎవరు వ్యవహరించినా, అక్రమాలకు, అవకతవకలకు ఎవరు పాల్పడినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లా ప్రజల అవసరాల మేరకు రోజువారీ డిమాండ్ కు అనుగుణంగా 3,000 టన్నుల ఇసుకను పక్క జిల్లాల నుంచి తెప్పించేందుకు ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. ఉచిత ఇసుక విధానం, ఆన్లైన్ బుకింగ్ ప్రక్రియ, రీచ్ లు ఇతర అంశాలపై కలెక్టరేట్ వీసీ హాలులో పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడారు. సెప్టెంబర్ 20 నుంచి అన్ని సచివాలయాలు, ఆన్లైన్ పోర్టల్ ద్వారా ఇసుక ఆన్లైన్ బుకింగ్ ప్రక్రియను అందుబాటులోకి తీసుకొచ్చామని తద్వారా ఇప్పటి వరకు 442 బుకింగ్ లు జరగ్గా.. 357 బుకింగులకు 7,000 టన్నుల ఇసుక సరఫరా చేశామని వివరించారు. బల్క్ ఆర్డర్లు 103 జరగ్గా సాంకేతిక కారణాలతో ఇవ్వలేదని.. వారందరికీ రెండు, మూడు రోజుల్లో ఇసుక సరఫరా చేసేలా ఏర్పాట్లు చేశామని చెప్పారు. జిల్లాలో డిమాండ్ మేరకు ఇసుక అందజేసేందుకు చర్యలు తీసుకున్నామని.. ఈస్ట్ గోదావరి, పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలను అనుసంధానం చేశామని వెల్లడించారు. ఆయా జిల్లాల్లో గుర్తించిన రీచ్ ల ద్వారా ప్రజలు ఇసుక పొందవచ్చని సూచించారు. సవరించిన పాలసీ ప్రకారం రెండు పద్ధతుల్లో ఇసుక బుక్ చేసుకోవచ్చని... ఒకటి ప్రభుత్వమే అన్ని ఏర్పాట్లు చేసి వినియోగదారుడి ఇంటి వద్దకే ఇసుక అందిస్తుందని, రెండో పద్ధతిలో వినియోగదారుడు సొంత వాహనం ఏర్పాటు చేసుకుంటే రవాణా ఛార్జీలు మినహాయింపు ఉంటుందని స్పష్టం చేశారు. 24/7 ఆన్లైన్ బుకింగ్ (%ఖఅస.ఖజూ.స్త్రశీజ.ఱఅ%) విధానం అందుబాటులోకి వస్తుందని, ఈ మేరకు అన్ని స్థాయిల్లో సిబ్బందికి, అధికారులకు శిక్షణ కూడా అందజేశామని చెప్పారు. జిల్లాలో డిపో కన్నా.. బయట నుంచి తెచ్చుకుంటేనే ప్రయోజనాలు ఎక్కువగా ఉన్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. రాజమహేంద్రవరం నుంచి విశాఖపట్నానికి 190 కి.మి. దూరం అండగా 20 మెట్రిక్ టన్నుల ఇసుక తెచ్చుకునేందుకు రూ.19,000 అవుతుందని సోదాహరణంగా వివరించారు. దూరాన్ని బట్టి ధరలు మారుతాయని, ఈ విషయాన్ని అందరూ గమనించాలని విజ్ఞప్తి చేశారు.

**అక్రమాలకు పాల్పడితే రెండేళ్ల వరకు జైలు, జరిమానా**

ఇసుక అక్రమంగా తరలించినా, నిల్వ ఉంచినా రెండేళ్ల వరకు జైలు శిక్ష, జరిమానా ఉంటుందని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ హెచ్చరించారు. వీటిపై నిత్యం నిఘా ఉంచేందుకు రెవెన్యూ, పోలీస్, మైన్స్ అండ్ జియోలజీ, పంచాయతీ రాజ్ విభాగాల అధికారులతో ప్రతేక టాస్క్ ఫోర్స్ కమిటీ నియమించినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి రెండు తప్పులకు జరిమానా ఉంటుందని, మూడో సారి తప్పు చేస్తే రెండేళ్ళ జైలు శిక్షతో పాటు, జరిమానా విధించే అవకాశం ఉందని హెచ్చరించారు. ఫిర్యాదుల స్వీకరణ, సలహాలు, సూచనలు అందించేందుకు, సమాచారం ఇచ్చేందుకు గాను ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రత్యేక టోల్ ఫ్రీ నెం.0891 2590100 ను అందుబాటులోకి తీసుకొస్తున్నామని వివరించారు. అక్రమాలకు అరికట్టేందుకు వీలుగా ఒక వినియోగదారుడు వారంలో ఒక్కసారే రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటు కల్పించామని పేర్కొన్నారు. ఆధార్ బేస్డ్ బుకింగ్ ఉంటుందని చెప్పారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు

# భక్తి గీతాలు.... ఆధ్యాత్మిక నృత్యాలు....!

### భక్త జనసంద్రమైన కొయ్యూరు కనకదుర్గ ఆలయం

కొయ్యూరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త



మండల కేంద్రమైన కొయ్యూరు శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దసరా దేవి శరన్నవరాత్రుల సందర్భంగా భక్త జనసంద్రంగా మారుతుంది. నాలుగో రోజైన ఆదివారం అమ్మవారు లలితాదేవి అలంకరణలో దర్శనమివ్వగా, భక్తులు చూసి తరించిపోయారు. మండల కేంద్రం చుట్టుపక్క గ్రామాలే కాకుండా, మండల ఇతర ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో ప్రతిరోజు భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించుకుంటున్నారు. ఆలయ ప్రాంగణమంతా భవాని భక్తులతో సందడిగా మారుతుంది. ఆలయ ధర్మకర్త ఎం వి వి ప్రసాద్ నేతృత్వంలో ఆలయ కమిటీ సభ్యులు అనిశెట్టి చిరంజీవి, మేడిబోయిన చక్రరావు, మొట్టడం రాజశేఖర్, అనిశెట్టి నాగేశ్వరరావు అలాగే భవాని భక్తులు తోట దొరబాబు, బగ్గ దుర్గాప్రసాద్, కాటం రాము, శివ తదితరుల సమక్షంలో ఆదివారం రాత్రి ఆలయం వద్ద మహిళా భక్తులు భక్తి గీతాలకు, ఆధ్యాత్మిక నృత్యాలు తోడై చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. కాగా దేవీ నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా ఆలయం వద్ద సోమవారం సారె పండగ నిర్వహించి, అటుపై భారీ అన్న సంతర్పణ నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు, భవాని భక్తులు ఏర్పాటు చేస్తున్నారు.

## ఆగిన లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ... డ్రైవర్ మృతి

కశింకోట అక్టోబర్, 06, ప్రభాతవార్త



మండలంలోని బయ్యవరం సమీపంలో తుని నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఆగి వున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ గుత్తిలి జగన్మోహన్ రావు (50)అక్కడకి అక్కడే మృతి చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు.మృతుడు పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం ఎల్లపాకూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. కశింకోట సిఐ అల్లుడుస్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అరకులోని బొర్రా గుహలను సందర్శించిన రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్

### ప్రకృతి రమణీయతకు అల్లూరి సీతారామరాజు జిల్లా నెలవని పేర్కొన్న మంత్రి
### గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా పర్యాటక అభివృద్ధి కుంటుపడిందని విమర్శ

అనంతగిరి, అక్టోబర్, 06, ప్రభాతవార్త



అల్లూరి సీతారామరాజు: గిరిజన సంస్కృతీ, సంప్రదాయాలతో పాటు అద్భుతమైన ప్రకృతి సౌందర్యానికి, పర్యాటకానికి అల్లూరి సీతారామరాజు జిల్లా చిరునామాగా నిలిచిందని మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. ఆదివారం విశాఖ పర్యటన అనంతరం అల్లూరి సీతారామరాజు జిల్లాలోని ప్రముఖ పర్యాటక కేంద్రమైన బొర్రా గుహలను సందర్శించారు. త్వరలోనే పర్యాటక సీజన్ ప్రారంభమవనున్న నేపథ్యంలో స్థానికంగా చేపట్టాల్సిన పనుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రకృతి ప్రేమికులను కట్టిపడేసే, మంత్రముగ్ధులను చేసే పర్యాటక ప్రాంతాలను మరింత ఆకర్షణీయంగా తీర్చిదిద్దాలని సూచించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ విశాఖపట్నంలో ఏపీ టూరిజం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ద్వారా చేపట్టిన యాత్రి నివాస్, ఇతర పర్యాటక కేంద్రాలను సందర్శించిన అనంతరం కూటమి నేతలతో కలిసి బొర్రా ప్రాంతంలోని జంగిల్ బెల్స్ లో అభివృద్ధి పనులను పరిశీలించనున్నారు. గత ప్రభుత్వ అక్రమాలు, అనాలోచిత నిర్ణయాల వల్ల అద్భుతమైన జంగిల్ బెల్స్ రిసార్ట్ ఎందుకు పనికిరాకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం నాటి ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లపై విమర్శల మీద పెట్టిన దృష్టి పర్యాటకం మీద పెట్టి ఉంటే బాగుండేదని అభిప్రాయపడ్డారు. ప్రస్తుతం ఆ రిసార్ట్ ఐదేళ్ల నిర్లక్ష్య పాలనకు సాక్ష్యంగా నిలిచిందన్నారు. రిసార్ట్ లో రూమ్స్ పాడయ్యాయని, నివాసానికి అనుగుణంగా లేకుండా పోయాయన్నారు. పర్యావరణ పర్యాటకానికి ప్రాధాన్యతనిచ్చే ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి అటవీ శాఖ అధికారులతో సమస్యలను చేసుకొని ముందుకు వెళ్తాల్సి ఉందన్నారు. పర్యాటకాన్ని పట్టించుకోకుండా గత ఐదేళ్లలో ముఖ్యమంత్రి, మంత్రులు ఏం చేశారని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ప్రశ్నించారు.మంత్రి వెంట జనసేన పార్టీ అరకు పార్లమెంట్ ఇంచార్జి డా.వంపూరు గంగులయ్య, అరకు టి డి పి ఇంచార్జి దొన్నుదొర పర్యాటక శాఖ అధికారులు,టిడిపి,జనసేన పార్టీలకు చెందిన నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రహదారి నిర్మాణం లో పూర్తి కాని పనులు



రాజవొమ్మంగి అక్టోబర్, 06, ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో అప్రోచ్ రోడ్లు, డ్రైనేజ్ నుండి వృధా నీరు పోవడానికి ఏర్పాటు చేయాల్సిన తూరలు పూర్తి చేయడం లేదని స్థానికులు అంటున్నారు. జడ్డంగి లో వృధా నీరు అంతా చేరే ఏడూ భ్రమ్మ తల్లి ఆలయం వద్ద తూరలు తెచ్చి అక్కడ పెట్టి వదిలి వేశారు. గ్రామాలు నుండి జాతీయ రహదారికి చేరే ప్రాంతంలో అప్రోచ్ రోడ్లు ఏర్పాటు చేయలేదు. జాతీయ రహదారి నిర్మాణం లో తొలగించిన బ్రాగునీటి చేతిపంపులు స్థానంలో నూతనంగా ఏర్పాటుపై నేటికీ స్పష్టత లేదు. అప్రోచ్ రోడ్లు వేయడం వలన వేగ నియంత్రణకు దోహదపడుతుంది.

## నవరాత్రి ఉత్సవాల్లో... కుంకుమ పూజలు



గొలుగొండ అక్టోబర్, 06 ప్రభాతవార్త

దేవి శరన్నవరాత్రుల సందర్భంగా ఏ ఎల్ పురం శ్రీశ్రీశ్రీ దుర్గా మల్లేశ్వరి ఆలయంలో సామూహిక పూజలు జరిపించారు. అర్చకులు శ్రీ కాశీభట్ల దక్షిణామూర్తి శర్మ ఆధ్వర్యంలో 108 జంటలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు. నవరాత్రి ఉత్సవాలలో భాగంగా పూజలు జరిపిస్తున్నట్లు తెలిపారు. అలాగే పాత కృష్ణా దేవిపేటలో అగ్గిగుండం ఏర్పాటు చేసి భక్తులచే మొక్కులు సమర్పించారు. అగ్గిగుండం లో పలువురు భక్తులు నడిచి తమ మొక్కులను తీర్చుకున్నారు. కార్యక్రమంలో భవాని భక్తులతో పాటు స్థానిక ప్రజలు అమ్మవారికి పూజలు అందించారు.

# వికసించి విరబూసిన అరుదైన బ్రహ్మకమలం



ముంచంగిపుట్టు, అక్టోబర్, 06 ప్రభాతవార్త

హిందు సాంప్రదాయ ప్రకారం మహాశివునికి అత్యంత ప్రీతిప్రాత్రమైన బ్రహ్మ కమలం సాధారణంగా శీతల ప్రాంతాలైన హిమాలయాల్లో మాత్రమే వికసించే అరుదైన పుష్పాలు. ఆ అరుదైన బ్రహ్మ కమలాలు అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచింగిపుట్టు మండలం, కించాయిపుట్టు పంచాయితీ ముంచింగిపుట్టు గ్రామానికి చెందిన పిడిమి అప్పన్న ఇంటి పెరట్లో విరబూశాయి. రెండు వారాల క్రితం మొక్కలో చిన్నచిన్న మొగ్గలు ఏర్పడి శనివారం రాత్రి పువ్వులన్నీ వికసించి విచ్చుకుని సుగంధ సువాసన వెదజల్లింది. మరల ఆదివారం సూర్యోదయానికి ముందు పువ్వులన్నీ వాడిపోయింది. హిమాలయాల్లో మాత్రమే వికసించే ఈ బ్రహ్మకమలం తమ ఇంటి ఆవరణలో విరబూయడంతో వారి సంతోషానికి అవధులు లేకుండా పోయింది. తమకు కలిసొచ్చిన అదృష్టంగా భావిస్తూ బ్రహ్మకమలం పుష్పానికి పలువురు ఇచ్చి, కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు.

చూపరులను కనువిందు చేస్తున్న బ్రహ్మ కమలం.

అరుదైన బ్రహ్మకమలం అప్పన్న ఇంటి ఆవరణలో రాత్రి వేళల్లో పుష్పాలు విచ్చుకుని కొన్ని మీటర్ల వరకు సువాసన వెదజల్లుతూ చూపరులను కనువిందు చేస్తోంది. బ్రహ్మ కమలం విరబూయడానికి సాధారణంగా 20 నుండి 25 రోజుల సమయం పడుతుంది. బ్రహ్మ కమలం రాత్రి మాత్రమే విరబూస్తుంది. కమలం విరబూసిన సమయంలో వెదజల్లే సువాసన కొన్ని మీటర్ల వరకు వ్యాపించడం దాని ప్రత్యేకతగా చెప్పుకుంటారు. విరబూసిన బ్రహ్మ కమలం కొన్ని గంటలు మాత్రమే విచ్చుకొని తర్వాత వాడిపోతుంది. బ్రహ్మ కమలాన్ని తిలకించడానికి స్థానికులు పెద్ద ఎత్తున పిడిమి అప్పన్న ఇంటికి తరలివెళ్లారు. బ్రహ్మ కమలాన్ని దర్శించుకుని భక్తిభావాన్ని చాటుకున్నారు.



## నేడు రెండు పంచాయితీల్లో ఉపాధి హామీ గ్రామసభలు : ఏ. పి.ఓ సురేష్ కుమార్

రాజవొమ్మంగి అక్టోబర్, 06, ప్రభాతవార్త

సోమవారం దూసరపాము, తంటికొండ పంచాయతీ కేంద్రాల్లో ఉపాధిహామీ పథకంలో 2025 -26 పనులు గుర్తింపు పై అవగాహనకై గ్రామసభలు జరుగుతాయని ఏ. పి.ఓ సురేష్ కుమార్ తెలిపారు.

## లలితా త్రిపురసుందరీదేవికి పూజలు

రాజవొమ్మంగి అక్టోబర్, 06, ప్రభాతవార్త



దేవీశరన్నవ రాత్రులలో భాగంగా ఆదివారం లలితా త్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి కట్టె పొంగలిని నైవేద్యంగా పెట్టి పూజలను చేశారు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుల మిళితమైన రూపమే లలితా త్రిపుర సుందరీదేవి అని పండితులు ఉవాచ. మండలంలో శరభవరం, కిర్రాబు, లబ్బర్తి, రాజవొమ్మంగి, దూసరపాము, గింజర్తి, వట్టిగెడ్డ, జడ్డంగి, చెరుకుంపాలెం, వైకుంఠపురం, అమినాబాద్ కాలనీ, చికిలింత, పలుగ్రామాల్లో దసరా పూజలను చేస్తున్నారు.

## మాజీ ఎంపీ పప్పల చలపతిరావును కలిసిన టీడీపీ జిల్లా అధ్యక్షులు బత్తుల తాతయ్య

ఎలమంచిలి, అక్టోబర్, 06, ప్రభాతవార్త



జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బత్తుల తాతయ్య బాబు ఆదివారం సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావును పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా ఈనెల 10వ తారీఖున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్నానని ఈ కార్యక్రమానికి చలపతిరావును ఆహ్వానం అందించారు అనంతరం పప్పల చలపతిరావు స్థానిక నాయకులు తాతయ్య బాబును సత్కరించారు ఈ సందర్భంగా నియోజకవర్గంలో సమస్యలు ఏమైనా ఉంటే తెలియజేయాలని పార్టీ జాతీయ అధ్యక్షుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తెలియజేస్తానని స్థానిక నాయకులు కార్యకర్తలకు హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర సెక్రెటరీ ధూళి రంగనాయకులు, ఆడారి రమణబాబు ఆదిమూర్తి, రమణబాబు తదితరులు పాల్గొన్నారు

# మినీమండలంగా చేయండి..

## లేదా చింతపల్లిలో కలపండి

### దౌనూరు,చిట్టింపాడు,గదబ పాలెం,మూలపేట పంచాయతీ ప్రజల తీర్మానం

కొయ్యూరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త



మండలంలోని దౌనూరు, చిట్టింపాడు, గదబపాలెం, మూలపేట పంచాయతీలను మినీ మండలం గా ఏర్పాటు చేయాలని, అలా కాని పక్షంలో దగ్గరలోని చింతపల్లి మండలంలో విలీనం చేయాలని ఈ పంచాయతీల ప్రజల తరఫున సిపిఎం శాఖ సమావేశంలో ఆదివారం తీర్మానం చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి సభ్యులు బోనంగి చిన్నయ్య పడాల్ ఆధ్వర్యంలో ఆదివారం కుమ్మర్ల శాఖ సమావేశం నిర్వహించారు. ఈ నాలుగు పంచాయతీల పరిధిలోని 27 గ్రామాల ప్రజలు సుమారు పదివేల మంది జనాభా మండల కేంద్రమైన కొయ్యూరు వెళ్లాలంటే నర్సీపట్నం, గొలుగొండ మండలాలు దాటి సుమారు 80 కిలోమీటర్లు ప్రయాణం సాగించాల్సి వస్తుందని, ఇది ఈ నాలుగు పంచాయతీల ప్రజలకు ఆర్థిక భారంతోపాటు, సమయభావంగా మారుతోందని ఈ శాఖ సమావేశంలో చర్చించారు. ఈ సమస్య పరిష్కారానికి నాలుగు పంచాయతీలను మినీ మండలం గా ఏర్పాటు చేయాలని, లేదా దగ్గరలోని చింతపల్లిలో విలీనం చేయాలని ఏకగ్రీవంగా సభ్యులంతా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు వై.అప్పలనాయుడు, సత్తిబాబు, చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం....

### చిన్నతనంలో పాఠశాలలో చదువుకునే సమయంలో చేసిన చిలిపి చేష్టలు, గత స్మృతులు గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురైన పూర్వ విద్యార్థులు...

ముంచంగిపుట్టు, అక్టోబర్, 06 ప్రభాతవార్త



1995 96 బ్యాచ్ సిహెచ్ స్కూల్ పూర్వ విద్యార్థులు కుటుంబ సమేతంగా ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు .మండలంలోని పాడ్రుపుట్ కన్వెన్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా ఆ బ్యాచ్ లో మృతిచెందిన 11 మంది స్నేహితులకు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ చిన్నతనం నుండి మనతో పాటు పదవ తరగతి వరకు చదువుకొన్న మిత్రులు చనిపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఈ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం ద్వారా రానున్న రోజుల్లో మన బ్యాచ్ మిత్రులకు ఎవరికి కష్టం వచ్చినా ప్రతి ఒక్కరు ఆదుకోవాలని, కష్టసుఖాల్లో పాలుపంచుకుని ఆర్థికంగా సామాజికంగా సేవా కార్యక్రమాలు చేయాలని వారు కోరారు. ప్రతి ఒక్కరూ భవిష్యత్తులో ప్రతి కార్యక్రమానికి అందరూ హాజరయ్యి ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి ఆనందంగాగడిపారు.28 సంవత్సరాల తర్వాత అందరూ ఒకచోట కలుసుకోవడం తో చిన్నతనంలో పాఠశాల లో చదువుకునే సమయంలో చేసిన చిలిపి చేష్టలు, గత స్మృతులు గుర్తుచేసుకొని భావోద్వేగానికి గురయ్యారు. ఈ

## సభ్యత్వ నమోదుపై రాష్ట్రసంఘటన మంత్రి పర్యవేక్షణ

### పెద్ద సంఖ్యలో హాజరైన మండల బిజెపి నేతలు

కొయ్యూరు, అక్టోబర్, 06, ప్రభాతవార్త



మండలంలో జరుగుతున్న బిజెపి సభ్యత్వనమోదు కార్యక్రమాన్ని బిజెపి రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ జీ ఆదివారం పర్యవేక్షించారు. ఇందులో భాగంగా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని మండల బిజెపి నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు సూచించారు. అల్లూరి జిల్లా వ్యాప్తంగా సందర్శించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పర్యవేక్షించనున్నట్లు మధుకర్ జీ తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాడేరు అసెంబ్లీ ఇన్చార్జ్ కూడా కృష్ణారావు, అల్లూరి జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణ,బిజెపి మండల అధ్యక్షులు మురుకుర్తి అప్పలరాజు, గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షులు అరిమెల రాజు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రేమల చంద్రరావు, కొయ్యూరు మండల ప్రధాన కార్యదర్శి కొర్ర త్రినాథ్, కూడా కర్రయ్య,మాదల శ్రీను, సన్యాసిరావు, గాలి దేవుడు తదితరులు పాల్గొన్నారు.

## రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహిళలకు

# ఎంబ్రాయిడరీ శిక్షణ తరగతులు...

### ట్రైనింగ్ అనంతరం కుట్టు మిషన్లు పంపిణీ....

అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త



స్థానిక న్యూకాలనీలో గల రోటరీ క్లబ్ హాల్లో అనకాపల్లి రోటరీ క్లబ్ కోల్ ఇండియా లిమిటెడ్, సి ఎస్ ఆర్ ప్రాజెక్ట్ సంయుక్తంగా నిర్వహిస్తున్న మహిళలకు కుట్టు మిషన్ల శిక్షణ తరగతులు ప్రారంభమయ్యాయి. సెంటర్లో 15మందికి ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్ల శిక్షణ ఇస్తున్నారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ ఎస్ రాజేష్, సెక్రెటరీ దేవత అనిల్ మాట్లాడుతూ సుమారు 14 రోజులు శిక్షణ తరగతులు ఉంటాయని, శిక్షణ పూర్తయిన తర్వాత 15 మందికి ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్లను ఈనెల 17వ తారీకున ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ దత్తి సుబ్బారావు చేతుల మీదుగా వారికి అందజేస్తామని తెలిపారు. ఒక్కో ఎంబ్రాయిడరీ కుట్టు మిషన్ విలువ సుమారు 30,000 ఉంటుందని, రోటరీ క్లబ్ ద్వారా ఈ 15 మందికి ఉపాధి కల్పిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఎంబ్రాయిడరీ మిషన్లు రోటరీ క్లబ్ కి అందించి అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తున్న కోల్ ఇండియా లిమిటెడ్ వారికి క్లబ్ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కడిమి శెట్టి సతీష్, అచ్యుత్ రామయ్య, రమణాజీ, సర్వారావ్ , జమిందార్ , మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## అన్నపూర్ణా దేవి అలంకరణలో అమ్మవారు

అనకాపల్లి, అక్టోబర్, 06, ప్రభాతవార్త



గవరపాలెం శతకం పట్టు లో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి మహోత్సవంలో భాగంగ ఆదివారం అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారికి ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో అలంకరణ జరిగింది. రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ %c% పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో, ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పీవి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆగిన లారీని ఢీకొన్న ఆర్టీసీ బస్సు ... డ్రైవర్ మృతి



కశింకోట అక్టోబర్, 06, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం సమీపంలో తుని నుంచి విశాఖపట్నం వైపు వెళ్తున్న జాతీయ రహదారిపై ఆదివారం తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఆగి వున్న లారీని ఆర్టీసీ బస్సు ఢీకొన్నది. ఈ ప్రమాదంలో ఆర్టీసీ డ్రైవర్ గుత్తిలి జగన్మోహన్ రావు (50)అక్కడకి అక్కడే మృతి చెందగా, బస్సులో ప్రయాణిస్తున్న ఏడుగురికి స్వల్ప గాయాలు అయ్యాయి. వారిని అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి తరలించారు.మృతుడు పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం ఎల్లపాకూరు గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. కశింకోట సిఐ అల్లు స్వామి నాయుడు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అష్ట ఐశ్వర్యాలను సిద్ధించే
# లలిత త్రిపుర సుందరి
### లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు అమ్మవారు దర్శనం



**మాధవధార, అక్టోబర్, 06, ప్రభాతవార్త**

మాధవధార,సీతాన్నాగార్డెన్స్ లో శ్రీ గాయత్రీదేవి శ్రీ కనకమహాలక్ష్మి శ్రీ కనకదుర్గ దేవి ఆలయం లో కనకదుర్గమ్మ శరన్నవరాత్రి ఉత్సవాలులో భాగంగా ఆదివారం నాడు లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఆదివారం కావడంతో భక్తులు వేకువ జాము నుంచే పెద్ద ఎత్తున్న అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ ధర్మ కర్త కీర్తి అన్నిరకాల ఏర్పాట్లు చేసారు. ఈ సందర్భంగా కీర్తి మాట్లాడుతూ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా కన్నులపండువగా జరుగుతున్నాయని,నిత్య పూజలు అందుకుంటూ రోజుకో అలంకరణలో దర్శనమిస్తున్న కనక దుర్గా దేవీని కొలిచి భక్తులు అమ్మవారి కటాక్షాన్ని పొందాలని అన్నారు. త్రిమూర్తుల కన్నా పూర్వం నుంచే ఉన్నది కాబట్టి త్రిపుర సుందరి అని పిలువబడుతుందని,శ్రీచక్ర అధిష్టాన శక్తిగా,పంచదశాక్షరీ మహామంత్రాధి దేవతగా తనని కొలిచే భక్తులను,ఉపాసకుల్ని లలితా త్రిపుర సుందరీ దేవి అనుగ్రహిస్తుందని అన్నారు. ఆలయ ఆవరణలో తీర్థ ప్రసాదాలను భక్తులకు అందజేశారు.

## రాజరాజేశ్వరి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు

**విశాఖపట్నం, అక్టోబర్, 06, ప్రభాతవార్త**



విశాఖపట్నం వన్ టౌన్ కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 147 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో జరుగుచున్న శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా నాల్గవ రోజైన ఆదివారం నాడు అమ్మవారు రాజరాజేశ్వరి దేవి రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయంలో తెల్లవారుఝామున మూలవిరాట్ కు శుద్ధ జలము, పాలు, పెరుగు, గంధం, వివిధ రకాల సుగంధ ద్రవ్యములు మరియు పండ్ల రసములతో కలిసి మొత్తం 108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా రాజరాజేశ్వరి దేవి అవతార రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించినట్లు దేవాలయ అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు తెలిపారు.

ఆలయ మండపంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి దేవాలయ సంఘ మహిళా సభ్యులు లలితా సహస్రనామం పారాయణం గావించిన పిదప సుమారు 108 మంది కన్యలచే సామూహికంగా కన్యల పూజలు నిర్వహించారు. పూజలకు దేవాలయ సంఘ మహిళా సభ్యులు కట్టమూరి ప్రసన్న, కె. దంతేశ్వరి, పాలూరి స్వర్ణలత, బాదం కమలశ్రీ, కుంచం సత్యవతి, సి. విశాల, సి.వి.సుజాత, కె. శైలజ తదితరులు ఏర్పాట్లు చేశారు.

**కన్యలపూజ విశిష్టత:**

కన్యలపూజల విశిష్టత గురించి దేవాలయ అర్చకులు చంద్రమౌళి గంగాధర మల్లేశ్వర శర్మ వివరిస్తూ కన్యకాపరమేశ్వరి అమ్మవారిని కన్యలు భక్తిశ్రద్ధలతో పూజించిన ఎడల త్వరలో వారి మనోభీష్టములుయిన వివాహము లేదా చదువు తప్పకుండా నెరవేరతాయని భక్తుల ప్రగాఢ విశ్వాశమని తెలిపారు. ఆలయ మండపంలో సామూహిక కుంకుమ పూజల అనంతరం సాంప్రదాయ వస్త్రధారణలో కన్యలందరూ కలశములు చేతపట్టుకుని కనకమహాలక్ష్మి , సీతారామస్వామి, శివాలయం దేవాలయం ల మీదుగా గ్రామప్రదక్షిణ చేసి అమ్మవారి దేవాలయం చేరుకుని కన్యకాపరమేశ్వరి ఉత్సవమూర్తికి అభిషేకం చేశారని తెలిపారు. ప్రత్యక్షంగా భక్తులు అమ్మవారిని దర్శించుకుని పూజాదికాలతో పాటు పరోక్ష పద్ధతిలో తమ గోత్రనామాలు ముందుగా నమోదు చేసుకున్న సుమారు 400 మంది భక్తుల పేరిట పూజాదికాలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్లు శ్రీయుతులు కడిమిశెట్టి వెంకటరమణ, వెదుళ్ళపల్లి శ్రీనివాసరావు, పూసర్ల సంజీవి లు తెలిపారు. అధిక సంఖ్యలో తరలి వచ్చిన భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాటు చేశారు. సాయంత్రం దేవాలయ ప్రాంగణంలో ప్రతిష్టించిన వాసవి కనకదుర్గాదేవికి ప్రత్యేక కుంకుమ పూజలు, హోమం నిర్వహించారు. అనంతరం శ్రీమతి తంగేటి మంగామని వారి బృందం చే వెంకటేశ్వర గానామృతం కార్యక్రమం కడు రమ్యంగా నిర్వహించారు. సోమవారం నాడు అమ్మవారికి అన్నపూర్ణ దేవి రూపంలో అలంకరణ మరియు మహిళలచే సామూహిక కైలాసగౌరీ పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ వర్గాలు తెలిపాయి

## శ్రీశ్రీశ్రీ లలిత త్రిపురసుందరిదేవిగా విజయ దుర్గమ్మ అమ్మవారు
### లక్ష గాజులతో అమ్మవారికి ప్రత్యేక పూజలు



**గాజువాక, అక్టోబర్, 06, ప్రభాతవార్త**

విశాఖ పశ్చిమ నియోజకవర్గం 58 వ వార్డు గాజువాక డిపో రోడ్డు సమీపంలో ఉన్న శ్రీ విజయ దుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రీదేవి శరన్నవ రాత్రులు మహోత్సవాలు ఆలయ వ్యవస్థాపకులు, డిపో యూనియన్ సెక్రటరీ పిల్ల శంకర్రావు ఆధ్వర్యంలో అంగరంగ వైభోత్సవముగా జరుగుతున్నాయి. విజయదుర్గ అమ్మవారిని 4వ రోజు అదివారం శ్రీ లలితా త్రిపుర సుందరి దేవికగా అలంకరించారు. లక్ష గాజులతో ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు పూజ నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం ఐదు గంటల నుంచి 108 అఖండ జ్యోతి కాగడాలను చేతపట్టి అమ్మవారి పురవీధుల్లో సారే ఊరేగింపు ఘనంగా చేపడుతున్నట్లు ఆలయకమిటీ తెలిపింది. భక్తులకు ఎటు వంటి ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ ప్రతినిధి, వ్యవస్థాపకులు పిల్ల శంకర్రావు తెలిపారు. రాత్రి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకుంటున్నాయి.

## ఘనంగా వాకర్స్ కేబినెట్ కౌన్సిల్ మీటింగ్
### పీఆర్వో కమల్ బైడ్‌కు ఘన సత్కారం




**ఎంవీపీ కాలనీ, , అక్టోబర్, 06, ప్రభాతవార్త**

నగరంలోని ఎంవీపి కాలనీలో ఉన్న ఐఐఎం క్యాంపస్ లో ఆదివారం వాకర్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్-101 గవర్నర్ కె.రంగారావు అధ్యక్షతన కేబినెట్ 3వ కౌన్సిల్ మీటింగ్ జరిగింది. ఈ సందర్భంగా వాకర్స్ ఇంటర్నేషనల్ ఉద్యమంలో స్ఫూర్తివంతమైన పాత్ర పోషిస్తున్న ప్రముఖ సంఘ సేవకులు, వాకర్స్ ఇంటర్నేషనల్ పీఆర్వో కమల్ బైడ్ సేవల్ని కొనియాడుతూ ఆ సంస్థ ప్రతినిధులు ఆర్. సత్యనాథం, నందూరి రామకృష్ణ, ఉప్పలపాటి శుభ, కె.ద్వారకానాథ్, నరసింహారావు, చెక్కా అప్పారావు, వెంకటరాజు, నాగార్జున, సీహెచ్. శ్రీనివాసరాజు, వంశీ చింతలపాటి తదితరులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. ఈ సమావేశంలో 150మందికి పైగా వాకర్స్ క్లబ్స్ అధినేతలు పాల్గొనగా వారందరికీ పర్యావరణహితార్థం నార సంచుల్ని కమల్ బైడ్ బహూకరించారు.

## ఫ్యూజన్ బ్రిక్స్ కంపెనీలో వంటగ్యాస్ సిలిండర్ లీక్
### సంఘటనలో ముగ్గురికి తీవ్ర గాయాలు ఒకరు మృతి...
### వంట చేస్తుండగా గ్యాస్ లీక్ అయి ప్రమాదం సిఐ ధనుంజయరావు..











**ఎలమంచిలి, అక్టోబర్, 06, ప్రభాతవార్త**

ఎలమంచిలి మండలం లైను కొత్తూరు వద్ద ఫ్యూజన్ బ్రిక్స్ కంపెనీ లో శనివారం రాత్రి కార్మికులు తమ పని ముగించుకుని విశ్రాంతి భవనంలోకి వెళ్ళగానే వంట చేస్తుండగా ఒక్కసారిగా గ్యాస్ లీక్ అయిన సంఘటనలో ముగ్గురు తీవ్రంగా గాయపడినట్లు సీఐ ధనుంజయరావు తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే బ్రిక్స్ కర్మకారానికి చేరుకుని విచారణ చేపట్టామని విచారణ సందర్భంగా బ్రిక్స్ ఇటుకులు తయారు చేసే కంపెనీలో పనిచేస్తున్న వారు పని ముగించుకుని తమ రూమ్ లోకి వెళ్ళగా అప్పటికే గ్యాస్ లీక్ అయి ఉండగా వెంటనే మంటలు వ్యాపించాయని ఈ మంటలలో షెడ్డు పైభాగం ఎగిరి పడిపోయిందని ఈ ప్రమాదంలో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారని గాయపడిన ముగ్గురిని వెంటనే విశాఖపట్నం కెజిహెచ్ తరలించారని తెలిపారు. సంఘటన జరిగిన ప్రాంతాన్ని సిఐ ధనుంజయరావు అగ్నిమాపక అధికారి రాంబాబు రూరల్ ఎస్సై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టారు. గాయపడిన ముగ్గురు పరిస్థితి ప్రమాదకరంగా ఉందని 75% పైగా శరీరం కాలిపోయిందని తెలిపారు వీరిలో కేజీహెచ్ లో చికిత్స పొందుతూ ఒకరు మృతి చెందినట్లు సమాచారం మృతి చెందిన వారు బి కేశవరావు శ్రీకాకుళం జిల్లా ఇచ్చాపురం మండలం పాతపట్టు గ్రామానికి చెందిన వ్యక్తిగా సమాచారం . పూర్తి సమాచారం తెలియ రావలసి ఉంది...

## ఆకట్టుకున్న 'వినోదాల విందు'




**జగదాంబ అక్టోబర్ 6 ప్రభాతవార్త**

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ (విశాఖ మరియు హైదరాబాద్ ) నిర్వహించే "వినోదాల విందు 'స్థానిక పౌరగ్రంథాలయం. ద్వారకానగర్ లో అది వారం అనగా06.10.2024సాయంత్రం 6గం 30ని నుండి 8.30 ని వరకు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం లో భాగంగా కామెడీ స్కిట్స్.డ్రైవర్ ఉద్యోగం.పండగకి వస్తా. నైటీ. 6నెలలు. పెళ్ళాం కంట్రోల్. పక్కింటి ఆంజనేయులు. పెళ్లి చూపులు. దెయ్యాలు.ఫ్రిజ్. మొదలైన లఘు నాటికలు ప్రదర్శించారు నటించినవారు.ఎం వి. సుబ్రహ్మణ్యం.జబర్దస్త్ ప్రకాష్. డేవిడ్ రాజు.కుమారి.అడవిరాజు. భాను. రాజు. నాయుడు. పోర్ట్ శేషు.మల్లిక. శంకర్.అతిధులు గా నందూరి రామకృష్ణ. తిలక్ పట్నాయక్.సన్ మూర్తి. డి. నాగ రాజా రావు గార్ల చేతులు మీదుగాషాల్ తో కళాకారులను సత్కరించారు. నిర్వహణ ఎం వి సుబ్రహ్మణ్యం.

## అదరహో అనిపించిన వైజాగ్ జూ మారథాన్



**విశాఖపట్నం, అక్టోబర్, 06, ప్రభాతవార్త**

వైజాగ్ ట్రైల్ రన్నింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నగరంలో ని జూ పార్క్ వద్ద వైజాగ్ జూ మార్థాన్ 3వ ఎడిషన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జూ క్యూరేటర్ నందిని పాల్గొన్నారు అనంతరం నిర్వాహకులు రేస్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ చైతన్య మాట్లాడుతూ..ఇందిరా గాంధీ జూలాజికల్ పార్కు నుంచి ఈ మారథాన్ కార్యక్రమం ప్రారంభం అయింది అని, ఈ మార్గాల్లో నాలుగు రకాలు ఉన్నాయని 21 కే, 10 కే, 5కే,3 కే పేరిట ఈ పోటీలను నిర్వహించినట్టు తెలిపారు. ఈ మారథాన్‌లో సుమారు 1300 వరకు పాల్గొన్న క్రీడాకారులు, నగర ప్రజలు ముందుగా తమ పేర్లను %ఃఃః.ఔటీఖ.తీబఅ% ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోని ఈ మారథాన్ లో పాల్గొనడం జరిగింది అని చెప్పారు కోరారు..కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు యోగేష్, కార్యదర్శి ఎమ్.రవి, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**ఆనందపురం, అక్టోబర్, 06, ప్రభాతవార్త**

ఆనందపురం మండలంలోని గొట్టిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 - 2005 విద్యా సంవత్సరంలో చదివిన పదవ తరగతి విద్యార్థుల ఆదివారం కలుసుకున్నారు. నగరంలోని ఓ పార్కులో ఆత్మీయ కలయిక కార్యక్రమం ఏర్పాటు చేసుకొని అలనాటి పాత జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఒకరి నొకరు ఆప్యాయంగా పలకరించుకొని కుటుంబ యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కష్ట కాలంలో ఒకరికి ఒకరు సాయపడాలని అందరూ ప్రమాణం చేసుకున్నారు. పూర్వ విద్యార్థులు అశోక్, అప్పలనాయుడు, అలేఖ్య, దివ్య సారథ్యంలో కార్యక్రమం నిర్వహించారు.

## జివిఎంసిలో సోమవారం ప్రజా సమస్యల
# పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహణ
### నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి. - జివిఎంసి కమిషనర్ పి.సంపత్ కుమార్.





**విశాఖపట్నం అక్టోబర్, 06, ప్రభాతవార్త**

మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో, అన్ని జోనల్ కార్యాలయాలలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పిజిఆర్ఎస్ )కార్యక్రమం" 2024 అక్టోబరు 7 వ తేదీ సోమవారం ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించబడునని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, జివిఎంసి కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ పత్రికా ప్రకటన ద్వారా ఆదివారం తెలిపారు.కావున,నగరంలో పారిశుధ్యం, పట్టణ ప్రణాళిక విభాగం, మొక్కల విభాగం, రెవిన్యూ, యు సి డి, ఇంజినీరింగ్ మొదలగు జీవీఎంసీ విభాగాలకు సంబంధించిన సమస్యలపై నగర ప్రజలు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అర్జీల ద్వారా సమస్యలను తెలియపరుచుకోవచ్చునని నగర ప్రజలకు వారు తెలియచేశారు.

## ఉక్కు ప్రయివేటికరణకు వ్యతిరేకిస్తూ నిర్వహించిన
# మానవహారం విజయంతం
### ఉక్కు ప్రైవేటీకరణ అయితే భాధ్యత కూటమి ప్రభుత్వానిదే
### మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి




**గాజువాక,అక్టోబర్ 06,ప్రభాతవార్త:**

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో విశాఖ ఉక్కు ను పూర్తి సామర్థ్యం తో నడిపి సెయిల్ విలీనం చేయాలని కోరుతూ ఆదివారం ఉదయం 8 గంటల నుండి 10 గంటల వరకు అగనంపూడి నుండి పాత గాజువాక హై వే లో జరుగు మానవహారాన్ని జయప్రదం చేయాలనీ పిలుపు నిచ్చిన విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ కీ మద్దతుగా గాజువాక మాజీ శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి ,పెందుర్తి మాజీ శాసన సభ్యులు తిప్పల గురుమూర్తి రెడ్డి ,వై సి పి గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి,మాజీ డి సి ఎం ఎస్ చైర్మన్ పల్లా చిన్నతల్లి, అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులు అనపెద్ది మసేన్ రావు,మార్దుపూడి పరదేశి,రాజాన వెంకటరావు,గంధ్రేడ్డి రామునాయుడు,దుర్గమ్మ,పిట్టా రెడ్డి, గొందేశీ వెంకటరమణ,గొందేశీ ప్రభాకర్ రెడ్డి,నమ్మి రమణ,గుజ్జి గణపతి,జెర్రి పోతులు ముత్యాలు తదితరులు నిలిచి ఉద్యోగులు కాంట్రాక్టు కార్మికులు చేపట్టిన మానవహారంలో పెద్ద ఎత్తున కార్మికులు కుటుంబలతో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ 32 మంది ప్రాణాలు త్యాగలతో నిర్మించుకున్న స్టీల్ ప్లాంట్ ను పరిరక్షణ,పూర్తి సామర్థ్యంతో ఉత్పత్తి పునః నిర్మాణం కొరకు,మిగిలిన నిర్వాసితులకు ఉపాధి కోసం, సొంత గనులు కోసం,సెయిల్ లో విలీనం గత 1333 రోజులు గా ఎన్నో రకాలుగా పోరాటం చేస్తున్న కార్మికులకు వై ఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వైస్సార్ ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రైవేట్ కరణ కాకుండా అసెంబ్లీ తీర్మానం,జి వి ఎం సి తీర్మానం,123 మంది ఎం పి ల తో సంతకాలు సేకరణ,పార్లమెంట్ లో ప్రైవేట్ కరణ కు వ్యతిరేకంగా ప్లే కార్డ్స్ ప్రదర్శన,25 కిలోమీటర్లు జి వి ఎం సి గాంధీ విగ్రహం నుండి కూర్మన్నపాలెం టెంట్ వరకు రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి వేలాది మంది కార్యకర్తలతో పాదయాత్ర వంటి కార్యక్రమం ద్వారా కేంద్రం లో బి జె పి కి పూర్తి మెజారిటీ ఉన్న పై వత్తుడు తో ఇప్పటి వరకు ప్రైవేట్ కరణ కాకుండా అపుచేయుటం జరిగింది అని అన్నారు. కానీ ఇప్పటి కూటమి ప్రభుత్వం అధికారం లోకి వస్తే ప్రైవేట్ కరణ కాకుండా చేస్తామని మాయ మాటలుతో భారీ మెజారిటీ లతో గెలిపిస్తే కార్మికులను భయభ్రాంతులకు చేస్తూ ఉద్యోగులకు హెచ్ ఆర్ ఏ,ఎల్ ఎల్ టీ సి,ఎల్ టీ సి, ఈ ఎల్ ఎన్కేష్మెంట్, వంటివి కట్ చేసి జీతాలు లేకుండా చేసారని అన్నారు,అలాగే 4290 కాంట్రాక్టు కార్మికుపాస్ లు రద్దు చేసారని అన్నారు, ఇప్పటి కేంద్ర ప్రభుత్వం పూర్తిగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం పై ఆధారపడి ఉన్న వీరికి ఉన్న కేసులు బయపడి ఈ వి ఎం లు బాగోతం బయటపడకుండా స్టీల్ ప్లాంట్ ప్రైవేట్ కరణ ఆటంకాలు లేకుండా చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నేటి రమణ,గేదల మధుసూదన్ రెడ్డి,బొడ్డ గోవింద్,చిత్రాడ రమణ,ఎల్లేటి శ్రీను,వాసా అప్పలరెడ్డి,విల్లా రామ్ మోహన్ కుమార్,పంచదార్ల ఉగ్రం,టేకేటి వెంకటరమణ,ఊరుకుటి అప్పారావు ,ద్వారపూడి బ్రహం గొందేశీ నాగిరెడ్డి ,గొందేశీ సత్తి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గొలుగొండ గ్రామపంచాయతీలో...
# రెండు తాగునీటి బోర్ల నిర్మాణం



**గొలుగొండ అక్టోబర్, 06 ప్రభాతవార్త**

పంచాయతీలో ప్రజా అవసరాలకు అనుగుణంగా రెండు తాగునీటి బోర్లు నిర్మాణం చేసినట్లు గ్రామ సర్పంచ్ కసిపల్లి అప్పారావు తెలిపారు. గ్రామ సభలో తీర్మానం ప్రకారం స్థానిక వినాయకుని ఆలయం వద్ద ఒకటి, కాలనీలో నిర్మాణం చేసినట్లు తెలియజేశారు. వీటికి పంచాయతీలు నిధుల నుండి ఖర్చు చేస్తున్నామని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పారేపల్లి నాగేశ్వరరావు, గండేపల్లి రాము, కొల్లేటికుర్తి రమేష్, లోవ, వార్డు మెంబర్లు, బిజెపి నాయకులు గుమ్మడి గణేష్, తో పాటు స్థానిక యువకులు పాల్గొన్నారు.

## గొలుగొండ ఎక్సైజ్ స్టేషన్‌ను సందర్శించిన..
## డిప్యూటీ కమిషనర్ డి రామచంద్ర మూర్తి

**గొలుగొండ అక్టోబర్, 06 ప్రభాతవార్త**



ప్రొబిషన్ మరియు ఎక్సైజ్ శాఖ గొలుగొండ స్టేషన్ ను డిప్యూటీ కమిషనర్ డి రామచంద్ర మూర్తి ఆదివారం సందర్శించారు. నూతన మద్యం విధానంలో స్వీకరిస్తున్న దరఖాస్తులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో ఉన్న గొలుగొండ, నాతవరం మండలాల పరిధిలో 8 షాపులు కేటాయింపుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. ఈనెల తొమ్మిదో తేదీ సాయంత్రం ఐదు గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని అన్నారు. దరఖాస్తు రుసుము 2 లక్షలు గా నిర్ణయించామని దరఖాస్తు తో పాటు డిడి ని జతపరిచి 8 షాపులకు సంబంధించిన దరఖాస్తులను గొలుగొండ ప్రొఫెషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో అందజేయాలన్నారు. అలాగే ఏవైనా సందేహాలు ఉంటే స్థానిక స్టేషన్లో నివృత్తి చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9440902399 నెంబర్ కు సంప్రదించాలని అన్నారు. ఎక్సైజ్ ఎస్ ఐ రహీం, సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేలా టూరిజం పాలసీ

(మొదటి పేజీ నుంచి)

దక్షిణాది రాష్ట్రాల పర్యాటక మంత్రుల సదస్సులో హామీ ఇచ్చారని గుర్తుచేశారు. వైజాగ్ లో జరగాల్సిన సమావేశం భారీ వర్షాలు, వరదల వల్ల బెంగుళూరులో జరిగిందని పేర్కొన్నారు. ఏపీలో పర్యాటక అభివృద్ధికి అవసరమైన వనరులు పుష్కలంగా ఉన్నాయని, వాటిని మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్న విషయాన్ని తాను వెల్లడించానని మంత్రి వివరించారు. కేంద్ర ప్రభుత్వ పథకాలైన ప్రసాద్ ద్వారా టెంపుల్ టూరిజాన్ని, స్వదేశీ దర్శన్ ద్వారా ఎకో, అడ్వెంచర్ టూరిజం అభివృద్ధి చేయనున్నామని వెల్లడించారు. టెంపుల్ టూరిజంలో భాగంగా నంద్యాల జిల్లా శ్రీశైలం, బాపట్ల జిల్లా సూర్యలంక, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలను కలుపుతూ అఖండ గోదావరి, నంద్యాల జిల్లా సంగమేశ్వరం పరిసర ప్రాంతాల్లో ఐకానిక్ ప్రాజెక్టులను ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. స్వదేశీ దర్శన్ లో భాగంగా విశాఖ సమీపంలోని లంబసింగి, బొర్రా గుహలను దృష్టిలో ఉంచుకొని ప్రణాళిక రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. త్వరలోనే ఈ ప్రాజెక్టులను పట్టాలెక్కించనున్నామన్నారు.

**పర్యాటక రంగానికి పెద్దపీట.. పరిశ్రమ హెూదా**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు పర్యాటక రంగ అభివృద్ధిపై దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వహించిన పర్యాటక శాఖ సమీక్షా సమావేశంలో సైతం రాష్ట్రంలో పర్యాటక రంగానికి పెద్దపీట వేయాలని సూచించారు. పర్యాటక రంగానికి పరిశ్రమ హెూదా కల్పించడం శుభపరిణామమని పేర్కొన్నారు. పర్యాటకులను ఆకర్షించాలన్న ఉద్దేశంతో హాస్పిటాలిటీ, హెూటల్ యాజమాన్యాల కోరిక మేరకు రాత్రి వేళలో 11, 12 గంటల వరకు హెూటళ్ల కార్యకలాపాలు నిర్వహించుకునేలా ప్రభుత్వం సూత్రప్రాయ అంగీకారం తెలిపిందన్నారు. టూరిజం సర్క్యూట్ ల ఏర్పాటు చేసి, ఆహ్లాదకరమైన వాతావరణంలో రిసార్టులు, ఇతర వసతి సౌకర్యాలు, మౌలిక సదుపాయలు కల్పించి మూడు నాలుగు రోజులు పర్యాటక ప్రాంతంలో పర్యాటకులు ఉండేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. రాష్ట్రంలో అత్యధికంగా టెంపుల్ టూరిజం కోసం వచ్చే యాత్రికులే 90 శాతానికి పైగా ఉంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో టెంపుల్ టూరిజంతో పాటు ఎకో, అడ్వెంచర్, వెల్ నెస్, అగ్రి టూరిజంలను కలుపుతూ సర్క్యూట్ లను అభివృద్ధి చేసి పర్యాటకులు ఎక్కువ రోజులు ఉండేలా ప్రణాళికలు తయారు చేస్తామన్నారు. ఈ క్రమంలో తిరుపతి, శ్రీశైలం, బాపట్ల, గోదావరి జిల్లాల్లో, వైజాగ్ తీరంలో సర్క్యూట్ లు ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. తద్వారా ఆదాయం పెంపుకు కృషి చేస్తామన్నారు. టూరిజం పాలసీ ద్వారా పర్యాటక ప్రాంతాల్లో సరైన సదుపాయాల కల్పన, ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాయితీలు, వారిని ఆకర్షించేలా పబ్లిక్ ప్రైవేట్ పార్ట్ నర్ షిప్ అంతేగాక ఇటీవలి కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సూచించినట్లు పబ్లిక్, ప్రైవేట్, పీపుల్స్ పార్ట్ నర్ షిప్ ద్వారా పర్యాటకం అభివృద్ధి చేయాలని భావిస్తున్నామన్నారు. ఇప్పటికే పీపీపీ విధానంలో భోగాపురం సమీపంలోని అన్నవరంలో ఫైవ్ స్టార్ హెూటల్ ఏర్పాటు చేసేందుకు ఒబెరాయ్ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. అదేవిధంగా తిరుపతి, రాజమహేంద్రవరం సమీపంలోని పిచ్చుకలంక తదితర 5 ప్రాంతాల్లో ఫైవ్ స్టార్ హెూటళ్ల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారని పేర్కొన్నారు.

**రూ.500 కోట్లతో ఏపీకి మెగా ప్రాజెక్టు**

రూ.500 కోట్లతో ఏపీలోని అమరావతిలో మెగా ప్రాజెక్టు ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు.

**దక్షిణ భారతదేశంలోనే నెంబర్ 1 గోల్ఫ్ కోర్స్ ఏపీలో ఏర్పాటు చేసేందుకు కృషి**

రెండు రోజుల విశాఖ పర్యటనలో ఈస్ట్ పాయింట్ గోల్ఫ్ క్లబ్ ఆధ్వర్యంలో వైజాగ్ ఓపెన్ గోల్ఫ్ టోర్నమెంట్ కు హాజరయ్యానని, ప్రైజ్ ల ప్రదానం కార్యక్రమంలో పాల్గొన్నానని తెలిపారు. గతంలోనే చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నప్పుడు వారికి గోల్ఫ్ కోర్స్ ఏర్పాటుకు దాదాపు 8 ఎకరాల స్థలం కేటాయించారన్న విషయం గుర్తుచేశారు. ఏపీలోనే కాదు దక్షిణ భారతదేశంలోనే నెంబర్ వన్ గోల్ఫ్ కోర్స్ గా తీర్చిదిద్దుతామని తెలిపామన్నారు. గోల్ఫ్ ను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకంగా అభివృద్ధి చెందించాలన్నది తమ ఉద్దేశమని ముఖ్యమంత్రి పలు సందర్భాల్లో పేర్కొన్నారని గుర్తు చేశారు. అమరావతిలో కూడా గోల్ఫ్ కోర్స్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. గోల్ఫ్ కోర్సుల విషయంలో ఇండియాలో 5వ స్థానంలో ఉన్నామని తెలిపారు. అదే విధంగా రాజధాని అమరావతిలో రివర్ ఫ్రంట్ పొడవునా పర్యాటక ప్రాజెక్టులు నెలకొల్పేందుకు సీఎం ఆమోదం తెలిపారన్నారు. త్వరలోనే కాన్ క్లేవ్ ఏర్పాటు చేసి పెట్టుబడిదారులను ఆహ్వానిస్తామన్నారు.

**గడిచిన ఐదేళ్లలో కుంటుపడిన పర్యాటక రంగం..దిద్దుబాటు చర్యలకు ఆదేశం**

గత ప్రభుత్వ అనాలోచిత విధానాలు, అక్రమాల వల్ల పర్యాటక రంగం కుంటుపడిందని విమర్శించారు. గడిచిన ఐదేళ్లలో పర్యాటక మంత్రి చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ను విమర్శించేందుకు తపన పడ్డారే తప్ప పర్యాటక ప్రాజెక్టులను వృద్ధి చేయాలన్న ఆలోచన చేయలేదన్నారు. యాత్రి నివాస్ ఆగస్ట్ 31 నాటికి ప్రజలకు అందుబాటులోకి రావాలని కానీ గత ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నత్తనడకన సాగుతోందన్నారు. ఈ క్రమంలో యాత్రినివాస్ కు మరిన్ని నిధులు సమకూర్చి అభివృద్ధిని వేగవంతం చేసేందుకు చర్యలు చేపడతామన్నారు. ఈ విషయమై రేపు విజయవాడలో సమీక్ష నిర్వహించి త్వరగా వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. కోస్టల్ రెగ్యులేషన్ జోన్, అటవీ శాఖ అనుమతులతో ఎంవీ మా షిప్ ను అందుబాటులోకి తెస్తామన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో చర్చించి, అటవీ శాఖతో సమన్వయం చేసుకొని జంగిల్ బెల్ ను వినియోగంలోకి తెస్తామన్నారు. సినిమల ద్వారా రాష్ట్ర పర్యాటకానికి ప్రాచుర్యం తీసుకురావాలని భావిస్తున్నామన్నారు. టూరిజం మీద లఘు చిత్రాల ద్వారా అవగాహన, ఆసక్తి కల్పిస్తామన్నారు. జనవరిలో విశాఖ ఉత్సవ్, బీచ్ ఫెస్టివల్ నిర్వహించేందుకు చర్యలు చేపడతామని మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.

# నేరాల నియంత్రణలో దూసుకుపోతున్న విశాఖ పోలీసులు







(మొదటి పేజీ నుంచి)

మొత్తం 105 ఆస్తి నేరాలు నమోదైనట్టు సీపీ తెలిపారు . సాంకేతిక పద్ధతులను ఉపయోగించి కేసులను అన్ని కోణాల్లో దర్యాప్తు చేశామన్నారు. ఈ మేరకు 75 కేసులను ఛేదించి 71 మంది నేరస్తులను అరెస్టు చేసి వారి నుండి రూ.86 ,24,850 లు విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నామని చెప్పారు. వీటిలో ఒక రోబరీ, 4 పగటిపూట ఇళ్ల చోరీలు , 13 రాత్రి ఇళ్ల చోరీలు , 9 స్నాచింగ్‌లు, ఒక ఆటో దొంగతనం, 23 మోటార్ సైకిల్ దొంగతనాలు ,26 ఇతర దొంగతనాలుగా తెలిపారు. ప్రత్యేక బృందాల కృషి కారణంగా నేరస్తులను అరెస్ట్ చేయగలిగామని చెప్పారు. అలాగే నగరంలో దొంగతనాల నివారణకు అనేక చర్యలను చేపడుతున్నట్టు చెప్పారు. నివారణ చర్యల్లో భాగంగా సెప్టెంబర్ నెలలో నగరంలో వివిధ ప్రదేశాలలో 335 సిసి కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. అలాగే క్రైమ్ పోలీసులు 178 అవగాహన సమావేశాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. నేరాలు జరిగే ప్రాంతాల్లో రాత్రి సమయంలో నగరంలోని వివిధ ప్రాంతాల్లో క్రైమ్ బృందాలతో ప్రత్యేక పెట్రోలింగ్ నిర్వహించామని తెలిపారు.. అలాగే .చాట్‌బాట్ / సీఈఆర్ ల ద్వారా దొంగిలించబడిన , కోల్పోయిన మొబైల్స్ ను రికవరీ చేసినట్టు చెప్పారు. ఈ నెలలో రూ.40. 80 లక్షలు విలువజేసే 272 సెల్ ఫోన్లను రికవరీ చేశామన్నారు. ఇప్పటి వరకు రికవరీ రూ.5. 21 కోట్లు విలువజేసే 3479 మొబైల్ ఫోన్లను రికవరీ చేసినట్టు తెలిపారు.నేరాల నియంత్రణ,చేదించడంలోనూ అలాగే రికవారిలో చేతిపై కనిపించిన సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించారు ఈ కార్యక్రమంలో క్రైమ్ డిసిపి లతా మాధురి ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు

# పక్కదారి పడుతున్న రేషన్ బియ్యం

## అక్రమ రవాణా చేస్తున్న రేషన్ బియ్యాన్ని పట్టుకున్న ఆరిలోవ పోలీసులు





**అరిలోవ అక్టోబర్, 06, ప్రభాతవార్త**

పేదల బియ్యం పక్కదారి పడుతుంది. పేదల కోసం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు ఇతర ప్రాంతాలకు యదేచ్ఛగా రవాణా చేస్తూ ప్రతినెలా లక్షల రూపాయలు అర్జిస్తున్నారు. ఏళ్ల తరబడి ఇదంతా సాగుతున్న సంబంధిత అధికారులు మాత్రం నామమాత్రపు దాడులతో సరిపెడుతున్నారు. దీంతో చౌక బియ్యం మాఫియా మరింత రెచ్చిపోతున్నారు. వివరాల్లోకి వెళ్తే... ఆరిలోవ ఎస్ కే ఎమ్ ఎల్ నగర్ లో శనివారం అర్ధరాత్రి దర్జాగా టాటా ఏసీ వాహనంలో పెద్ద ఎత్తున రేషన్ బియ్యాన్ని లోడింగ్ చేసి తరలించేందుకు ప్రయత్నించడంతో సమాచారం అందుకున్న ఆరిలోవ శాంతి భద్రతల ఎస్సై వై కృష్ణ సిబ్బందితో కలిసి రవాణా చేసే వాహనాన్ని పట్టుకున్నారు. అనంతరం ఓ ఇంట్లో సుమారు 36 బస్తాల రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకొని టాటా ఏసీ వాహనాన్ని అదుపులో తీసుకున్నారు. ఒక్క ఆరిలోవలోనే టన్నుల కొలది చౌక బియ్యం అక్రమంగా ఇతర ప్రాంతాలకు తరలిస్తున్నారంటే జిల్లాలో ఈ దందా ఏ స్థాయిలో జరుగుతుందో అర్థం చేసుకోవచ్చు. చౌక బియ్యం అక్రమ రవాణాపై పౌరసరఫరా, రెవిన్యూ అధికారులు ప్రత్యేకంగా నిఘా ఉంచాలని బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**36 బస్తాలు పిడిఎఫ్ రైస్, టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకున్నాం...**

**ఆరిలోవ ఎస్ ఐ వై.కృష్ణ**

ఆరిలోవ ఎస్ కే ఎమ్ ఎల్ నగర్ లో వరద ప్రసాద్ అనే వ్యక్తి ఇంట్లో 36 బస్తాలు పిడిఎఫ్ రైస్ తో పాటు టాటా ఏసీ వాహనంలో బస్తాలు లోడ్ చేస్తుండగా పట్టుకోవడం జరిగిందన్నారు. దీనిపై దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# విశాఖ ఉక్కును కాపాడుకునేందుకు ముందున్న మార్గాలు



(మొదటి పేజీ నుంచి)



సాధనకు 32 మంది బలి దానాలు చేశారు. 64 గ్రామాలలో 24 వేల ఎకరాలు భూమి సేకరించారు. 16 వేల మంది నిర్వాసితులయ్యారు. అన్ని త్యాగాల పునాదణలపై విశాఖ ఉక్కు పరిశ్రమకు 1971లో శంకుస్థాపన చేసకున్నాము. 1990లో 3.4 మిలియన్ టనణ్నల సామర్థ్యంతో ఉత్పత్తి ప్రారంభమైంది. 1994నాటికి రూ.50 కోట్లు నికర లాభాలనం ఆర్జించింది. ఉత్పత్తి మొదలైనప్పటి నుంచి 13 ఏళ్ళు విశాఖ ఉక్కు పరిశ్రమ లాభాలన? సాధించింది. ప్రైవేటీకరణ ప్రకటించిన 2021-22 ఆర్థిక సంవత్సరంలో కూడా లాభాలు పొందింది. అప్పటికి ఈ పరిశ్రమ ఉత్పత్తి సామర్థ్యం 6 మిలియన్ టన్నులుగా ఉంది. పరిశ్రమ స్థాపనకు కేంద్ర ప్రభుత్వం పెట్టిన పెట్టుబడి రూ.4500 కోట్లు మాత్రమే. పన్నులు, డివిడెండ్లు రూపంలో ఈ పరిశ్రమ కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటి వరకూ రూ.60 వేల కోట్లుకుపైగా చెల్లించింది. ప్రస్తుతం విశాఖ ఉక్కు పరిశ్రమలో 12,500 ఉద్యోగులు, 14,000 మంది కాంట్రాక్టు కార్మికులు ఉన్నారు.

**విశాఖ ఉక్కు పరిశ్రమ నష్టాలకు ప్రధాన కారణం**

డి.పి.ఆర్. లో పేర్కొన్న విధంగా సొంత గనంలు కేటాయింపు లేకపోవడం. ఐరన్ ఓర్, బొగ్గు కొనంగోలు భారంగా మారటం వల్ల నష్టం చవిచూడాల్సి వచ్చింది. అదే విధంగా ప్లాంట్ విస్తరణ కోసం 2010లో చేసిన రూ.20 వేల కోట్ల అప్పు కూడా ఒక కారణంగా మారింది. నాటి రుణంపై ఇప్పటికీ ఏటా రూ.1800 కోట్లు వడ్డీలు చెల్లించాల్సి వస్తోంది. ప్లాంట్ నం విస్తరించినా ఉత్పత్తుల్లో వైవిధ్యం చూపించలేకపోవడం కూడా వాణిజ్యపరంగా విశాఖ స్టీల్ వెనకంజలోపడింది. ప్రయివేటీకరణ ప్రతిపాదన వచ్చినప్పటి నుంచి కార్మిక సంఘాలు పోరాడుతున్నా వారిలో భావోద్వేగంతో కూడిన ఐక్యత లేకపోవడం, నాటి వైసీపీ పాలకుల ఒత్తిళ్ళకు, ప్రతిపాదనలకు భయపడటం కూడా విశాఖ ఉక్కుకు పరిరక్షణకు శాపంగా పరిణమించింది. స్టీల్ ప్లాంట్ కి సంబంధించిన భూముల్లో 20 శాతం మేర అంటే 4 వేల ఎకరాలు అమ్మేయాలని, ఆ అమ్మకాలకు ఒక ఏజెన్సీ ఏర్పాటు చేస్తామనే నాటి పాలకులు ప్రతిపాదనలు కూడా పరిరక్షణ పోరాటాన్ని నీరుగార్చాయి. ఈ సందర్భంగా మరో విషయాన్ని ప్రస్తావించంకోవాలి. కరోనా విపత్తు సమయంలో ప్రజలకు విశాఖ స్టీల్ ప్లాంట్ చేసిన సేవ చిరస్మరణీయమైనది. ప్రాణాలు కాపాడే ఆక్సిజన్ న? ఇతోధికంగా సరఫరా చేసి తెలుగు రాష్ట్రాలకే కాదు ఒడిశా, గుజరాత్ మహారాష్ట్ర... ఇలా పలు రాష్ట్రాలకు అందించింది. తెలుగు రాష్ట్రాలకు 1100 మెట్రిక్ టన్నులు, ఒడిశా, ఇతర రాష్ట్రాలకు 2400 మెట్రిక్ంం టన్నులు ఆక్సిజన్ సరఫరా చేసింది. 32 మంది బలిదానాలు, 16 వేలమంది త్యాగాలతో ఏర్పాటైనది విశాఖ ఉక్కు పరిశ్రమ. ఇప్పటికీ 8 వేల మంది నిర్వాసితులకు పరిహారం, ప్రయోజనాలు దక్కలేద విశాఖ ఉక్కున కాపాడుకోవాలంటే ఉన్న ముఖ్య **ప్రతిపాదనలు ఇవి....**

1) విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత గనరాలు కేటాయించాలి. వర్కింగ్ క్యాపిటల్ సమకూర్చాలి. (లేదా)
2) సెయిల్ లో విలీనం చేయడం (లేదా)
3) ఎన్.ఎం.డి.సి., నగర్ నార్ స్టీల్స్ లో విశాఖ ఉక్కున? విలీనం చేయాలి.
4) నాన్ స్ట్రాటజిక్ ప్లాన్ నణచి స్ట్రాటజిక్ ప్లాన్ పరిధిలోకి విశాఖ ఉక్కునం తీసుకోవాలి.

# చేయి చేయి కలుపుదాం.. విశాఖ ఉక్కును కాపాడుకుందాం
















(మొదటి పేజీ నుంచి)

ఆయన అన్నారు. 8 వ తేదీ మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రధానమంత్రి తో మాట్లాడుతున్నారని దానిలో విశాఖ ఉక్కు పరిరక్షణ అంశం ప్రధానమని ఆయన అన్నారు. దీనిని రక్షించే చర్యలు చేపడితే స్వాగతిస్తామని లేని పక్షంలో కార్మికులతో కలసి రాష్ట్రవ్యాప్త ఉద్యమాన్ని నిర్మించి ప్రతికటిస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కె రామకృష్ణ మాట్లాడుతూ 1333 రోజులుగా ఇక్కడ ఉద్యమం జరుగుతుంటే సమస్య అర్థం కాలేదని మీతో మాట్లాడతామని చెప్పడం హాస్యాస్పదంగా ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. దీనికి సొంత గనులు కేటాయించి ఉంటే ప్రభుత్వానికే ఆదాయాన్ని సమకూర్చే విధంగా ఈ ప్లాంట్ ఉండేదని ఆయన వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి, వామపక్ష పార్టీలు అందరం కలిసి ఒక్క మాటగా కేంద్రంపై ఒత్తిడి తేవాలని ఆయన అన్నారు. ఈ ప్రజా సంపదను దొడ్డి దారిన ప్రైవేటు వారికి కట్టబెట్టడం కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న చర్యలను అడ్డుకోవలసిన బాధ్యత పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని ఆయన స్పష్టం చేశారు.కేంద్రం లోని బిజెపి ప్రభుత్వం ప్రజలను, కార్మికులను మభ్యపెడుతూ మోసగిస్తోందని ఆయన వివరించారు. కనుక ఎట్టి పరిస్థితుల్లోనూ విశాఖ ఉక్కు ను కాపాడుకోవడం కోసం ప్రజలు మరింత ఉధృతమైన పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో 78 వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, స్టీల్ ప్లాంట్ సీనియర్ నాయకులు ఎన్ రామారావు విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ప్రతినిధులు డి ఆదినారాయణ, జె అయోధ్యరామ్, కారు రమణ, బొడ్డు పైడిరాజు, విళ్ళ రామ్మోహన్ కుమార్, డి సురేష్ బాబు, మహాలక్ష్మి నాయుడు, వైటి దాస్, జె రామకృష్ణ, వి ప్రసాద్, రమణమూర్తి వీరితోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు,ఉక్కు ఉద్యోగ కుటుంబాలు మహిళలు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సాదాసీదాగా మండల సర్వసభ్య సమావేశం



రామభద్రపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త : ప్రతి మూడు నెలలకొకసారి జరిగే మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎప్పటిలాగానే సాదాసీదాగా జరిగింది. స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో మండల పరిషత్ అధ్యక్షుడు చొక్కాపు లక్ష్మణరావు అధ్యక్ష తన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. గతంలో స్థానిక శాసనసభ్యుడు ప్రతీ సమావేశానికి హాజరై అంతా తానై నడిపించేవారు ప్రభుత్వం మారిన తరువాత జరుగుతున్న సమావేశాల్లో అధికారులు కూడా తమ పందాను మార్చి టీడీపి నాయకులు అడిగని సమస్యలకు సమాధానం పరిష్కారం చాలా దూరంగా ఉన్నాయి. ముఖ్యంగా రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల వారు తమ తమ పాత బాణీలో టీడీపీ నాయకుల భజనకు ప్రాధాన్యత కల్పిస్తూ మాట్లాడటం గమనార్హం. మండల పరిషత్ అభివృద్ధి అధికారిణిగా బాధ్యతలు చేపట్టిన ఎం.రత్నం ఆధ్వర్యంలో జరిగిన ఈ సర్వసభ్య సమావేశంలో మండల జడ్పీటీసీ సభ్యురాలు అప్పికొండ సరస్వతమ్మ, మండల తశీల్దార్ ఆకుల సులోచనరాణి, మండల విద్యాశాఖాధికారులు, ఎ.తిరుమల ప్రసాద్, పెంటయ్య మండల వ్యవసాయాధికారి వెంకటయ్య, స్థానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ దిలీప్, పశువైద్యాధికారి డాక్టర్ సురేష్, హౌసింగ్, విద్యుత్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పెన్షన్‌లు ఎప్పుడు ఇస్తారు సారూ..!



సాలూరు, అక్టోబర్ 6 ప్రభాతవార్త : ఈ అక్టోబర్ నెలలో కొత్త పెన్షన్లు మంజూరు చేస్తామని టిడిపి కూటమి ప్రభుత్వంలో నాయకులు ఆ మధ్యన ప్రకటించిన ఇంతవరకు టిడిపి సర్కార్ నుంచి ఎటువంటి సమాచారం లేకపోవడంతో కొత్త పింఛన్లు కోసం దరఖాస్తు పెట్టుకునేందుకు ఎదురు చూస్తున్న వారికి నిరాశ మిగులుతుంది. ఇప్పటికే చాలా మంది ఈ నెలలో కొత్త పెన్షన్లు దరఖాస్తు చేసుకోవాలని కుల, ఆదాయ, ధృవీకరణ పత్రాలు సచివాలయంలో తీసుకుని ప్రతిరోజు సచివాలయాలకు వెళ్ళి సిబ్బందితో సాలూరు ఎప్పుడు దరఖాస్తు చేసుకోవాలని అడుగుతున్నారు. ప్రభుత్వం నుంచి ఎటువంటి సమాచారం లేదని వారు చెప్పగా నిరాశ చెందుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నార్చుడు దొరణితో దరఖాస్తు చేసుకోవడానికి ఎదురు చూస్తున్న వారిలో అసహనాన్ని పెంచుతుంది. ఇదిలా ఉంటే 50 ఏళ్ళు దాటిన వారు ఎన్నికలలో ఇచ్చిన హామీపై ఆశగా ఉన్నారు. కాగా 60 సంవత్సరాల దాటిన వారి పరిస్థితే ఇలా ఉంటే మా పరిస్థితి ఏమిటో అని ఆందోళన చెందడం కొసమెరుపు కొత్త పెన్షన్లు ఎప్పుడు ఇస్తారో ఎప్పుడు దరఖాస్తు చేసుకోవాలో అని టిడిపి కూటమి ప్రభుత్వం ఉత్తర్వులు కోసం అర్హులంతా ఎంతో ఆత్రుతుగా ఆశతో ఎదురు చూస్తున్న వారికి జావాబు లేని ప్రశ్నగా మిగిలిపోయింది.

## లలితా త్రిపుర సుందరి దేవిగా దుర్గమ్మ



లక్కవరపుకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త : దర్గానవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారి ఆదివారం నాల్గవ రోజు కూస్మాండ దేవిగా పూజలు అందుకు న్నారు. ఈ సందర్భంగా ఎల్.కోట మండల కేంద్రలని శ్రీ సీతా రామయములో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో అక్కాజోష్యుల శ్రీహరి శర్మ ఆధ్వర్యంలో అమ్మ వారికి పూజలు హోమాధులు నిర్వహించారు. అమ్మవారి లీలా విశేషాలను భక్తులకు తెలిపారు. అమ్మవారి దయ ఉంటే ఎటువంటి మహత్తర జరిగి ఎటువంటి ఫలితాలు లబిస్తాయో ఉదాహణలతో విపులంగా వివరించారు. కూస్మాండ దేవి అంటే ఎనిమిది చేతులు ఎనిమిది ఆయుధాలతో సృష్టిని కాపాడే తల్లి అని లలిత అనే అర్థంలో తల్లి, అనే అర్థం దాగి ఉందని త్రిపుర అంటే మూడు అని ఈ మూడు లోకాలను కాపాడే తల్లిగా బావించాలని వివరించారు. అలాగే సుపద ఆశ్రమంలో ఆదివారం పాఠశాల నిర్వహించి విద్యార్థులకు పలు విషయాలను బోదించారు.

## వైద్య శిబిరంలో ముగ్గురికి డయేరియా లక్షణాలు



పాచిపెంట, అక్టోబర్ 6 ప్రభాతవార్త : మండలంలో విశ్వనాథపురం గ్రామంలో గత నాలుగు రోజులుగా వైద్య శిబిరం పాచిపెంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. గత నాలుగు రోజులుగా సుమారుగా మొత్తం 53 కేసులు వ్యాధి లక్షణాలు కలిగిన వారికి వైద్య శిబిరంలో చికిత్సలు అందించారు. పైన ఉదాహరించిన వారిలో కొంతమందిని సాలూరు మరి కొంతమంది విజయనగరం మరికొంతమంది వైద్య శిబిరంలో వైద్య సేవలు అందించారు. ఆదివారం మరో మూడు కేసులు వ్యాధి లక్షణాలు కనిపించడంతో ఇక్కడ చికిత్సలు అందించిన తరువాత సాలూరులో మెరుగైన చికిత్స కోసం గ్రామంలో ఉన్న అంబులెన్స్ ముగ్గురికి డయేరియా వ్యాధి లక్షణాలు కలిగిన వారిని సాలూరు తరలించారు. రోజు రోజుకి కేసులు కొత్తగా రావడంతో గ్రామంలో ప్రజలు భయాందోళన గురవుతున్నారు.

## ఘనంగా శరన్నవరాత్రి ఉత్సవాలు



మక్కువ, అక్టోబర్ 6 ప్రభాతవార్త : మండలంలోని దుర్గాదేవి పూజలు నిర్వహించి శరన్నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. దేవి మండపాలలో భక్తులు భక్తి శ్రద్దలతో సామూహిక కుంకుమ పూజలు, హోమాలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి విగ్రహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ మండపాలలో భక్తులు భవాని మాలదారణ చేసి అమ్మవారి మొక్కులు చెల్లించుకుంటున్నారు.

## ఎస్.కోట ఎక్సైజ్ పరిధిలో 71 మద్యం షాపులకు దరఖాస్తులు



శృంగవరపుకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త : నూతన మద్యం విధానం దుకాణాల టెండర్లకు సంబందించి ఎస్.కోట నియోజకవర్గంలో ఎస్.కోట ఎక్సైజ్ శాఖ పరిధిలో ఉనన ఎస్.కోట జామి మండలాల నుంచి 71 దరఖాస్తులు వచ్చాయని ఎస్.కోట ఎక్సైజ్ సి.ఐ సి.హెచ్ రాజేష్ తెలిపారు. ఈ నెల 3 తేదీ నుంచి 6వ తేదీ వరకు కొన్ని ఆఫ్‌లైన్ ద్వారా 71 దరఖాస్తులు వచ్చాయని ఆయన తెలిపారు. అలాగే నియోజకవర్గం కొత్తవలస ఎక్సైజ్‌శాఖ పరిధిలో ఉన్న కొత్తవలస, లక్కవరపుకోట, వేపాడ మండలాలు నుంచి 63 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మద్యం షాపుల దరఖాస్తుల స్వీకరణ ఈ నెల 9వ తేదీతో ముగుస్తుందని ఎక్సైజ్ అధికారులు తెలిపారు.

## జనసేన నేత పడాల అరుణను పరామర్శించిన వబ్బిన



శృంగవరపుకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త : జనసేన పార్టీ రాష్ట్ర పిఎసి సభ్యులు పడాల అరుణను గజపతినగరం ఆమె స్వగృహంలో ఎస్.కోట నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి వబ్బిన సత్య నారాయణ పరామర్శించారు. ఇటీవల అరుణ కుమారుడు గుండెపోటుతో మరణించిన సంగతి తెలిసిందే ఈ మేరకు పడాల అరుణు వచ్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో జామి మండల జనసేన పార్టీ అద్యక్షుడు వర్మరాజు, జిల్లా ప్రదాన కార్యదర్శి మల్లువలస శ్రీను, మండల ప్రదాన కార్యదర్శి బందం సత్యనారాయణ, మండల కార్యదర్శి ఎ.కోటేశ్వరరావు, కొత్తవలస మండల నాయకులు పిల్లా రామదుర్గ పాల్గొన్నారు.



## ఈ నెల 8న ప్రజా దర్బార్

రామభద్రపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త : ఈ నెల 8వ తేదీన స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే బేబినాయన ఆధ్వర్యంలో ప్రజా దర్బార్ నిర్వహించనున్నట్లు స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి రత్నం తెలియజేశారు. ఈ మేరకు మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిదులు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. మండలంలో ఎటువంటి సమస్యలు ఉన్న ప్రజలు హాజరై తమ వినతులను ఇవ్వాలని వాటిని పరిష్కరిచేందుకు కృషి చేస్తారని తెలిపారు.

## వైభవంగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు



గరివిడి, అక్టోబర్ 6 ప్రభాతవార్త : దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు గరి విడిలో వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నెలకొల్పిన బారీ అమ్మవారి విగ్రహాల ఆకట్టుకున్నాయి. రోజుకో అలంకారంతో దర్శనం ఇస్తున్న అమ్మవారిని భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ ఉన్నారు. కుంకుమ పూజలు నిర్వహిస్తూ తమ భక్తి ప్రపత్తులను ప్రదర్శించుకుంటున్నారు. పేకర్ దుర్గా పెండల్ పేకర్ కాలనీ, గరివిడి రైల్వే గేటు ప్రాంతం, సూర్యపీఠం ఇతర కాలనీల్లో నెలకొల్పిన దుర్గాదేవి విగ్రహాలు భక్తులకు తన్మయిత్వ పరుస్తున్నాయి. భక్త కోటి నిత్యం అమ్మవారిని దర్శించుకుని అమ్మవారి అనుగ్రహానికి ప్రాప్తులు అవుతున్నారు. మహిళలు భక్తి ప్రపత్తులతో దుర్గాదేవిని పూజిస్తూ మొక్కులు తీర్చుకుంటున్నారు. పండితులు వేద మంత్రాలు మద్య నిత్యం హోమం శాస్త్రోక్తంగా నిర్వహించడంతో పాటు, చండీ పారాయణం, అమ్మవారి భక్తి గీతాలాపనలతో దేవీ పీఠాలు మార్మోగుతున్నాయి.

## పత్తి, వరి పంటలకు ఆశించిన తెగుళ్లు పరిశీలన



పాచిపెంట, అక్టోబర్ 6 ప్రభాతవార్త : అధిక వేడి ఉక్క వాతావరణం వలన పత్తిలో రసం పీల్చు పురుగులు బెడద ఎక్కువగా ఉందని ఈ రసం పెంచి పురుగులు ఆకులలో రసాలను పీల్చేయడం వల్ల ఆకులు పసుపు రంగులోకి మారి గిరిస దారి పోతాయని ఏవో కె.తిరుపతి రావు అన్నారు. మండలంలో పాంచాలి మోసూరు గ్రామాల్లో ఈ పంట నమోదును పరిశీలిస్తూ పంటలకు ఆశించిన పురుగులు తెగుళ్ళను పరిశీలించగా పత్తిలో రసం పీల్చు పురుగులతో పాటుగా కాయ కుళ్ళు తెగులు కూడా ఆశించిందని వీటి నివారణకు తయోమెతాక్జోమ్ ఇమిడా క్లోఫైడ్ మందులలో ఒక దానిని వంద రగామాలు 200 మిల్లీలీటర్ల ప్రొఫి కోనజోల్ మందుతో కలిపి ఒక ఎకరానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని రసం పీల్చు పురుగులు వలన పంటలలో జీవం తగ్గిపోతుంది కాబట్టి మెగ్నిషియం బోరాన్ మల్టీకేలను పిచాకారి చేసుకుంటే మళ్ళీ చిగురిస్తాయని తెలిపారు. అలాగే ఎక్కడైతే వరి పంటలో అధిక యూరియా వాడిన చోట ఆకు చుట్టు పురుగు ఆశించిందని ఇది ఆకులను మడిచి రెండు చివర్లను దారంతో కుట్టి లోపల నివాసానిన ఏర్పరచుకుని పత్ర హరితానిన గీకి తినేయడం వల్ల చేసింలా సున్నం చలినట్లుగా తెల్లగా మారిపోతుందని దీని నివారణకు ముందుగా ఒక కంప పంటపై లాగినట్లయితే పురుగులన్నీ బయటకు వచ్చేస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు బాలకృష్ణ, శ్రీను పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలి

### - సాధు పరిషత్ రాష్ట్ర అధ్యక్షుడు స్వామి శ్రీనివాసానంద



నెల్లిమర్ల, అక్టోబరు 6 ప్రభాతవార్త : ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక భావాలను అలవర్చుకోవాలని సాధు పరిషత్ రాష్ట్ర అద్యక్షుడు స్వామిశ్రీనివాసానంద సరస్వతి అన్నారు. మండలంలోని ఒమ్మి గ్రామంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన పసుపు కొమ్ముల దుర్గమ్మ మండపాన్ని వారు సందర్శించారు. ఈ సందర్బంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఆధ్యాత్మికత మానసిక ప్రశాంతతను కలిగిస్తుందని, ప్రతి ఒక్కరు ఇష్టమైన దైవాన్ని ప్రార్థించాలని అన్నారు. ఆద్యాత్మిక వాతావరణంలో శ్రీదుర్గ నవరాత్రి ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించడం హర్షనీయమని అన్నారు గోమాత సకల దేవలకు నిలయమని, గోవులను పూజించడాన్ని ప్రతి ఒక్కరు అలవాటు చేసుకోవాలని అన్నారు. అనంతరం మండపం ప్రాంగణంలో సహస్ర దీపారాధన కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో రామతీర్థం రామస్వామివారి దేవస్థానం ప్రధాన అర్చకులు ఖండవిల్లి సాయిరామాచార్యులు, అర్చకుడు ఖండవిల్లి కిరణ్‌కుమార్ పాల్గొన్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్దలతో దీపాలను వెలిగించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, భక్తులు, ఉత్సవ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

## మన్యం ఖనిజ సంపద పరుల పాలు



పార్వతీపురం, అక్టోబర్ 6 ప్రభాతవార్త : మన్యం జిల్లాలో లక్షల కోట్లు విలువైన గ్రానైట్‌తో సహ వివిధ రకాల ఖనిజ సంపద కూడా ఉంది. వీటి లీజుల ద్వారా ప్రభుత్వానికి కోట్ల రూపాయల్లో ఆదాయం రావాల్సి ఉంది కానీ వీటి లీజు వ్యవహారాల్లో అధికారులు తమ జేబులు నింపుకుంటున్నారని ఆపవాదు ప్రజల్లో ఉంది. మండలంలోని బోడికొండ, బడిదేవరకొండ ఇలా ఎన్నో గ్రానైట్ నిక్షేపాలు అమ్మాయని చెప్పుకోవచ్చు. ఇటీవల కోఠి రెవెన్యూ గ్రామం పరిధిలోని బడిదేవరకొండ మైనింగ్ లీజు వ్యవహారంలో ఎన్నో అను మానాలు తలెత్తుతున్నాయి. ఒకవైపు ఆ ప్రాంతానికి చెందిన గిరిజనులు బడితేవర తల్లి నిలయంగా ఉన్న కొండ ప్రాంతాన్ని తమ అరాధ్య దైవంగా బావిస్తున్న ఎట్టి పరిస్థితుల్లో గ్రానైట్ తవ్వకాలకు ససేమిరా అంటూ కలిసి వచ్చిన పార్టీలతో ఆందోళన కార్యక్రమాలు చేపడుతూ అడ్డుపడుతున్నారు. వాస్తవ పరిస్థితులు అందుకు విరుద్దంగా ప్రభుత్వం లోపాయి కారణంగా తవ్వకాలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో పనులు జరుగుతున్నాయి. ఇది ఇలా ఉండగా అసలు తవ్వకాలపై జీలకు సంబంధించి తానే మొదటి దరఖాస్తు దారుదుని అంటూ ఎ.వెంకట సాయి ఎంటర్‌ప్రైజెస్ పేరుతో బెవర లక్ష్మి తాను 2006 లీజుకు దరఖాస్తు చేయగా, 2009 లీజుకు దరఖాసుత చేసుకున్న కంపెనీకి ఆమోదం తెలపడంపై తన అభ్యంతరాన్ని మైనింగ్ శాఖకు తెలియజేశామని అంటున్నారు. మొదటి దరఖాస్తురాలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఉన్నప్పటికీ ఏకపక్షంగా అధికారుల ముందుకు వెళుతు ఉండటంతో వేరో మార్గం లేక కోర్టును ఆశ్రయించక తప్పని పరిస్థితి వారికి తలెత్తిందని ముఖ్యంగా సంబందత కొండ ప్రాంతం రెవెన్యూ ఫారెస్టు శాఖల వివాదంలో ఉండగా మైన్స్‌శ్శాఖ ఎలా తవ్వకాలు అనుమతులు ఇచ్చారో అర్ధం కాని పరిస్థితి ఉందని మొదటి దరఖాస్తుదారుడు ఆరోపిస్తున్నారు. ఏదిఏమైనా భవిష్యత్‌లో దీనిపై ఎటువంటి నిర్ణయాలు వెలుడి అటు గిరిజనుల మనోభావాలకు సంస్కృతి సంప్రదాయాలకు ముడిపడి ఉన్నందున క్వారీ త్వకాలపై ప్రభుత్వం ఏమేరకు ముందుకు వెళుతుందో వేచి చూద్దాం.

## నేటి యువత పుస్తకాలు చదవాలి



చీపురుపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త : పోటీ పరీక్షలకు సిద్దమవుతున్న నేటి యువత పుస్తకాలు చదవడం ద్వారా మరింత విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని చీపురుపల్లి ఆషియా రూరల్ లైబ్రరీ అధ్యక్షుడు రెడ్డి రమణ అన్నారు. ఆదివారం చీపురుపల్లి జి.వి.ఆర్ క్రీడా మైదాన ఆవరణలో ఆశయ యూత్ అసోసియేషన్, ఆశయ రూరల్ లైబ్రరీ వారి ఆధ్వర్యంలో గ్రౌండ్‌లో శిక్షణ పొందుతున్న యువత వద్దకు సంచార గ్రంథాలయాన్ని ఆశయ ట్రస్టు రమణ తీసుకెళ్ళారు. ఈ సందర్భంగా గ్రంథాలయం ముఖ్య ఉద్దేశ్యం, గ్రంథాలయం అవశ్యకతను వారికి తెలియజేశారు. నేటి యువత ఆశయ సాధనపై దృష్టి పెట్టాలని ఆ దశలో పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని ఆయన సూచించారు. డిజిటల్ ప్రపంచంలో కంటెంట్ శైలి మారుతున్న కారణంగా యువత వీడియోలు ఎక్కువగా చూడటంపైనే ఆసక్తి కనబరుస్తున్నారన్నారు. పుస్తకాలు చదవడం అనేది మంచి అలవాటుగా చేసుకోవాలని పుస్తక పఠనం ద్వారా జ్ఞానం, పద సంపద, ఆలోచన దోరణి పెరుగుతుందన్నారు. పుస్తకం మానవ జీవన దర్భణికు సహాయపడుతుందని ఎవరికైనా పుస్తకాలు కావాలంటే మాకు పోన్ చేస్తే పుస్తకాలు మీ ఇంటి వద్దకు వచ్చి ఇస్తామని ఈ సందర్భంగా రమణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యువత, ఆశయ సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

### పట్టభద్రుల శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవితో

## ఉపాధ్యాయులు, అధ్యాపకులు సమావేశం




విజయనగరం, అక్టోబర్ 6 ప్రభాతవార్త : స్థానిక లక్కవందిరివీధిలో గల ఎపిటిఎఫ్ జిల్లా కార్యాలయంలో ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాననమండలి సభ్యులు వేపాడ చిరంజీవిరావుతో ఉపాధ్యాయులు, అధ్యాపకులు సమావేశం జరిగింది. 1998 ఎంటిఎస్ టీచర్లను రెగ్యులర్ చేయడానికి వారి సమస్యలను పరిష్కరించాలని, పదవీ విరమణ వయస్సు 62 సంవత్సరాలకు పెంచాలని, ప్రతి సంవత్సరం 12 నెలల జీతం ఇవ్వాలని ఎంటిఎస్ టీచర్లు ఆయనకు విజ్ఞాపన పత్రం ఇచ్చారు. ఆయనతో పాటు ఎపిటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి పాలతేరు శ్రీనివాస్, జిల్లా గౌరవ ఆద్యక్షుడు బంకురు జోగి నాయుడు, రాష్ట్ర కౌన్సిలర్ కర్రి రవి పాల్గొన్నారు. ఇదే సందర్భంలో ఉపాధ్యాయులపై యాప్‌ల బారం పెరిగిందని వాటిని తగ్గించడానికి తగిన విధంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని ప్రతి ఉన్నత పాఠశాలకు ఖచ్చితంగా డేటా ఎంట్రీ ఆపరేటర్లను సమకూర్చాలని, 117 జీవోను రద్దు చేయాలని, ఎపిటిఎఫ్ నాయకులు ఆయనను కోరారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త

## జిల్లాలో ఇసుక కొరత లేదు : ఎస్పీ వకుల్ జిందాల్




విజయనగరం, అక్టోబర్ 6 ప్రభాతవార్త ప్రతినిధి : ఉచితంగా అతి సులువుగా ఇసుక పొందే విధానాన్ని ప్రభుత్వం అందుబాటులో తెచ్చిందని, దీనిని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్, జాయింట్ కలెక్టర్ ఎన్.సేతు మాధవన్ కోరారు. జిల్లాలో ఇసుక కొరత లేదని, వచ్చే ఆరు నెలలు అవసరాలకు సరిపడా ఇసుక మనకు అందుబాటులో ఉందని జెసి తెలిపారు. అక్రమంగా ఇసుక తవ్వకాలను నిర్వహించినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటాని ఎసీప వకుల్ జిందల్ ప్రకటించారు. నూతన ఇసుక పాలసీ, ప్రస్తుతం ఇసుక లభ్యత, సరఫరాపై స్థానిక జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎసీప వకుల్‌జిందల్ జెసి సేతు మాదవన ఆదివారం విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెసి సేతు మాదవన మాట్లాడుతూ ఇసుక సరఫరాపై తాజాగా ప్రభుత్వం నుంచి మార్గదర్శకాలను వివరించారు. రపస్తుతం బొబ్బిలిలో సుమారు 300 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందని, కావాల్సిన వారికి సరఫరా చేస్తున్నామని చెపాపరు. రవాణా, హెండ్లింగ్ చార్జీల కింద మెరటిక్ టన్నుకు రూ.577 చొప్పున వినియోగదారులు చెల్లించాల్సి ఉందన్నారు. వంగర మండలం కొండతామరాపల్లి వద్ద డిసిల్టింగ్ ప్రక్రియను మొదలు పెట్టామని, ఇక్కడి నుంచి సుమారు 70 వేల మెట్రిక్ టనునల ఇసుక లబిస్తుందని చెప్పారు. ఇసుకను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఎపి శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టం దావరా కేటాయించడం జరుగుతోందని జెసి తెలిపారు. ఇసుక కావాల్సిన వారు ఎవరైనా ఈ వెబ్‌సైట్‌లోకి తెచ్చుకుంటే, దానిలో ఇసుక నిండి తీసుకెళ్లివచ్చన్నారు. అలాగే జిల్లాలో ఆర్టీఒ వద్ద నమోదు చేసుకున్న 175 వాహనాలు, జివిఎస్ విధానంలో అనుసంధానమై అందుబాటులో ఉన్నాయన్నారు. ఎస్పీ వకుల్‌జిందల్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా ఇసుక తవ్వకాలు జరిపినా, అక్రమంగా ఇసుకను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రభుత్వం అందబాటులోకి తెచ్చిన అత్యంత సులువుగా ఉచితంగా ఇసుక పొందే విధానానిన వినియోగించుకోవాలని ఎస్పీ సూచించారు.

## వైద్యుల నిర్లక్ష్యం వల్లే మా తండ్రి బలి

### కుటుంబ సభ్యుల ఆందోళన



గజపతినగరం, అక్టోబరు 6 ప్రభాతవార్త : గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం ఒక వ్యక్తి మరణించడం వివాదాస్పదమయింది. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే ఆ వ్యక్తి మరణించాడని కుటుంబీకులు ఆందోళన చేశారు. దీంతో ఆసుపత్రి వద్ద ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. వివరాలు ఇలా ఉన్నాయి. మండలంలోని తుమ్మికాపల్లి గ్రామానికి చెందిన ఆర్.నూకరాజు (52) ఇంటి వద్ద తీవ్ర అస్వస్థతకు గురి కాగా వారి కుటుంబ సభ్యులు గజపతినగరం ప్రభుత్వ ఆసుపత్రిలో ఆదివారం మద్యాహ్నం చేర్పించారు. ఆసుపత్రిలో చేర్చిన కొద్దిసేపటికే నూకరాజు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు లబోదిబో మంటూ ఆందోళనకు దిగారు. ఆసుపత్రికి తీసుకువచ్చిన తర్వాత కొద్ది సేపటి వరకు వైద్యులు అందుబాటులో లేకపోవడంతో, సకాలంలో వైద్యం అందించకపోవడం వల్లనే తమ తండ్రి మృతి చెందారని కుటుంబ సభ్యులు ఆరోపించారు. ఒకే ఒక వైద్యుడు విదుల్లో ఉండడం వల్ల, సదరు వైద్యుడు సకాలంలో స్పందించకపోవడం వల్ల తాము తమ పెద్దదిక్కును కోల్పోయామని వారు ఆవేదన వ్యక్యం చేశారు. దీంతో ఆసుపత్రి ప్రాంతంలో కొద్ది సేపు ఉద్రిక్త పరిస్థితి నెలకొంది. ఆ తర్వాత పోలీసులు వచ్చి సర్ది చెప్పడంతో కుటుంబ సభ్యులు శాంతించారు. దీనిపై విలేఖరులు వివరణ కోరేందుకు ప్రయత్నించగా వైద్యులు అందుబాటులో లేరు.

## కుమ్మర్లను ప్రభుత్వం ఆదుకోవాలి



లక్కవరపుకోట, అక్టోబర్ 6 ప్రభాతవార్త : మండలంలోని గోల్డ్‌స్టార్ జంక్షన్ వద్ద గల వెంకటసాయి కల్యాణమండపంలో ఆదివారం స్వయందారపు కనకరావు ఆధ్వర్యంలో జరిగిన ఉత్తరాంధ్ర ఎనిమిది జిల్లాలకు సంబందించిన బొమ్మల తయారీ దారులతో జరిగిన సమావేశంలో ఒక నూతన సంఘం ఏర్పాటు చేసుకుని నూతన కార్యవర్గాన్ని నియమించుకున్నారు. సంఘం అధ్యక్షురాలు విశాఖ జిల్లా వేపగుంటకు చెందిన మానే పల్లి జిజిబాబు విజయనగరానికి చెందిన శ్రీకాకుళం చిన్నారావు ఉపాధ్యక్షులుగా స్వయంవరపు కనకారావును కార్యదర్శిగా అలాగే ఇతర జిల్లాల వారితో కమిటీ ఏర్పాటు చేసుకున్నారు. ఈ సమావేశానికి వచ్చిన వారు కులవృత్తిని కొనసాగించడంతో ఎదుర్కొంటున్న ఇబ్బందులపై పూర్తిస్థాయిలో చర్చించుకున్నారు. అద్యక్షుడు ఇతర సభ్యులు మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో బొమ్మల తయారు చేసేవారికి పెట్టుబడిరి తగ్గట్టుగా వ్యాపారం జరగడం లేదని వ్యాపారంతో చాలా నష్టాలు చవి చూస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వాలు కుమ్మరి కులానికి చెందిన వారికి ఎటువంటి చేయూత ఇవ్వక పోవడంతో కుండల తయారు చేయుటలో గిట్టుబాటు లేక వాటికి విలువ లేక ఈ రోజున చాలా ఇబ్బంది పడి పరిస్తిఇలో కుమ్మర కుటుంబాలు పేదరికంలో మగ్గుతూ విదిలేని పరిస్థితిలో ఇటుకుల తయారీ పని కోసం ఇతర రాష్ట్రాలకు వలస పోయి కూలీలుగా మారి జీవనం సాగిస్తుంటే మిగిలిన వారు కొద్దికొద్దిగా ఉన్నటువంటి గ్రామాలలో బొమ్మలు తయారు చేసుకుంటూ కుండలు తయారు చేసుకుంటూ జీవనోపాధి సాగిస్తున్నారని బొమ్మల వ్యాపారం కూడా చాలా అద్వాన్న స్థితిలో ఉన్నందున తమ బతుకులు నష్టాలతో ఆవేదనతో నిండిపోయి ప్రభుత్వ సహాయం కోసం ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. మండలానికి చెందిన జి.లక్ష్మి అనే బాలిక రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతుందని తెలుసుకుని ఇదే సమావేశంలో ఆమె వైద్య ఖర్చుల నిమిత్తం సభ్యులు అందరూ కలిసి 35 వేలు నగదును పోగు చేసి బాలిక తల్లిదండ్రులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అద్యక్షుడు మానేపల్లి జేజిబాబు, వేపగుంట ఉపాధ్యక్షులు శ్రీకాకుళం చిన్నారావు, విజయనగరం ప్రదాన కార్యదర్శి స్వయంవరపు కనకారావు తదతరులు పాల్గొన్నారు.

## ప్రజా రక్షణే మా బాధ్యత



చీపురుపల్లి, అక్టోబర్ 6 ప్రభాతవార్త : ప్రజా రక్షణే మా బాధ్యతగా జిల్లా పోలీస్ ఉననతాధికారుల ఆదేశాల మేరకు ముందుస్తు చర్యలు చేపడుతున్నామని చీపురుపల్లి ఎస్.ఐ ఎల్.దామోదరరావు అన్నారు. ఆదివారం ఆయన చీపురుపల్లి విలేకర్లతో మాట్లాడుతూ డిఎస్పీ, సిఐ ఇచ్చిన ఆదేశాల మేరకు నేరాల నియంత్రణకు ముందుస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన వివరించారు. దసరా, దీపావళి పండుగ శెలవుల్లో ప్రజలు ఇంటిని వదలి సొంత ఊర్లకు వెళితే సదరు సమాచారాన్ని దగ్గరలో ఉనన పోలీస్‌స్టేషన్ అందించిన రారతి గస్తీ సమయంలో సదరు ఇంటిని పరిశీలనలో ఉంచుతామని ఆయన అన్నారు. తాళం వేసిన ఇళ్లల్లో చోరీలు జరగకుండా ముందుస్తు జాగ్రత్తలు తీసుకోవడానికి చర్యలు చేపట్టనున్నామన్నారు. దసరా పండుగ రోజుల్లో ఇళ్లకు తాళం వేసే ఊళ్ళకు వెళ్ళిన వారు దొంతగనాలు జరగకుండా అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రజలు తమ విలువైన వస్తువులు ఎదుట వారికి ఇచ్చి మోసపోవద్దని ఇరుగు పోరుగు వారిని తమ ఇంటిని కనిపెట్టి ఉండమని చెప్పి వెళ్ళడం మంచిదని ఎస్.ఐ సూచించారు. పక్కింటి వారి ద్వారా ఇంటికి సంబందించి సమాచారాం ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించి నేరాలు నివారణకు కోసం తమకు తెలిసిన సమాచారం అందజేయాలనిఈ సందర్భంగా ఆయన కోరారు.

## పడాల అరుణకు మంత్రి కొండపల్లి పరామర్శ



గజపతినగరం, అక్టోబరు 6 ప్రభాతవార్త : జనసేన రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటి సభ్యురాలు , మాజీ మంత్రి పడాల అరుణను రాష్ట్ర ఎంఎస్ఎంఇ ,సెర్ప్ శాఖల మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఆదివారం పరామర్శ చేశారు. ఇటీవల అరుణ కుమారుడు శరత్ చంద్ర మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మంత్రి శ్రీనివాస్ ఆదివారం ఆమె ఇంటికి వెళ్లి పరామర్శ చేశారు మనో ధైర్యంతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీనివాస్ వెంట మాజీ జెడ్పిటిసి మక్కువ శ్రీధర్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి పివివి గోపాలరాజు, పార్టీ నాయకులు పడాల అప్పలనాయుడు, రాంజీరాజు, జనసేన మండల కమిటి అద్యక్షుడు మునకాల జగన్ ఉన్నారు.

## అభివృద్ధి పనులకు నిధులు మంజూరు : ఎమ్మెల్యే కూన



**ఆముదలవలస, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

ఆముదలవలస నియోజకవర్గంలో సరుబుజ్జిలి, పొందూరు, బుర్జా, ఆముదలవలస మండలాల్లో వివిధ పంచా యతీలు సిమెంటు, కాలువలు, వహదారులు చేపట్టేందుకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే కూన రవికుమార్ తెలిపారు. పొందూరు మండలానికి రూ. 262 లక్షలు, ఆమదాలవలస మండలానికి 251.51. లక్షలు, బుర్జ మండలానికి రూ.133.50. లక్షలు, సరుబుజ్జిలి మండలానికి రూ.108.50 లక్షలు మంజూరైనట్లు రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధి హామీ పథకం, గ్రామీణ మంచినీటి శాఖ అక్టోబర్ 4న జారీ చేసిందని వివరించారు. వీటి నిధులకు పరిపాలన ఆమోదం తెలిపిందని, ఈ నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్‌కు ఎమ్మెల్యే కూన రవి కుమార్ ధన్యవాదాలు తెలిపారు. త్వరలో ఈ పనులను ఆయా పంచాయితీలో చేపడుతున్నట్లు వివరించారు.

### ఆమదాలవలసను ఇసుక, లిక్కర్ మాఫియాలకు

## అడ్డాగా తయారుచేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్

### వైఎస్ఆర్‌సీపీ ప్రచార విభాగం జోనల్ ఇన్‌ఛార్జి చింతాడ రవికుమార్



**ఆమదాలవలస, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

ప్రశాంతతకు మారుపేరుగా ఉండే ఆమదాల వలస నియోజకవర్గాన్ని ఇసుక మాఫియా, లిక్కర్ మాఫియా లకు అడ్డాగా స్థానిక ఎమ్మెల్యే కూన రవి కుమార్ తయారు చేశారని, ఆ మాఫియాల ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని వైఎస్ ఆర్సిపి ప్రచార విభాగం జోనల్ ఇన్చార్జి చింతాడ రవికుమార్ అన్నారు. ఆమదాలవలసలో స్థానిక జగనన్న ప్రజా సేవా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చింతాడ రవికుమార్ ఆదివారం మాట్లాడుతూ గత 4 నెలలుగా నియోజక వర్గంలోని అన్ని మండలాల్లో కూన రవికుమార్ తన ఇసుక మాఫియాను రంగంలోకి దించి యధేచ్ఛగా రోజూ వందల కొద్ది లారీలను అక్రమంగా తరలిస్తూ రోజుకు 2 కోట్ల రూపాయిల ఆక్రమ సంపాదన చేస్తున్నారని, స్థానికంగా ప్రశ్నిస్తున్న నాయకులపై భౌతిక దాడులకు దిగుతూ హత్యాయత్నాలకు తెగబడుతున్నారని రవికుమార్ అన్నారు. ఇప్పుడు గత రెండు రోజులుగా మద్యం షాపులకు టెండర్ల విషయంలో కూడా ఇదే విధంగా తన మాఫియాను దించి, మద్యం షాపులకు టెండర్లు వేసిన వ్యక్తులపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, కూన రవికుమార్ నేరుగా షాపులకు టెండర్లు వేసిన వారికి ఫోన్ చేసి ఆమదాలవలస నియోజక వర్గం నాది, ఇక్కడ ఎవరూ టెండర్లు వెయ్యకూడదని, తన మాట కాదని టెండర్లు వేస్తే వారి అంతు చూస్తానని బెదిరింపులకు పాల్పడుతున్నారని,ఇలా బెదిరించి నియోజక వర్గంలోని షాపులన్నీ కూన రవికుమార్ తన గుప్పిట్లో పెట్టుకుని అధిక ధరలకు మద్యాన్ని అమ్మి కోట్ల రూపాయిల ఆక్రమ సంపాదనకు ఈ మాఫియాను తయారు చేస్తున్నారని రవికుమార్ అన్నారు. ఇలాంటి సంస్కృతి ఎక్కడో బీహార్ లో ఉంటుందని విన్నామని, అదే సంస్కృతికి ఇప్పుడు ఆమదాలవలస నియోజకవర్గంలో కూన రవికుమార్ తెరలేపుతున్నారని, ఇది మంచి సాంప్రదాయం కాదని, ప్రజలు ఇచ్చిన అవకాశాన్ని ప్రజాసేవకు వినియోగించాలని, త్వరలో ఒక ప్రణాళికా బద్ధంగా ఈ మాఫియా ఆగడాలను అడ్డుకుంటామని చింతాడ రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి ప్రచారవిభాగం జిల్లా ఉపాధ్యక్షులు కొప్పల ఈశ్వరరావు, అన్నెపు క్రిష్ణ, బుడుమూరు రామ్మోహన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ వైద్యులకు వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు



**కొత్తూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం కొత్తూరు భామిని సీతంపేట మండ లాలకు చెందిన గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు జరిగింది. సమావేశంలో అభయ హాస్పిటల్స్ అధినేత డా.అశోక్ కుమార్ జనరల్ ఫిజీషియన్ గ్రామీణ వైద్యులకు ప్రస్తుతం ఉన్న వ్యాధులపై అవగా హన కల్పించారు. ఈ వైద్య విజ్ఞాన అవగాహనా సదస్సుకు జిల్లా నాయకులు, మండల నాయకులతో పాటు సుమారు 100 మంది గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధికి నియంత్రణే శాశ్వత పరిష్కారం

### - నెఫ్రాలజీ డాక్టర్ గిరిబాబు



**కాశిబుగ్గ, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

ప్రముఖ సామాజిక వేత్త బద్రి కూర్మారావు కిడ్నీ వ్యాధిపై రచించిన "కిడ్నీ విషాద ఛాయలు'' అనే పుస్తకావిష్కరణలో ఉస్మానియా మెడికల్ కాలేజ్ లో నెఫ్రాలజీ వైద్య విద్యని అభ్యసిస్తున్న డాక్టర్ గిరిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కిడ్నీ వ్యాధిపై పోరాటంలో నియంత్రణే శాశ్వత పరిష్కారం అని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న రైతులు శారీరక శ్రమ వల్ల శరీరం డీ హైడ్రేషన్ అవ్వకుండా జాగ్రత్తగా ఉండాలని, దాహంతో ఉన్నప్పుడు చక్కెర మోతాదు అధికంగా ఉన్న ద్రావణాలు సేవించడం మంచిది కాదని తెలిపారు. కిడ్నీ వ్యాధి వల్ల ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఒకటి డయాలసిస్, ట్రాన్సప్లాంటేషన్ వంటి పరిష్కార మార్గాలు ఉన్నాయని భరోసా ఇచ్చారు. బద్రి కూర్మారావు రచించిన "ఉద్దానం విషాద ఛాయలు'' పుస్తకం ప్రతి ఒక్కరు చదివి కిడ్నీ వ్యాధిపై అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ కే.ఎస్ చలం, డాక్టర్ తెప్పల ఆనంద్, కుత్తుమ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా ఇసుక సరఫరా

### అందుబాటులో ఆరువేల మెట్రిక్ టన్నులు - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

### ఇసుక అక్రమ రవాణాపై కఠిన చర్యలు - జిల్లా ఎస్పి కె.వి. మహేశ్వరరెడ్డి




**శ్రీకాకుళం, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇసుక పంపిణీ విధానం జిల్లాలో చట్టబద్ధంగా, సజావుగా, సులభతరంగా సాగేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో జేసీ ఫర్మాన్ అహ్మద్, జిల్లా ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డి తో కలిసి ఆదివారం సాయంత్రం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. జిల్లాలో ఇసుక కొరత లేదని, ప్రస్తుతానికి 6000 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని, ఇసుక బుక్ చేసుకున్న 24 గంటల్లోనే సరఫరా చేస్తున్నామని వివరించారు. అక్రమంగా ఇసుక తవ్వకాలను నిర్వహించినా, అక్రమంగా రవాణా చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని, ఈనెల 16 వ తేదీ నుంచి జిల్లాలో కొత్తగా ఆరు ఇసుక రీచ్ లను ప్రారంభించి, పూర్తిగా అందుబాటులో తీసుకొస్తామని తెలిపారు. మరికొన్ని కొత్త రీచ్‌లను, డీసిల్టింగ్ కేంద్రాలను గుర్తించామని, అవికూడా త్వరలో అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. ఇసుకను పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో ఎపి శాండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ ద్వారా కేటాయించడం జరుగుతోందని, ఇసుక కావాల్సినవారు ఎవరైనా (https://www.sand.ap.gov.in) లో బుక్ చేసుకోవచ్చని, లేదంటే వారి సమీపంలోని సచివాలయానికి వెళ్లి బుక్ చేసుకోవచ్చని తెలిపారు. వినియోగదారులు సొంతంగా వాహనం తెచ్చుకుంటే, దానిలో ఇసుక నింపి తీసుకువెళ్లవచ్చని, అలాగే జిల్లాలో ఆర్‌టిఓ వద్ద నమోదు చేసుకున్న, జిపిఎస్ విధానంతో అనుసంధానించ బడిన వాహనాలు అందుబాటులో ఉన్నాయని, వీటి ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన రవాణా ఛార్జీలను చెల్లించి ఇసుకను తీసుకువెళ్లవచ్చునని సూచించారు. ఇసుక తవ్వకాలు, సరఫరా, రవాణాపైనా నిరంతరం నిఘా ఉంటుందని స్పష్టం చేశారు. థర్డ్ పార్టీ ద్వారా కూడా ఇసుక సరఫరాపై నిఘా ఉంచుతున్నామని, ఇసుక పొందడంలో సమస్యలు ఎదురైతే, 24 గంటలూ పనిచేసే జిల్లా స్థాయి ఫెసిలిటేషన్ సెంటర్‌ను సంప్రదించవచ్చునని, అలాగే టోల్ ఫ్రీ నెంబర్ 18004256012, వాట్సాప్ నెంబర్ 9701691657 ను సంప్రదించవచ్చన్నారు. ఎస్పి కె.వి మహేశ్వర రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో ఎక్కడైనా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరిపినా, అక్రమంగా ఇసుకను రవాణా చేసి కఠిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. వీరికి భారీగా జరిమానా విధించడంతోపాటు, కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. ఇప్పటి వరకు అక్రమార్కులపై రూ.5.75 లక్షలు జరిమానా కూడా విధించామని, పోలీస్, రెవెన్యూ, మైనింగ్ అధికారులతో జిల్లా స్థాయి టాస్క్‌పోర్స్‌ను ఏర్పాటు చేశామని అన్నారు.

## ఆర్టీసీ కాంప్లెక్స్‌ను ఆధునీకరిస్తాం

- రాష్ట్ర వ్యాప్తంగా మరో 1500- 2000 తీసుకొస్తాం
- నాలుగు నెలల్లోనే శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో 11 కొత్త బస్సులను పునరుద్ధరించాం
- ఐదు కొత్త బస్సులను ప్రారంభించిన కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు
- శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్



**శ్రీకాకుళం, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌ను పూర్తిస్థాయిలో ఆధునీకరిస్తామని కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు తెలిపారు. నగరంలోని శ్రీకాకుళం వన్ డిపో పరిధిలో ఐదు కొత్త బస్సులను కేంద్ర పౌరవిమాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ లు జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ వైసీపీ పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వ్యవస్థలు నిర్వీర్యం అయిందన్నారు. ఢిల్లీ నుంచి తిరుపతికి ఉన్న ఫ్లైట్ కనక్టవిటీని నిలిపేశారని, తాను బాధ్యతలు చేపట్టిన వెంటనే తిరిగి దానిని పునరుద్ధరించానని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌కు కూడా ఆరు కొత్త ఫ్లైట్ కనెక్టివిటీ పెంచామని ప్రయాణీకులకు రవాణా సౌకర్యాలు కల్పించేలా చర్యలు చేపడుతున్నామని వివరించారు. త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సౌకర్యార్థం మరో 1500 నుంచి 2000 బస్సులను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. సోలార్, ఎలక్ట్రిక్ బస్సులను కూడా నడిపించేందుకు చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. దీని ద్వారా కాలుష్యాన్ని నివారించేందుకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. శ్రీకాకుళం ఆర్టీసీ కాంప్లెక్స్‌కు సంబంధించి ఎమ్మెల్యే గొండు శంకర్ సమస్యలను పరిశీలించారని తెలిపారు. వర్షం కురిసిన సమయంలో నీరంతా కాంప్లెక్స్ ఆవరణలోనే నిలిచిపోతోందని రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి సమస్య పరిష్కారానికి చొరవ చూపుతానని హామీనిచ్చారు. గతంలో శ్రీకాకుళం కాంప్లెక్స్‌లో అభివృద్ధి పనులను సంబంధించి ఎంపీ ల్యాడ్స్ నిధుల నుంచి రూ.45 లక్షలు అందజేశానని గుర్తు చేశారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ ఏడేళ్లుగా జిల్లా ప్రజలకు అవకాశం లేకుండా పోయిన శ్రీకాకుళం టు విజయ వాడ ఇంద్ర బస్సును మరలా పునరుద్దరించామని వివరించారు. వైసీపీ పాలనలో ఒక్క బస్సు కూడా మరమ్మతు చేయలేదని తాము అధికారంలోకి వచ్చిన వెంటనే రాష్ట్రవ్యాప్తంగా 1437 కొత్త బస్సులను అందుబాటులోకి తెచ్చామన్నారు. శ్రీకాకుళం 1,2 డిపోల పరిధిలో 11 బస్సులను కొత్తగా రన్నింగ్‌లోకి తెచ్చామని త్వరలో మరో 30 బస్సులు రావాల్సి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా 1 డిపో ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ. విజయకుమార్ 1,2 డిపో మేనేజర్లు అమరసింహుడు, శర్మ సిబ్బంది, పాల్గొన్నారు.

## 26 మంది యువకుల రక్తదానం



**ఇచ్ఛాపురం, అక్టోబర్ 5, ప్రభాత వార్త :**

కేశుపురం గ్రామపంచాయితీలో ఐటీడీపీ నేత నరేంద్ర రెడ్డి జన్మదినం సందర్భంగా 26 మంది రక్త దానం చేశారు. ఎమ్మెల్యే బి అశోక్ రక్తదాన శిబిరాన్ని ప్రారంభం చేశారు. కేసుపురం పంచాయితీలో గల కేసుపురం, సన్యాసి పుట్టుగ, నీలాపు పుట్టుగ గ్రామాల ప్రజల కు మెగా ఉచిత వైద్య శిబిరం మరియు మెగా రక్త దాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య శిబిరానికి 200 మంది వారికీ (269 రకాల సేవలు), మందులు ఇవ్వడం జరిగింది .అదే విధంగా రక్త దానం కార్యక్రమానికి 26 మంది రక్త దానంవేయడంచేయటం జరిగింది, రక్తపరీక్షలు చేయండం జరిగింది, ఇంకా వివిధ రకాలైన వైద్య సేవలు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అశోక్ , డాక్టర్లు ఉంగా సాయి కుమార్ బృందం పాల్గొన్నారు. ఎక్స్ ఎంపీపీ దక్కత డిల్లీరావు, దక్కత కామేశ్వర రావు, ఎస్ సహదేవ్ రెడ్డి, బి.రాజేంద్రప్రసాద్, యువరాజు, పి.దుర్యోధన, హరీష్, ఎస్.గణపతి, ఆర్.సోమేష్, బి.శ్యామ్, పి.జగన్నాథము, ఎం.జోగారావు, జి.భీమరాజు,ఎం. నీలాద్రి, పి.పురుషోత్తం, సూరు కామరాజు,ఎస్.హేమసుందర్, పి.తిమ్మరాజు, పి.గోపీ, మర్ల రమరావు,హరికృష్ణ, కన్నయ్య, బి.తిరుపతి, బి.సంతోష్, పి.రుక్మంగాధర్, ఎన్.చంద్రమణిరెడ్డి, నూకరాజు పెద్దలు, యువత మహిళలు, కూటమి సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి




**సంతకటి మండలం ప్రభాతవార్త :**

మండలంలో పులిట మామిడిపల్లి తదితర గ్రామాల్లో దుర్గాదేవి ఉత్సవాలు సందర్భంగా ప్రతి ఒక్కరు కూడా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సంతకటి ఎస్ఐ ఆర్.గోపాల్ రావు విద్యార్థులకి యూత్ కి గ్రామస్తులకి వివరించడం జరిగింది వాటిపై అవగాహన సదస్సు కల్పించడం జరిగింది దుర్గ దేవి ఉత్సవాల్లో తగదాలకు దూరంగా ఉండి దుర్గ దేవి నవరాత్రులు సక్రంగా చేసుకోవాలని ఎస్ఐ గోపాలరావు సూచించడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు యూత్ కుర్రవాలు పాల్గొనడం జరిగింది ఏమైనా తగాదాలు వచ్చిన వారిపై కేసు నమోదు చేయడం జరిగిదని సూచించడం జరిగింది.

## లిమ్మేశ్వరి అమ్మవారికి నెయ్యి పంపిణీ



**కంచిలి, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

కంచిలి మండలం ముండ్ల పంచాయతీ లక్ష్మీ పురం గ్రామం వద్ద గల లేమ్మేశ్వరి అమ్మవారికి లిమ్మేశ్వరి ట్రాక్టర్ యూనియన్ సభ్యులు 15 కేజీలు నెయ్యిను పంపిణీ చేశారు. దసరా నవరాత్రి సందర్భంగా అమ్మవారికి ఈ పంపిణీ చేసినట్లు యూనియన్ సభ్యులు తెలిపారు.

## తహశీల్దార్లు, డిప్యూటి తహసిల్దార్లతో రెవిన్యూ అధికారి సమావేశం



**టెక్కలి, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

రెవిన్యూ డివిజినల్ అధికారి, టెక్కలి వారు ఈ రోజు అనగా తే.06.10.2024 దిన డివిజినల్ లోగల మండల తహశిల్దార్లు మరియు డిప్యూటి తహసిల్దార్ల వారితో సమావేశము ఏర్పాటు చేసి డివిజినల్ లో గల రెవిన్యూ మరియు ఇతర అంశములపై చర్చించి తగు సూచనలు జారీ చేయడమైనది.

## ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు రెండురోజులు రిఫ్రెషర్ శిక్షణ

**కొత్తూరు, అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

మండల ప్రధాన కేంద్రమైన కొత్తూరులో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు రెండు రోజులపాటు రిఫ్రెషర్ శిక్షణా కార్యక్రమం జరుగుతుందని మండల పరిషత్ పరిపాలనాధికారి బసవ వెంకట ప్రసాదరావు స్థానిక విలేకర్లకు ఆదివారం వెల్లడించిన ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణా కార్యక్రమం ఏపి ఎస్ఐఆర్‌డిపిఆర్ 2024-25 ఏక్షన్ ప్లాన్‌లో భాగంగా జరుగుతుందని ఆయన ప్రకటనలో తెలియజేసారు. కావున ఈ నెల 7, 8 తేదీల్లో (సోమ, మంగళ వారాల్లో) జరగనున్న నేపథ్యంలో శిక్షణా కార్యక్రమానికి మండలానికి చెందిన ఉప సర్పంచులు, వార్డు సభ్యులు తప్పకుండా హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## డిఆర్‌హెచ్‌పి దాఖలు చేసిన స్కోడా ట్యూబ్స్ లిమిటెడ్

**టెక్కలి, అక్టోబర్ 6, ప్రభాత వార్త :**

స్కోడా ట్యూబ్స్ లిమిటెడ్ తన డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ (డిఆర్‌హెచ్‌పి)ని మార్కెట్ రెగ్యులేటర్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబి)కి ఇనీషియల్ పబ్లిక్ ఆఫరింగ్ (ఐపిఓ) ద్వారా నిధులను సేకరించేందుకు దాఖలు చేసింది. ఐపిఓ అనేది రూ. 275 కోట్ల వరకు ఈక్విటీ షేర్ల యొక్క పూర్తి తాజా ఇష్యూ. తాజా ఇష్యూ ద్వారా వచ్చే ఆదాయం అతుకులు లేని మరియు వెల్డెడ్ ట్యూబ్‌లు మరియు పైపుల ఉత్పత్తి సామర్థ్యాన్ని విస్తరించడం, కంపెనీ యొక్క భాగమైన వర్కింగ్ క్యాపిటల్ అవసరాలు మరియు సాధారణ కార్పొరేట్ ప్రయోజనాల కోసం మూలధన వ్యయం కోసం ఉపయోగించబడుతుంది. కంపెనీ భారతదేశంలో 14 సంవత్సరాల అనుభవం ఉన్న స్టెయిన్‌లెస్-స్టీల్ ట్యూబ్‌లు మరియు పైపుల తయారీదారు. ఉత్పత్తులు విస్తృతంగా వర్గీకరించబడ్డాయి.

# శ్రీకాకుళం వార్త



## నారావారి పల్లెకు ఎంపీ కలిశెట్టి

- చంద్రబాబు సొంతింటిని సందర్శించి, ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన ఎంపీ
- అనంతరం చంద్రబాబు మాతృమూర్తుల ఘాట్‌ను సందర్శించిన ఎంపీ







**రణస్థలం, అక్టోబరు 6 ప్రభాతవార్త :**

రాష్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు స్వగ్రామమైన నారావారి పల్లెను విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పల నాయుడు ఆదివారం సందర్శించారు. చంద్రబాబు కులదైవమైన నాగాలమ్మతల్లికి ఎంపీ ప్రత్యేక పూజలు చేసి అనంతరం చంద్రబాబు మాతృమూర్తులైన ఖర్జూరనాయుడు, అమ్మన్నమ్మ ఘాట్‌ను సందర్శించి నివాళర్పించారు. అలాగే తెదేపా వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు విగ్రహానికి ఎంపీ ఘనంగా నివాళర్పించారు. ఈ సందర్భంగా నారావారి పల్లె సర్పంచ్ బొబ్బా లక్ష్మిగిరినాయుడు, ఉప సర్పంచ్ రాకేష్ చౌదరి, ముఖ్యమంత్రి చంద్రబాబు పినతండ్రి కుమారుడు నారా సుబ్రహ్మణ్యనాయుడు, నారా నిరంజన్‌నాయుడుతో పాటు పలువురుని కలిసి చంద్రబాబు జీవిత విశేషాలను అడిగి తెలుసుకున్నారు. 1979లో తొలిసారిగా ఎమ్మెల్యే అయిన చంద్రబాబు దానంగా ఇచ్చిన 3ఎకరాల స్థలంలో నిర్మించిన ఆసుపత్రికి, కళ్యాణ మండపాలను ఎంపీ సందర్శించారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ రాజకీయాల్లో అడుగుపెట్టక ముందే ప్రజల క్షేమం కోసం పరితపించిన మహానాయకుడు చంద్రబాబునాయుడని ఎంపీ కొనియాడారు. మనిషి మహోన్నతగా ఎదగడానికి ఆయన పెరిగిన వాతావరణం, పరిస్థితులు కారణమౌతునని అందుకు చంద్రబాబునాయుడే నిదర్శంగా చెప్పవచ్చు నన్నారు. తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి పాదాల చెంత ఉన్న నారావారి పల్లెకు చెందిన ముఖ్య మంత్రి చంద్రబాబు శ్రీవారికి భక్తుడన్నారు. ఒక్కసారి రాష్ట్ర ముఖ్యమంత్రి అయితే విలాస భవంతులు నిర్మించుకున్న నాయకులు ఉన్న ఈరోజుల్లో నాలుగు సార్లు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబుకు తన సొంత ఊరిలో ఇప్పటికీ సాదారణ ఇళ్లే ఉండటం ఆయన నిజాయితీకి, నిబద్ధతకు అద్దం పడుతోంద న్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ఆమె మామ పేరుతో గ్రామంలో చేపట్టిన సుజల స్రవంతి వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలను ఎంపీ సందర్శించారు. తనకు చంద్రబాబునాయుడే ఆదర్శమని ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని ఎంపీ సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## అక్రమ యూరియా పట్టుకున్న టీడీపీ నాయకులు

### - వైసీపీ నాయకుడు అక్రమ రవాణా చేస్తున్నట్లు గుర్తింపు





**కంచిలి, అక్టోబర్6, ప్రభాత వార్త :**

కంచిలి మండలం ఎమ్మెన్ పల్లి గ్రామం దగ్గరలో అక్రమంగా రవాణా చేస్తున్న యూరియాను కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పట్టుకు న్నారు. కంచలి మండలం డీజే పురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు లడ్డు కేశ్వర పాత్ర ఒరిస్సా నుండి బొలెరో వాహనంలో 70 బస్తాల యూరియాను తీసుకు వస్తున్నట్లు సమాచారం తెలుసుకున్న కంచిలి మండలం ఎమ్మెన్ వల్లి ఏరియాకి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మాటువేసి పట్టుకున్నారు. పట్టుకున్న యూరియాను వ్యవసాయ అధికారులకు అప్పచెప్పుతున్నట్లు తెలిపారు.

## పైడిభీమవరం చెక్ వద్ద పటిష్ట నిఘా ఉంచాలి

### - జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ - ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి - జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం,సెప్టెంబర్,6, ప్రభాత వార్త :**

పైడిభీమవరం వద్ద పటిష్ట నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. జిల్లా సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ రవాణా అరికట్టాలని జిల్లా ఎస్పీ శ్రీ కేవీ మహేశ్వర రెడ్డి సూచించారు.పైడిభీమవరం వద్ద ఉన్న చెక్ పోస్టును జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్ లతో ఆదివారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే వాహనాలను తనిఖీ చేసేందుకు పాక్షికంగా ఒక షెడ్ వేయాలని, అక్కడ లైటింగ్ తక్కువగా ఉందని మరింత లైటింగ్ పెంచాలని ఆదేశించారు. వాహనాలు ఆపేందుకు స్టాపర్ ఏర్పాటు చేయాలన్నారు. చెక్ పోస్టు వద్ద సిబ్బందిని పెంచి బలోపేతం చేయాలని ఆదేశించారు. చెక్ పోస్టు వద్ద మౌలిక సదుపాయాలు పెంచాలన్నారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్, ఎస్పీ వాహనాల తనిఖీల సరళిని పరిశీలించారు. ఈ తనిఖీలో శ్రీకాకుళం రెవెన్యూ డివిజనల్ అధికారి కె. సాయి ప్రత్యూష, తహసీల్దార్, తదితరులు పాల్గొన్నారు.

## 52 మద్యం షాపులకు 174 దరఖాస్తులు

### - దరఖాస్తు చేసుకునేందుకు మరో మూడు రోజులే గడువు - దరఖాస్తుల స్వీకరణకు మరింత ముమ్మర ఏర్పాట్లు - పారదర్శకంగా షాపులు కేటాయింపు - అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిశోర్

**వీరఘట్టం, అక్టోబర్ 06, ప్రభాత వార్త :**

నూతన మద్యం పాలసీ ద్వారా జిల్లాలోని 52 షాపులకు గాను 174 దరఖాస్తులు అందాయని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ జీవన్ కిశోర్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తుల స్వీకరించేందుకు ఇంకా మూడు రోజులే గడువు ఉన్నందున, మరింత ముమ్మర ఏర్పాట్లు చేసినట్లు ఆయన చెప్పారు. ఆసక్తి గల వారు ప్రభుత్వం నిర్దేశించిన రూ.2లక్షలు ( నాన్ రిఫండబుల్ ) రుసుమును చెల్లించి తమ దరఖాస్తులను సమర్పించాని చెప్పారు. అక్టోబర్ 9వ తేదితో గడువు ముగుస్తున్నందున దరఖాస్తు దారులు పార్వతీపురం, సీతానగరం, సాలూరు, కురుపాం, పాలకొండ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లలో దరఖాస్తులను సమర్పించవచ్చున్నారు. జిల్లాలో నూతన మద్యం పాలసీ చాలా పారదర్శకంగా జరుగుతుందని, అక్టోబర్ 11వ తేదీన జిల్లా కలెక్టర్ సమక్షంలో డ్రా తీసి షాపులను కేటాయించడం జరుగుతుందని పేర్కొన్నారు.

## వీరఘట్టం అందాలని చూదం రారండి..!



**వీరఘట్టం అక్టోబర్ 6, ప్రభాతవార్త :**

మండల కేంద్రం వీరఘట్టం మేజర్ పంచాయతీలో పారిశుధ్యం తాండవిస్తుంది వీరఘట్టం అందాలు చూసేందుకు ప్రజలు తహతహలాడుతున్నారు. మేజర్ పంచాయతీలో అధికారులు ఉన్న వారు కేవలం కార్యాలయం కే పరిమితమవుతున్నారు. తప్ప క్షేత్రస్థాయిలో వారు పర్యటించిన దాఖలాలు లేవు. ఎక్కడ వేసిన గొంగళి అక్కడలాగే ఇక్కడ పారిశుధ్యం తాండవిస్తుంది దీని కారణంగా ప్రజలు అనారోగ్యం పాలవుతూ ఆసుపత్రులు చుట్టూ తిరగవలసిన పరిస్థితి దాపురించిందంటే ఈ పరిస్థితికి నిలువెత్తు నిదర్శనం ఈ దృశ్యమాలకే మరి... ఇందుకు ఉదాహరణ ఈ ఫోటో.... ఈ రోడ్డును చూశారా ...ఇది గౌడవీధి నుండి సొండి వీధి, లెంక వీధి, పప్పల వీధి, సెగిడి వీధి, కొండ వీధి, రెల్లి వీధి లకువెళ్లే ప్రదాన రహదారి ఇదే ... వీరఘట్ట మేజర్ పంచాయతీ సర్పంచ్ ఇంటికి కూడా ఇదే దారి. ఈ రహదారి నుండి నిత్యము ప్రయాణికులు వెళ్తూనే ఉంటారు. వారంతా తిట్టుకొని, ముక్కు మూసుకొని వెళ్తున్న పరిస్థితి ఇది. అధికారులు ప్రత్యేకంగా ఈ రహదారిని పర్యవేక్షిస్తే పూర్తిగా మీకే అర్థమవుతుంది. ఈ పరిస్థితి పూర్తిగా పోవాలంటే అధికారులు స్వయంగా చూడాల్సిందే మరి..

7-10pg10-f.qxd:7-10pg10-f.qxd 1/1/02 8:53 AM Page 1



## టెన్నిస్ ఛాంపియన్స్ విజేతగా వైదేహి, రిథిన్




**ఢిల్లీ:** ఫెనెస్టా ఓపెన్ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో వైదేహిచౌదరి, రెథిన్ ప్రణవ్ విజేతగా నిలిచారు. ఈ జాతీయ టెన్నిస్ ఛాంపియన్‌షిప్‌లో మహిళల విభాగంలో టాప్ సీడ్, గుజరాత్ క్రీడాకారిణి వైదేహిచౌదరి విజేతగా నిలిచింది. మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్‌గా బరిలోకి దిగిన వైదేహి 6-3, 6-3తో తమిళనాడుకు చెందిన మాయా రేవతిఏ విజయం సాధించింది. గంటన్నర పాటు సాగిన తుది పోరులో తొలి గేమ్ కోల్పోయిన వైదేహి ఆ తర్వాత వరుసగా మూడు గేములు నెగ్గి ముందంజలోకి వచ్చింది. అదే జోరులో తొలి సెట్ కైవసం చేసుకున్న ఆమె రెండో సెట్ కూడా నెగ్గి రెండోసారి జాతీయ ఛాంపియన్‌గా నిలిచింది. కాగా పురుషుల సింగిల్స్ ఫైనల్లో అన్‌సీడ్, తమిళనాడుకు చెందిన ప్లేయర్ రెథిన్ ప్రణవ్ 6-4, 2-6, 6-2తో రైల్వేకు చెందిన నితిన్ కుమార్ సిన్హాపై గెలిచి ఛాంపియన్‌గా అవతరించాడు. క్వాలిఫయర్‌గా బరిలోకి దిగిన 17 ఏళ్ల రెథిన్ వరుస విజయాలతో సత్తా చాటి విజేతగా నిలిచాడు.



### మహిళల టి20 ప్రపంచ కప్:

# పాక్‌పై భారత్ విజయం

### 6 వికెట్ల తేడాతో చిత్తుగా ఓడిన దాయాది జట్టు

### బౌలర్ల దెబ్బకు చేతులెత్తేసిన పాక్ బ్యాటర్లు

**ఢిల్లీ:** ఐసీసీ మహిళల టీ20 వరల్డ్ కప్ టోర్నీలో భారత్ చేతిలో పాకిస్థాన్ చిత్తుగా ఓడిపోయింది. పాక్‌పై 6 వికెట్ల తేడాతో భారత్ మహిళల జట్టు ఘన విజయం సాధించింది. భారత్ బ్యాటర్లలో షెఫాలీ వర్మ 32 పరుగులు, జెమీమా రోడ్రిగ్స్ 23 పరుగులు, హర్మన్ ప్రీత్ కౌర్ 29 పరుగులతో కీలక ఇన్నింగ్స్ ఆడి జట్టును గట్టెక్కించారు. స్మృతి మంధాన 7 పరుగులు, దీప్తి శర్మ 7 పరుగుల స్కోర్ చేసి సింగిల్ డిజిట్‌కే పరిమితమయ్యారు. దీంతో 18.5 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 108 పరుగులు చేసింది.

ఇక పాక్ బౌలర్లలో ఫాతిమా 2 వికెట్లు తన ఖాతాలో వేసుకోగా, సాదియా, ఒమైనా చెరో వికెట్ పడగొట్టారు. దుబాయ్‌లో ఆదివారం భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిసి తొలుత బ్యాటింగ్‌కు దిగిన పాకిస్థాన్ నామమాత్రపు స్కోరుకే పరిమితమైంది. భారత్ బౌలర్లు నిప్పులు చెరుగడంతో నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి పాక్ స్వల్పంగా 105 పరుగులు మాత్రమే చేసింది. పాక్ బ్యాటర్లలో నిధా దార్ 28 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచింది. భారత్ బౌలర్ల ధాటికి పాకిస్థాన్ 3వ వికెట్ కోల్పోయింది. 3 పరుగులు చేసిన సోహైల్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరింది. క్రీజులో నిధా దార్ వచ్చింది. అప్పటికి 8 ఓవర్లకు 3 వికెట్ల నష్టానికి 35 పరుగులు చేసింది. క్రీజులో మునీబా అలీ 16 పరుగులు, దార్ 2 పరుగులతో ఉన్నారు. శ్రేయాంకా పటిల్ చేతిలో మునీబా ఔట్ కావడంతో 44 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి పాక్ కష్టాల్లో పడింది. 11 ఓవర్లకు స్కోరు 4 వికెట్లు నష్టానికి 47 పరుగులే చేసింది. ఈ సమయంలో క్రీజులో రియాజ్ 1 పరుగు, నిధా దార్ 11 పరుగులో ఉన్నారు. తదుపరి క్రీజులో నిధా దార్ 19 పరుగులు, సైదా అరోబ్ 3 పరుగులతో ఉండగా, పాకిస్థాన్ 5వ వికెట్ కోల్పోయింది. తదుపరి 4 పరుగులు చేసిన రియాజ్ అరుంధతిరెడ్డి బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగింది. దీంతో 12.1 ఓవర్లకు పాక్‌స్కోరు కేవలం 5 వికెట్లు నష్టానికి 52 పరుగులే చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి పాక్ 7 వికెట్లు నష్టానికి 76 పరుగులు చేసింది. ఇలా 20 ఓవర్లు పూర్తయ్యే సరికి 105 పరుగులకే పాకిస్థాన్ పరిమితమైంది. భారత్ బౌలర్లలో అరుంధతిరెడ్డి 3 వికెట్లు పడగొట్టగా, శ్రేయాంక పాటిల్ 2 వికెట్లు, రేణుకా, దీప్తి శర్మ, ఆశా తలా వికెట్ సాధించారు.

## ముగ్గురు ప్లేయర్లకు లక్కీ ఛాన్స్

### రూ.4 కోట్ల నుండి రూ.11 కోట్లకు పెరిగిన వాల్యూ

**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2025కు లీగ్‌కు ముందు నిర్వహించే ఆటగాళ్ల మెగా వేలానికి సంబంధించి మారిన నిబంధలను భారత్ ప్లేయర్లకు కలిసొచ్చాయి. భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు తాజా నిబంధనలు పలువురు ఆటగాళ్ల తలరాతను మార్చేస్తున్నాయి. గతంలో రూ.4 కోట్లు పలికిన ఆటగాళ్లు త్వరలో జరగబోయే మెగా వేలంలో రూ.11 కోట్లకు వారి విలువ చేరింది. ఐపీఎల్ నిబంధనల మేరకు అన్‌క్యాప్ట్ జాబితా నుండి రిటైన్ చేసిన ఆటగాళ్లకు రూ.4 కోట్లు ఇస్తే సరిపోతుంది. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ముగ్గురు అన్‌క్యాప్డ్ ప్లేయర్లు టీమిండియాలో కనిపించారు. ఈ ఆటగాళ్ల బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో పాల్గొంటే అన్‌క్యాప్డ్ జాబితా నుండి బయటపడతారు. అయితే బంగ్లాదేశ్‌తో ఆదివారం ప్రారంభమైన టీ20లో టీమిండియాలో ఇద్దరు కొత్త ఆటగాళ్ల కనిపించారు. వారిలో మయాంక్ యాదవ్, నితీష్ కుమార్‌రెడ్డి ఉండగా, హర్షిత్ రాణా ఎక్కడా కనిపించ లేదు. ఈ ముగ్గురిలో బాంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టిమిండియా తరపున మయాంక్, నితీస్ అరంగేట్రం చేయడంతో వీరిద్దరు ఐపీఎల్ అన్‌క్యాప్డ్ లిస్ట్‌కు దూరంగా ఉంటారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్‌తో సిరీస్ ప్రారంభం కావడంతో ఏ ఆటగాడు అన్‌క్యాప్డ్ అయ్యాడనేది తేలిపోయింది. మయాంక్, నితీస్ బంగ్లాదేశ్‌తోజరిగే మ్యాచ్‌లో టీమిండియాలో ఉండడంతో వీరిద్దరూ అన్‌క్యాప్డ్ లిస్ట్‌కు దూరమయ్యారు. ఇక మిగిలింది హర్షిత్ రాణా ఒక్కడే అన్‌క్యాప్డ్‌గా మిగిలాడు. ఐపీఎల్ నిబంధనల ప్రకారం భారత్ తరపున




ఆడని, అలాగే ఐదేళ్ల పాటు అంతర్జాతీయ క్రికెట్ మ్యాచ్‌లో పాల్గొన్న ఆటగాళ్లను మాత్రమే అన్‌క్యాప్డ్ ప్లేయర్లుగా పరిగణిస్తారు. అలాగే ఈ ఆటగాళ్లను మెగా వేలానికి ముందు 5+1 లేదా 4+2 ఫార్ములా కిందా ఉంచుకోవచ్చు. అంటే మెగా వేలానికి ముందు ఒక ఫ్రాంచైజీ ఆరుగురు ఆటగాళ్లను ఉంచుకోవాలనుకుంటే, వారిలో ఒకరు తప్పనిసరిగా అన్‌క్యాప్డ్ ప్లేయర్ అయి ఉండాలి. ఈ వేలానికి ముందుకు గరిష్టగా 2 అన్‌క్యాప్డ్ ప్లేయర్లను రిటైన్ చేసుకోచ్చు. తద్వారా అన్‌క్యాప్డ్ జాబతాలో ఉంచిన ప్లేయర్లకు కేవలం 4 కోట్ల రూపాయలు మాత్రమే ఇస్తే సరిపోతుంది. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్‌లో అగ్రగామి స్పీడ్‌స్టర్‌గా ఉన్న మయాంక్ టీమ్ ఇండియాకు ఆడటంతో లక్నో ఫ్రాంచైజీ అతనిని నిలబెట్టుకోవడానికి కనీసం 11 కోట్ల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. అదేవిధంగా అన్‌క్యాప్డ్ జాబితాలో సన్ రైజర్స్ హైదరాబాద్ ఫ్రాంచైజీ నితీష్ కుమార్‌రెడ్డి ఎంపికైతే 4 కోట్లు రూపాయలు ఇస్తే సరిపోయేది కాని ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో టీమిండియా తరపున ఆడటంతో అతనికి కనీసం రిటైన్ మొత్తం 11 కోట్ల రూపాయలుగా ఉంటుది. ఇక కోల్‌కతా నైట్ రైడర్స్ ఫ్రాంచైజీ హర్షిత్ రాణాకు కూడా ఇదే నిబంధన వర్తిస్తుంది. గత సీజన్‌లో కోల్‌కతా తరపున మంచి ప్రదర్శన చేసిన హర్షిత్ ఇప్పుడు బంగ్లాదేశ్‌తో జరిగే సిరీస్‌లో అడటం లేదు. దీంతో ఇతను అన్డ్‌క్యాప్డ్ జాబితాలో ఉండటం వల్ల 4 కోట్ల రూపాయలకే పరిమితం కావాల్సి వచ్చింది.

## మహిళల టి20లో ఇంగ్లండ్ జయభేరి

**ఢిల్లీ:** ఇంగ్లండ్ స్థాయికి సరితూగని బంగ్లాదేశ్ బౌలింగ్‌లో మెరిసింది. కలిసొచ్చిన పిచ్‌పై మాజీ ఛాంపియన్‌ను ముప్పుతిప్పలు పెట్టింది. ఇంగ్లండ్ బౌలర్లు బౌలింగ్ అనుకూలించే వికెట్‌పై నిప్పులు చెలరేగడంతో మహిళ్ళల టీ20 ప్రపంచ కప్‌ను ఇంగ్లండ్ జట్టు విజయంతో ఆరంభించింది. గ్రూప్ బిలో షార్జాలో జరిగిన లీగ్ మ్యాచ్‌లో ఇంగ్లండ్ 21 పరుగుల తేడాతో బంగ్లాదేశ్‌పై విజయం సాధించిది. మొదట బ్యాటింగ్ చేపట్టిన ఇంగ్లండ్ నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 118 పరుగులు చేసింది. తర్వాత లక్ష్య ఛేదనకు దిగిన బంగ్లాదేశ్ 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 97 పరుగులే చేయగలిగింది. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ డానీ వ్యాట్ 40 బంతుల్లో 41 పరుగులు, 5 ఫోర్లు, మయా బౌచర్ 18 బంతుల్లో 23 పరుగులు, 3 ఫోర్లు చేసి మంచి ఆరంభమే ఇచ్చారు. 48 పరుగుల వద్ద బౌచర్ ఔట్ కావడంతో ఇంగ్లండ్ ఇన్నింగ్స్ గతి తప్పింది. మరో ఓపెనర్ డానీ వ్యాట్ మినహా న్ సివర్ బ్రంట్ 2 పరుగులు, కెప్టెన్ మీథెర్ నైట్ 6 పరుగులు, అలైజ్ క్యాప్సీ 9 పరుగులను స్వల్ప వ్యవధిలో బోల్తా కొట్టించిన బాంగ్లాదేశ్ బౌలర్లు ఇంగ్లండ్‌ను కష్టాల్లోకి నెట్టారు. ఓపెనర్లు తర్వాత ఏమీ జోన్స్ 12 పరుగులతో నాటౌట్‌గా ఒక్కరిదే రెండంకెల స్కోరు కావడం విశేషం. బాంగ్లా బ్యాటర్ల ఆటలేమి సాగ లేదు. వన్‌డౌన్ బ్యాటర్ శోభన మోస్తరి 48 బంతుల్లో 44 పరుగులు, 1 పోరు, 1 సిక్స్‌తో ఒంటరి పోరాటం చేసింది. కెప్టెన్ నిగార్ సుల్తానా 15 పరుగులు చేసినా కూడా ప్రభావం చూపకపోగా, ఇతర బ్యాటర్లంతా పూర్తిగా విఫలమయ్యారు. లిన్సే సిమ్మత్ 2/11, చార్లీ డీన్ 2/22తో ప్రత్యర్థిని దెబ్బ తీశారు.

## ఇండియన్ లీగ్‌లో.. జంషెడ్‌పూర్‌కు మూడో గెలుపు

**ఢిల్లీ:** ఇండియన్ సూపర్ లీగ్‌లో జంషెడ్‌పూర్ ఫుట్‌బాల్ క్లబ్ మూడో విజయం నమోదు చేసుకుంది. జంషెడ్‌పూర్‌లో జరిగిన పోరులో జంషెడ్‌పూర్ జట్టు 2-0తో పశ్చిమ బెంగాల్ ఫుట్‌బాల్ క్లబ్‌పై విజయం సాధించింది. జంషెడ్‌పూర్ జట్టు తరపున రెయి తెచికవా 21వ నిముషంలోను, లాల్ చుంగ్‌నుంగా 70వ నిముషలంలో చెరో గోల్ చేశారు. నిర్ణీత సమయంలో జంషెడ్‌పూర్ జట్టు కన్నా ఎక్కువ సేపు బంతిని తమ ఆధీనంలో ఉంచుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు వరుస దాడులతో ఒత్తిడి పెంచినా, జంషెడ్‌పూర్ రక్షణ శ్రేణిని ఛేదించ లేకపోయింది. జంషెడ్‌పూర్‌కు ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో ఇది మూడో విజయం కాగా, 9 పాయింట్లతో ఆ జట్టు పట్టికలో మూడో స్థానానికి చేరింది. ఇక నాలుగో పరాజయం మూటగట్టుకున్న పశ్చిమ బెంగాల్ జట్టు పట్టిక అట్టడుగున ఉంది. కాగా మరో మ్యాచ్‌లో మోహన్ బగాన్ సూపర్ జెయింగ్ 3-0తో మొహమ్మదాన్ స్పోర్టంగ్ క్లబ్‌పై గెలిచింది. మోహన్ బగాన్ తరపున జేమీ మెక్‌లారెన్ 8వ నిముషంలో, సుభాశీష్ బోస్ 31వ నిముషంలో, గ్రెగ్ స్టెవార్ట్ 36వ నిముషంలో తలా ఒక గోల్ కొట్టారు. తాజాగా సీజన్‌లో మోహన్ బగాన్ జట్టుకు ఇది రెండో విజయం కాగా, 7 పాయింట్లు ఖాతాలో వేసుకున్న ఆ జట్టు పట్టికలో నాలుగో స్థానానికి చేరింది. మొహమ్మదేన్ జట్టు రెండో ఓటమి మూటగట్టుకుంది. గత నెల 13న మొదలైన ఐఎస్ఎల్లఓ ఇప్పటి వరకూ 15 మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఎనిమిది మ్యాచ్‌ల్లో ఫలితాలు రాగా, ఏడు



మ్యాచ్‌లు డ్రా ముగిశాయి. 11 రోజుల విరామం అనంతరం ఈ నెల 17న నార్త్ ఈస్ట్ యునైటెడ్ ఫుట్‌బాల్ క్లబ్‌తో చెన్నైయిన్ ఫుట్‌బాల్ క్లబ్ ఆడనుంది.

## రూ.27,142 కోట్లు ఉపసంహారించుకొన్న విదేశీ ఇన్వెస్టర్లు

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇరాన్-ఇజ్రాయెల్ మధ్య ముదురుతున్న ఘర్షణ వాతావరణం, ముడి చమురు ధరల పెరుగుదల వంటి ఒత్తిళ్ల మధ్య ఎఫ్‌పిఐలు పెద్ద ఎత్తున నిధులను దేశీయ మార్కెట్ నుంచి వెనక్కి తీసుకున్నాయి. అక్టోబర్ ప్రారంభం నుంచి ఈ కౌంటర్లలో విక్రయాలే భారీగా జరిగినట్లు గణాంకాలు చెబుతున్నాయి. గత మూడు ట్రేడింగ్ సెషన్‌లలో ఏకంగా రూ.27,142 కోట్లు ఉపసంహరించుకున్నాయి. ఒక్క సెప్టెంబర్ నెలలో ఎఫ్‌పిఐలు నికరంగా రూ.57,724 కోట్లను ఇన్వెస్ట్ చేశాయి. దీంతో వీటి పెట్టుబడులు ఏకంగా తొమ్మిది నెలల గరిష్టానికి చేరాయి. అయితే అంతర్జాతీయ ఒత్తిళ్ల మధ్య ఇటీవల చైనా ప్రభుత్వం ప్రకటించిన ఉద్దీపన చర్యలతో ఆ దేశానికి చెందిన స్టాక్స్ రాణిస్తున్నాయి. దీంతో భారత్ నుంచి పెట్టుబడులు తరలిపోతున్నాయి. మూడు రోజుల్లోనే నికరంగా రూ.27,142 కోట్లను వెనక్కి తీసుకున్నాయి. భారత ఈక్విటీ మార్కెట్లోకి విదేశీ పెట్టుబడుల ప్రవాహాన్ని నిర్ణయించడంలో భౌగోళిక రాజకీయ పరిణామాలు, వడ్డీరేట్లు వంటి అంశాలు కీలక పాత్ర పోషిస్తాయి. ఈ యేడాది జనవరిలో రూ.25,744 కోట్ల విలువైన పొజిషన్లను విక్రయించిన ఎఫ్‌పిఐలు, ఫిబ్రవరిలో రూ.1539 కోట్లు, మార్చిలో రూ.35,098 కోట్లు నికరంగా పెట్టుబడి పెట్టాయి. మళ్లీ ఏప్రిల్ నెలలో రూ.8,671 కోట్లు, మే నెలలో రూ.25,586 కోట్లు చొప్పున నిధులను వెనక్కి తీసుకున్నాయి. ఎన్నికల ఫలితాల అనంతరం జూన్ నెలలో రూ.25,565 కోట్లు, జులైలో రూ.32,359 కోట్లు నిధులను వెచ్చించాయి. ఆగస్టులో రూ.7,322కోట్ల విలువైన షేర్లను విదేశీ ఇన్వెస్టర్లు కొనుగోలు చేయగా, సెప్టెంబర్‌లో భారీ మొత్తంలో నిధులను మార్కెట్లోకి తెచ్చాయి.



## మార్కెట్లోకి రెండు కొత్త ఐపిఒలు..

**ముంబై, అక్టోబర్ 6:** ఈ యేడాది ఐపిఒల ద్వారా కంపెనీలు దేశీయ స్టాక్ మార్కెట్ల నుంచి తమ మూలధన అవసరాల కోసం ఏకంగా రూ.1.5 లక్షల కోట్లను సమీకరించనున్నాయి. వృద్ధి దశలో ఉన్న కంపెనీలు తమ అవసరాల కోసం మార్కెట్లో ఐపిఒలను ఫ్లోట్ చేస్తున్నాయి. ఈ క్రమంలో విదేశీ ఇన్వెస్టర్లు కూడా ఇండియన్ మార్కెట్లపై దృష్టిని కొనసాగిస్తున్నారు. ఈ క్రమంలో ఈ వారం సబ్‌స్క్రిప్షన్ కోసం తెరిచి ఉండే ఐపిఒల జాబితా పరిశీ లిస్తే, గరుడ కన్‌స్ట్రక్షన్ అండ్ ఇంజినీరింగ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ కోసం అక్టోబర్ 8-10 వరకు అందు బాటులో ఉండనుంది. ఐపిఒ మార్కెట్ల నుంచి రూ.264.10 కోట్లను సమీ కరించాలని చూస్తోంది. ఇందులో దాదాపు రూ.90 కోట్లకు ఆఫర్ ఫర్ సేల్ కూడా ఉంది. కంపెనీ ఇన్వెస్టర్ల కోసం ఇష్యూ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.92-95గా నిర్ణయించింది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ అక్టోబర్ 8నుంచి 10 వరకు సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడుతోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.101.35 కోట్లను సమీకరించే లక్ష్యంతో దీనిని ప్రారంభించింది. ఈక్రమంలో పూర్తిగా 61.06 లక్షల తాజా ఈక్విటీ షేర్లను విక్రయానికి ఉంచుతోంది. శివ్ టెక్స్‌కామ్ ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.158-166గా సెట్ చేసింది. ప్రస్తుత ఐపిఒకు విప్రో ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ బుక్-రన్నింగ్ లీడ్ మేనేజర్‌గా వ్యవహరిస్తోంది.




## వాణిజ్యం

## భయపెడుతున్న ఆర్‌బిఐ నివేదిక

**న్యూఢిల్లీ, అక్టోబర్ 6:** ఇప్పటికే నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలతో ఆర్థిక భారాన్ని మోస్తున్న సామాన్యులకు ఆర్‌బిఐ నివేదిక మరింత భయపెట్టేదిగా ఉంది. కూరగాయల ధరలపై ఆర్‌బిఐ నిర్వహించిన అధ్యయనంలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలు సెప్టెంబర్ నుంచి డిసెంబర్ మధ్యకాలంలో అత్యధికంగా పెరుగుతున్నాయని, ఆలూ ధరలు అక్టోబర్-నవంబర్ నెలల్లో గరిష్ట స్థాయికి చేరుకున్నాయని పేర్కొంది. టమాటా, ఉల్లి, ఆలూ ధరలు తక్కువగా ఉన్న సమయంలో కూరగాయల ద్రవ్యోల్బణం కూడా తక్కువగానే ఉందని పేర్కొంది. రిజర్వ్ బ్యాంకుకు చెందిన ఎకానమిక్ అండ్ పాలసీ రీసెర్చి విభాగం ఈ అధ్యయన నివేదికను వెల్లడించింది. నివేదిక ప్రకారం దేశవ్యాప్తంగా ఆహార ద్రవ్యోల్బణం పెరుగుదలలో టమాటా, ఉల్లి, ఆలూ ధరలే కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొంది. ఆంగ్ల భాషలో ఈ మూడింటి మొదటి అక్షరాలను కలిసి టిఒపి-టాప్‌గా ఆర్‌బిఐ పేర్కొంది. కొన్నిసంవత్సరాలుగు టాప్ అంటే టమాటా, ఉల్లి, ఆలూ ధరలు చుక్కలు దాటి ఎలా పరుగులు తీస్తున్నాయో ఈ నివేదికలో వివరంగా వెల్లడించింది. సాధారణంగా కూరగాయల ధరలు పెరిగితే ఆహార ద్రవ్యోల్బణం పెరుగుతుందని, కూరగాయల ధరల్లోనూ ఆ మూడింటి ధరల ప్రభావమే ఎక్కువగా ఉంటోందని పేర్కొన్నారు. గత యేడాది ఆగస్టు నుంచి ఈ యేడాది ఆగస్టు వరకు వీటి ధరల్లో సగటున 30 శాతం పెరుగుదల నమోదైనట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఆర్‌బిఐ అధ్యయన నివేదిక మేరకు 10 రోజుల క్రితం వరకు కిలో రూ.20 నుంచి రూ.30గా ఉన్న టమాటా ధర తాజాగా రూ.100కి చేరువైంది. అటు ఉల్లిపాయల ధర కూడా ప్రస్తుతం రూ.80కి చేరుకుంది. వర్షాలు, వరదల కారణంగా ఇతర రాష్ట్రాల్లో కూరగాయల దిగుబడి తగ్గింది. దాంతో ఎపి, తెలంగాణ రాష్ట్రాల్లో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఈ నేపథ్యంలో మునుముందు టమాటా, ఉల్లి, ఆలుగడ్డల ధరలు భారీగా పెరగడం ఖాయంగా కనిపిస్తుండడం సామాన్య ప్రజలను కలవరపెట్టేదిగానే ఉందంటున్నారు విశ్లేషకులు.



## కొత్త బిఎండబ్ల్యూ కారు ఇదే..

**ముంబై, అక్టోబర్ 6:** బిఎండబ్ల్యూ కంపెనీ భారత దేశంలో ‘ఎం4 సిఎస్’ పేరుతో ఒ కొత్త కారును లాంచ్ చేసింది. దీని ధర రూ.1.89 కోట్లు. ఇది ఇండియన్ మార్కెట్లో లాంచ్ అయిన మొట్టమొదటి బిఎండబ్ల్యూ సీఎస్ మోడల్. ఎం4 కాంపిటీషన్ మోడల్ కంటే కూడా దీని ధర రూ.36 లక్షలు ఎక్కువ. కొత్త బిఎండబ్ల్యూ ఎం4 సిఎస్ స్టాండర్డ్ మోడల్ మాదిరిగానే 3.0 లీటర్ ట్విన్ టర్బో స్ట్రెయిట్-సిక్స్ ఇంజిన్ పొందుతుంది. ఇది 550హార్స్ పవర్, 650 న్యూటన్ మీటర్ టార్క్ ప్రొడ్యూస్ చేస్తుంది. టర్బో బూస్ట్ ప్రెజర్ 1.7 బార్ నుంచి 2.1బార్‌కి పెంచడం వల్ల పవర్ కొంత ఎక్కువ ప్రొడ్యూస్ అవుతుంది. బిఎస్‌డబ్ల్యూ ఎం4సిఎస్, టైటానియం ఎగ్జాస్ట్‌సైలెన్సర్, సెంటర్ కన్సోల్, గేర్‌బాక్స్ ప్యాడిల్స్ వంటివి ఫైబర్‌నిర్మితం. ఈ కారు ముందు భాగంలో 19 ఇంచెస్ అల్లాయ్స్, వెనుక 20 ఇంచెస్ అల్లాయ్స్ పొందుతుంది. ఎం4సిఎస్ కారులో ఎల్లో కలర్ డే టైమ్ రన్నింగ్ లైట్స్ ఉంటాయి. కిడ్నీ గ్రిల్ బార్డర్ ఎరుపు రంగులో ఉండడం చూడవచ్చు.




## యథాతథంగానే వడ్డీరేట్లు: నిపుణుల అంచనా

**ముంబై, అక్టోబర్ 6:** రెపో రేటును రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) 6.5శాతం వద్ద కొనసాగించే అవకాశం ఉందని ఆర్థిక రంగ నిపుణులు అంచనా వేస్తున్నారు. రిటైల్ ద్రవ్యోల్బణం, ముడి చమురు ధరల విషయాలను పరిగణనలోకి తీసుకొని ద్వైమాసిక ద్రవ్య విధాన సమీక్షలో బెంచ్‌మార్క్ వడ్డీ రేటును తగ్గించే అవకాశం లేదని భావిస్తున్నారు. డిసెంబరులో రేట్ల కోత విధించొచ్చని అభిప్రాయపడుతున్నారు. ద్రవ్యోల్బణ ఒత్తిళ్లు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో వడ్డీరేట్ల సవరణ విషయంలో ఆర్‌బిఐ అప్రమత్తంగా వ్యవహరించనుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. అంతర్జాతీయంగా ముడిచమురు ధరల పెంపు, భౌగోళిక రాజకీయ పరిణామాలను చూస్తుంటే, వడ్డీరేట్లలో కోత ఉండదని అభిప్రాయపడుతున్నారు. ఈ నెల ప్రారంభంలోనే రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా రేట్ సెట్టింగ్ ప్యానల్ మానిటరీ పాలసీ కమిటీని పునరుద్ధరించింది. కొత్తగా ముగ్గురు వ్యక్తులను నియమించింది. ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ నేతృత్వంలో ద్రవ్య పరపతి విధాన కమిటీ అక్టోబర్ 7-9 మధ్య సమావేశం నిర్వహించనున్నారు. సమావేశ నిర్ణయాలను అక్టోబర్ 9న దాస్ ప్రకటించనున్నారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.